తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 212, పేజీలు : 12 వెల : 6.50



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అమరావతి

fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

31-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 212, పేజీలు : 12 వెల : 6.50

ప్రముఖ ఆర్థికవేత్త అభిజిత్ సేన్ కన్నుమూత

ఆజాద్‌కు మద్దతుగా క్యూకట్టిన కాశ్మీర్ నేతలు

9లో



వినాయక చవితి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు

శుభాకాంక్షలు

-డా॥ గిరీష్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**

పండుగ సందర్భంగా బుధవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. గురువారం సంచిక వెలువడదు. పునర్దర్శనం రెండో తేదీ శుక్రవారం.

# నిర్విరామంగా విలేజ్ క్లినిక్‌లు

## ప్రతి ఇంటికి చేరువలో ఆధునిక వైద్యసేవలు

## రిఫరల్ వైద్యకేంద్రాలుగా హెల్త్ క్లినిక్కులు

## అత్యాధునిక ల్యాబ్‌లు, రేడియాలజీ సేవలు: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత ఆధునిక వైద్యసేవలను ప్రభుత్వరంగ ఆస్పత్రుల్లో క్షేత్రస్థాయి నుంచి అందించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందుకు అనుగుణంగా జనభాను అనుసరించి ప్రతి గ్రామంలో ఒకటి లేదా అంతకన్నా ఎక్కువగా విలేజీక్లినిక్కులను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. విలేజీ క్లినిక్‌లకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేసే ప్రభుత్వ ప్రక్రియ దాదాపు ముగింపుకు వచ్చింది. క్లినిక్‌ల్లో అత్యధిక భాగం నిర్మాణ పూర్తయి ప్రారంభానికి సిద్దంగా ఉన్నాయి. అక్టోబరు నాటికి వీటిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యంత సమీపంలో వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మార్గదర్శకాలు జారీ చేసారు. సమాచారశాఖ,ఎపీ సీఎంవో నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి విలేజీ క్లినిక్కులు,అర్బన్ క్లినిక్‌ల ప్రారంభం ప్రగతిపై వైద్యఆరోగ్యశాఖాధికారులకు అప్డేట్ ఆదేశాలను ఇస్తున్నారు. సమాచార నివేదికలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో సీఎం జగన్ ప్రతి గ్రామంలో ఇంటి ముంగిటనే వైద్యసదుపాయాలన్న రీతిలో గ్రామీణ క్లినిక్కులు,ఆరోగ్యఉపకేంద్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. కొత్తగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఏర్పాటు,వాటితోపాటు పూర్తి స్థాయిలో అన్ని సదుపాయాలతో ఆస్ప త్రులకు భవనాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు, నాడు,నేడు కార్యక్రమంలో అంతర్భాగంగా కీలకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని ఆధునిక వైద్య పరీక్షల సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామీణ వైద్యానికి సంబందించి ముఖ్యమంత్రి జారీ చేసిన ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా వైద్యఆరోగ్యశాఖ వేగంగా చర్యలను చేపట్టింది. ప్రతి గ్రామంలో రెండు కిలో మీటర్ల పరిధిలో విలేజీ క్లినిక్కులు,ఆరోగ్య ఉప(వికాస) కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటుగా,ఆ క్లినిక్కుల్లో రోజులలో 24గంటలు సేవలు అందుబాటులో ఉండే విధంగా వైద్యఆరోగ్యశాఖ కార్యచరణ ప్రణాళికను రూపొందిం చింది. ప్రతి క్లినిక్కులో ఇద్దరు నుంచి ముగ్గురు వరకు ఎఎన్ఎంలు, ఇద్దరు స్టాఫ్‌నర్సులుతో పాటు,సాధారణ,సంక్లిష్ట, తరుణవ్యాధులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుతుంది. వీరిలో ఒకరు బిఎస్సీ నర్సింగ్,తత్స మాన విద్యార్హతలతో ఉంటారని సమాచారం. మిడ్ ప్రొవైడరులుగా ప్రభుత్వం విధానంలో వ్యవహరిస్తారు. ఈ ఆస్ప త్రులన్ని రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయి,ప్రతి కేసును సాధ్యమైనంత వరకు స్థానికంగా చికిత్సను అందించి,అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుని ద్వారా వైద్యసేవలు అందిస్తారు,. కేసును బట్టి వైద్యులు విలేజీ క్లినిక్కులకు వచ్చి పరీక్షించి వెళ్తారు,స్టాఫ్ నర్సుల్లో వీలైనంత వరకు ఒకరిని బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన వారిని నియమిస్తారు. ఇక్కడ నుంచే ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆస్పత్రులకు కేసులు పంపించే విధంగా చర్యలు తీసుకుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో 11వేలవరకు విలేజీక్లినిక్కులకు శాశ్వత భవనాలను రూ. 4వేల ≫2

## బల్క్ డ్రగ్ పార్కుకు అనుమతి

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో బల్క్ డ్రగ్ పార్కుకు కేంద్రం ప్రభుత్వం అనుమతినిచ్చింది. తూర్పు గోదావరి జిల్లా కేపీ పురంలో బల్క్ పార్కు ఏర్పాటు ఆమోదాన్ని తెలియజేస్తూ ఏపీ ప్రభుత్వానికి లేఖను రాసింది. వారం రోజులు లోపుగా ఆ లేఖను అనుసరించి తమ అంగీకారాన్ని తెలియజేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర రసాయనాలు, ఎరువులు ఔషద మంత్రిత్వ శాఖ సూచించింది. ఈ ప్రాజెక్టుకు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా కేంద్రం రూ.1000కోట్లు ఆర్థిక సాయం అందించనుంది. ఈ మేరకు సీఎస్ సమీర్ శర్మకు ఆ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ఎస్,యువరాజ్ లేఖ రాసారు. అనుమతి లేఖ అందిన వారం రోజుల్లోగా ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం అంగీకారాన్ని తెలియజేయాల్సిందిగా కేంద్రం పేర్కొంది. 90 రోజుల్లోగా ప్రాజెక్ట్ డీపీఆర్‌ను కూడా సమర్పిం చాల్సిందిగా సూచించింది. కేంద్ర మంత్రి త్వశాఖ తన లేఖలో పేర్కొంది. బల్క డ్రగ్ పార్కు ఏర్పాటులో భాగంగా కేంద్రం గ్రాంట్ ఇన్‌ఎయిడ్‌గా రూ.1000 కోట్లు ఆర్థికసాయం అందించనుంది. దేశవ్యా ≫2

## ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ ఫలితాలు విడు దలయ్యాయి, మంగళవారం ఈ ఫలితాలను ఇంటర్ బోర్డు కార్యదర్శి శేషగిరిబాబు ఫలితాలను విడుదల చేసారు. ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలను ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహించారు. మొదటి. రెండవ సంవత్సర అడ్వాన్సుడ్ సప్లిమెంటరీఫలితాల్లో మొత్తం 1,28,705 మంది ఉత్తీర్ణతను సాధించారు. ఈ పరీక్షలో జనరల్‌లో 3,28,831 మంది ఒకేషనల్‌లో 37,712 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ జనరల్ పరీక్షల్లో 35శాతం, ఒకేషనల్‌లో 42శాతం, ఇంటర్ సెకండీయర్ వరకు జనరల్‌లో 33శాతం, ఒకేషనల్‌లో 46శాతం మంది విద్యార్డులు ఉత్తీర్ణులయ్యారు. ఈ పరీక్షలకు సంబంధించిన మార్కుల మెమోలు వెబ్‌సైట్‌లో ఉంచుతారు. రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు సంబంధించిన దరఖాస్తులను సెప్టెంబరు10వ తేదీవరకు స్వీకరిస్తారు. ఇక మొదటి సంవత్సరం పరీక్షలు రాసి ఇంప్రూవ్‌మెంట్ కోసం 1,47,164 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 1,28,573 మంది మెరుగైన ఫలితాలను సాధించారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో ఇంటర్ బోర్డు అధికారులు ప్రభాకరరెడ్డి, గౌడ్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌పై డ్రాగన్ నిఘా పంజా

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ఒకసారి దెబ్బతింటే మరోసారి అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చైనా జాగ్రత్త పడుతోంది. గతంలో దోక్లాం వద్ద భారత్‌తో సైనిక సంక్షోభం తలెత్తాక అక్కడ ఏకంగా ఒక గ్రామం, ఇతర నిర్మాణాలను చేపట్టింది. తాజాగా పాంగాంగ్ సరస్సు వద్ద కూడా అటువంటి వ్యూహాన్నే అమలు చేస్తోంది. గతంలో ఇక్కడ చైనా ఈ సరస్సు ఉత్తరం వైపు భారత్ భారత్ భూభాగాల్లో చొరబడి తిష్ట వేయడంతో భారత్ సైన్యం మెరుపు వేగంతో ఆపరేషన్ నిర్వహించి దక్షిణం వైపున కైలాశ్ రేంజిలోని కీలక శిఖరాలు స్వాధీనం చేసుకుని మాల్డో గారిసన్‌పై గురిపెట్టింది. దీంతో డ్రాగన్ చర్చల్లో రాజీకొచ్చి ఉత్తరం వైపు భూభాగాలను ఖాళీ భూభాగాలను ఖాళీచేసింది. భారత్ కూడా కైలాస్ రేంజి నుంచి వెనక్కి తగ్గింది. మరోసారి భారత్ వైపు నుంచి ఇలాంటి మెరుపు ఆపరేషన్లు జరగకుండా చైనా అన్నిరకాల జాగ్రత్తలు ≫2



మంగళవారం సిఎం జగన్‌తో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కార్పొరేట్ ఎఫైర్స్,రెగ్యులేటరీ హెడ్‌జె శ్రీధర్

# రాష్ట్రంలో భారీగా టిఎఎస్ పెట్టుబడులు

## సిఎం జగన్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

## రక్షణ, వైమానిక ఉత్పత్తులకు సిద్ధం

**విజయవాడ.ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ప్రతినిధులు మంగళవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగనో మ్హనరెడ్డిని కలుసుకున్నారు. సీఎం జగన్ క్యాంపు కార్యలయెంలో ఆయనను కలుసుకున్న టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ప్రతినిధులు ఏపీలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. రక్షణ.వైమానిక రంగంలో తయారీ, నిర్వహణ తదితరంశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్దంగా ఉన్నట్లు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ కారోసిఎం జగన్‌తో సంస్థ ప్రతినిధుల భేటీరక్షణ, వైమానిక ఉత్పత్తులకు సిద్ధంర్పరేట్ ఎఫైర్స్, రెగ్యూలేటరీ హెడ్‌జె శ్రీధర్, ఏరోస్పెస్,డిఫెన్ హెడ్ మసూద్ హుస్సేనీ సీఎం జగన్‌కు తెలిపారు. పారిశ్రామికంగా ఏ రం ≫2

# నీటి సమస్య రానివ్వం

## అందుకు ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నాం: డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు



**ప్రభాతవార్త-విశాఖపట్నం:** రాష్ట్రంలోని అన్నీ గ్రామాల్లో నీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు వెల్లడించారు. జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా గ్రామాల్లో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ అందిస్తున్నట్టు వివరించారు. కొన్ని గ్రామాల్లో ఈ పనులు పూర్తి అయ్యాయని, మరికొన్ని గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. భవిష్యత్‌లో గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చేయడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉద్దేశమన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా నీటి సమస్య నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని, ఆ ప్రణాళికను ఇప్పటికే కార్యరూపంలోకి తెచ్చినట్టు ఆయన వెల్లడించారు. భవిష్యత్‌లో ఏ గ్రామానికి వెళ్లినా నీటి సమస్య అనే ప్రస్తావన లేకుండా చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.

**'గడప గడపకూ మన ప్రభుత్వం'నకు విశేష స్పందన**

'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడు వివరించారు. ఏ గడపకూ వెళ్లినా... బ్రహ్మరథం పడుతున్నాం న్నారు. 'జగనన్న' అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలు లబ్ది పొందుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు.

**నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా...**

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం, తారువా గ్రామంలో నీటి సమస్య వుందని నిరూపిస్తే రాజకీయాల నుంచి స్వచ్ఛందంగా తప్పుకుంటానని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సవాల్ విసిరారు. తారువా గ్రామంలో నీటి సమస్య వుందని అసత్య ప్రచారం చేయడాన్ని మానుకోవాలన్నారు. ఈ గ్రామంలో తాను సర్పంచ్‌గా వున్నప్పుడు... 1995లో 40 వేల లీటర్ల కెపాసిటీ కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించినట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. అప్పట్లోనే ప్రతి వీధికి కుళాయి కనెక్షన్‌ను అందించినట్టు వివరించారు. 28 బోరువెల్స్‌ను సైతం ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు. నీటిని అన్ని రకాలుగా ఉపయోగించుకొనే విధంగా అప్పట్లోనే... కొళాయిలతో పాటు బోరు వెల్స్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. తాను దేవరాపల్లి జడ్పీటీసీగా వున్న సమయంలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలను తారువా గ్రామంలో చేపట్టినట్లు ఆయన వివరించారు.

## జయలలిత మృతిపై విచారణకు తమిళనాడు ప్రభుత్వం నిర్ణయం

9లో



తన ఓటరు కార్డును ఆధార్‌కార్డ్‌తో అనుసంధానం చేస్తున్న గవర్నర్ హరిచందన్

## ప్రజాస్వామ్యవ్యవస్థకు ఓటు బలమైన పునాది -గవర్నర్ హరిచందన్

**విజయవాడ.ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పౌరులందరు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ఆధార్‌తో ఓటరు గుర్తింపు కార్డును అనుసంధానం చేసుకోవాలని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ఓటు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది వంటిదన్నారు. ఆధార్‌తో అనుసంధానం చేసుకోవడం వలన ఎన్నికల వ్యవస్థలో మంచి ఫలితాలు ఆశించగలుగుతామన్నారు. మంగళవారం రాజ్‌భవన్ వేదికగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎన్నికల సంఘం రాష్ట్ర ముఖ్య అధికారి ముఖేష్‌కుమార్ మీనా నేతృత్వంలో గవర్నర్ దంపతులు ఓటరు గుర్తింపు పత్రాలను ఆధార్‌నెంబర్‌తో అనుసంధానం చేయించారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ ఓటరు కార్డు, ఆధార్ కార్డు అనుసంధాలు తప్పనిసరి కానప్పటికి పౌరులు తమ వంతు బాధ్యతగా ఈ ప్రక్రియలో పాలుపంచుకోవాలన్నారు. ఓటు వినియోగం ఎంత ముఖ్యమో, ప్రజాస్వామ్య వ్యవస్థ బలీయమైన శక్తిగా రూపొందడం అంత ≫2



**కరోనా సమాచారం**

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 60.67 కోట్లు |
| మరణాలు-64.90 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 7,591 |
| మరణాలు - 45 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 190 |
| మృతులు -0 |

# ప్రశాంత కుప్పంలో అరాచకం

## అక్రమ క్వారీలపై పోరాడితే 'దేశం' నేతలపై దాడులు

## మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌లపై నారా లోకేష్ ఫైర్



చిత్తూరులో జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:** పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసులను విడిచిపెట్టే ప్రసక్తే లేదు. ప్రశాంతంగా వున్న కుప్పంలో వైకాపా రౌడీలు అరాచకం చేస్తుంటే పోలీసులకు కన్పించడం లేదా!అంటూ జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కుప్పంలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా జరిగిన ఘటనలపై పోలీసు కేసులు నమోదై చిత్తూరు జైలులో రిమాండ్‌లో వున్న తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలను పరామర్శించడానికి మంగళవారం జాతీయ తెలుగుదేశంపార్టీప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం చిత్తూరు వచ్చారు. చిత్తూరు జైలులో తెలుగుదేశం నా యకులు, కార్యకర్తలను కలిసి వెలుపలికి వచ్చిన లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ కుప్పంలో రోడ్డుపై వెళ్తున్న నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై వైకాపా నాయకులు, కార్యకర్తలు రాళ్ళు విసిరారని వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. రాష్ట్రానికి 14 సంవత్సరాలపాటు ముఖ్య మంత్రిగా పని చేసిన నారా చంద్రబాబు నాయుడు తన నియోజకవర్గం కుప్పంను అభివృద్ధి పథంలోకి తీసుకెళితే ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన వైకాపా నాయకులు కుప్పంలో రౌడీయిజం చేస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు ≫2

## ఢిల్లీ మద్యంపాలసీపై కేజ్రీవాల్‌కు అన్నాహజారే లేఖ

9లో



## ఆర్టీసీలో నగదురహిత లావాదేవీలు

### కాగిత రహిత బస్‌పాస్ సదుపాయం

**సచివాలయం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నూతనంగా ఆధునికసాంకేతికతతో (నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించుటకు) యూనిఫైడ్ టిక్కెటింగ్ సొల్యూషన్ (యూటిఐఎస్)ను సంస్థసిబ్బంది, ఉన్నతాధికారుల సమక్షములో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండి తిరుమలరావు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి మరియు ప్రయాణికులకు మెరుగైన ఆధునిక సౌకర్యాలు కల్పించటానికి సిబ్బంది సహకారం అవసరం అన్నారు. యుటిఎస్‌కు సంబంధించి డిపో స్థాయిలో కండక్టర్, డ్రైవర్ నుండి పై స్థాయి అధికారి వరకు పాటించవలసిన నియమ నిబంధనలు మరియు సమగ్ర కార్యనియ మావళితోపాటు యుటిఎస్ విధానం వల నకలిగే ప్రయోజనాలను వివరించా ≫2

వార్త

గర్వం శత్రువులను పెంచుతుంది,
మిత్రుల్ని పారద్రోలుతుంది.

–లోవెల్

# ప్రాణాలు తీసిన శస్త్రచికిత్స!

అత్యాధునిక పరిజ్ఞానంతో అన్ని రంగాల్లో అభివృద్ధివైపు దూసుకువెళ్తున్నాం. ముఖ్యంగా వైద్య,విద్యారంగంలో ఊహించని విధంగా పురోగాభివృద్ధివైపు పయనిస్తున్నాం. అత్యాధునిక పరిజ్ఞానంతో వైద్యం అందించడంలో దక్షిణభారత దేశంలోనే కాక ఆసియాఖండంలోనే హైదరాబాద్ ఒక హబ్‌గా గుర్తింపు తెచ్చుకున్నది. పొరుగునున్న మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, తదితర రాష్ట్రాల నుండేకాక ఇరాన్, ఇరాక్, దుబాయి, శ్రీలంక, మలేసియా లాంటి దేశాల నుంచి కూడా ఎందరో హైదరాబాద్‌కు వచ్చి చికిత్స పొందుతున్నారు. భవిష్యత్‌లో భాగ్యనగరం ప్రపంచంలోనే ఒక వైద్యనగరంగా గుర్తింపు తెచ్చుకుంటుందని వైద్య నిపుణులే అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో హైదరాబాద్ శివారులోని ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మరణించిన విషాద సంఘ టన కలవరం కలిగిస్తున్నది. గుండెను తీసి గుండెను అమర్చే సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం ఉన్న ఈ రోజుల్లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ విఫలమై ప్రాణాలు పోవడం పట్ల వైద్యనిపుణులే విస్తుపోతున్నారు. రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నం సామాజిక ఆరోగ్యకేంద్రంలో గత గురువారం ముప్పై నాలుగు మంది మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహించారు. వీరిలో ఆదివారం ఒకరు, సోమవారం ఇద్దరు, మంగళవారం మరొకరు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు వివిధ ఆస్పత్రిల్లో చికిత్స పొందుతున్నారు. ఈ మరణాలకు కారణాలపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమగ్రమైన దర్యాప్తుచేస్తున్నారు. మరొకపక్క మానవహక్కుల కమిషన్ మీడియాలో వచ్చిన వార్తలు ఆధారంగా విచారణ చేపట్టింది. ఈ సంఘటనపై రకరకాల అభిప్రాయలు వెలుడుతున్నాయి. ముప్పైనాలుగు మందిలో నలుగురు మహిళలకు మాత్రమే ఈ ఆపరేషన్ వికటించడంలో మత్తుమందు మోతాదు సరిగ్గా ఇచ్చారా? పరిశుభ్రత పాటించారా? ఆపరేషన్‌కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అన్నీతీసుకున్నారా? లేక వారికి ఏమైనా అనారోగ్యసమస్యలున్నాయా? తదితర కోణాల్లో విచారణ చేస్తున్నట్లు సమాచారం. వైద్యుల నిర్లక్ష్యంతోనే ఈ మహిళలు మృతిచెందారని ఆరోపిస్తూ గ్రామస్తులు వారి కుటుంబీకులు సోమవారం ఇబ్రహీంపట్నం నాగార్జున సాగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వీరికి రాజకీయపార్టీలుమద్దతు ప్రకటించాయి. టిపిసిసి మహిళా విభాగం మంగళవారం నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. మరొకపక్క మృతుల కుటుంబాలకు రెండు పడక గదుల ఇళ్లతోపాటు ఐదులక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సాధారణంగా కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు ఎంతో సురక్షితం. దేశంలో కొన్ని కోట్ల మందికి జరిగి ఉండవచ్చు. గతంలో పొట్ట కోసి చేసేవారు. అందువల్ల కొంత ఇన్ఫెక్షన్ అయ్యే అవకాశం ఉండేది. కొంతకాలంగా ఈ శస్త్రచికిత్సలను ల్యాప్రోస్కోపి ద్వారానే చేస్తున్నారు. పొట్టపై ఘాటుపెట్టి అందులో అధునాతన పరికరంతో శస్త్రచికిత్స నిర్వహించడం వల్ల ఇన్ఫెక్షన్ లాంటి దుష్ఫలితాలు తగ్గుముఖం పట్టాయని డాక్టర్లు చెప్తున్నారు. అయితే ఒకే రోజు ఎక్కువ సంఖ్యలో ఈ ఆపరేషన్‌లు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పుడు ఇలాంటి సమస్యలు ఎదురవుతాయని అభిప్రాయపడుతున్నారు. ఒక ఆపరేషన్‌కు మరొక ఆపరేషన్‌కు మధ్య తక్కువలోతక్కువ ఇరవై నిమిషాల వ్యవధి ఉండాలి. అప్పుడే ఈ ఆపరేషన్‌లో వాడే పరికరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు వీలవుతుంది. హడావిడిలో ఒకరికి ఆపరేషన్ చేసిన తర్వాత మరొకరికి చేస్తుంటే ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది. అవి సెప్టిసేమియాగా మారి ప్రాణాపాయస్థితికి తీసుకు వెళ్తుంది. దీనికితోడు శస్త్ర చికిత్స చేసేముందు మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించారా? రక్తహీనత ఉందా? ఆరోగ్యంగా ఉన్నారా? దీర్ఘకాలిక సమస్యలతో ఏమైనా బాధపడుతున్నారా? తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఎక్కడ నిర్లక్ష్యం జరిగినా ప్రాణాపాయ స్థితికి చేరుకోవచ్చు. ఏదిఏమైనా దర్యాప్తు తర్వాత మరణాలకు కారణాలు ఏమిటో స్పష్టంగా వెలుగుచూస్తాయి. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఆ తర్వాత వారిపై చర్యలు తీసుకున్నా పోయిన ప్రాణాలు తిరిగిరావు. ప్రభుత్వం ఆధీనంలోని వైద్యరంగం మౌలికవసతుల కొరతతో సతమతమవుతున్నది. మొన్న కరోనా సమయంలో మౌలిక సదుపాయాల కొరత, ఇతర సమస్యల డొల్లతనం బయట పడింది. ప్రాణవాయువు అందక ప్రాణాలు కోల్పోయా రంటే దేశంలో వైద్యరంగం పరిస్థితి ఎలా ఉందో చెప్పకనే చెబుతున్నది. పెరుగుతున్న రోగులు, చాలీచాలని సిబ్బంది, నిధుల లేమి, మందుల కొరత లాంటి సమస్యలు ఒక్క తెలంగాణలోనే కాదు దేశ ప్రజారోగ్యవ్యవస్థను కృంగదీస్తున్నాయి. వీటికితోడు జవాబుదారీతనం, పార దర్శకత, పర్యవేక్షణ కొరవడి అవినీతిమయమైన వ్యవస్థ కారణంగా రానురాను పరిస్థితి దిగజారిపోతున్నది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో దుమ్ముధూళి నిండిన పరిసరాలు, బొద్దింకలే కాదు కొన్ని ఆస్పత్రుల్లో ఎలుకలు కూడా తిరుగుతున్న పడకలతో ప్రజారోగ్యశాలలు కొత్త అనారోగ్య సమస్యను అంటగడుతున్నాయి. అన్నింటి కంటే ముందుగా వైద్యవిభాగాన్ని ప్రక్షాళన చేయాలి. అవసరం మేరకు సిబ్బందిని నియమించడంతో పాటుఉన్న సిబ్బందితో సమర్థవంతంగా ప్రధానంగా ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా పనిచేయించాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యంచేసినా పాలకులబలహీనతలు, అప్రయోజకత్వాన్ని, అసమర్థతను, ఆశ్రితపక్ష పాతాన్ని, అవినీతిని చాటుకుంటూ ఇలా అమాయకులు బలవుతూనే ఉంటారు.

చికిత్సకు అందని రోగం ఏదైనా ఉన్నదంటే అది అహంభావం మాత్రమే.



స్వామి వివేకానంద

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### మట్టి విగ్రహాలను పూజించాలి

పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పిఒపి) విగ్రహాలకు ముగింపుపలికి సహజరంగులు, మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతి ఒక్కరూ పూజించాలి. గత కొన్నేళ్లుగా మట్టి గణపతులనే పూజిద్దాం అని పర్యావరణ ప్రేమికులు చైతన్యం కలిగిస్తున్నా ఎవరూ పాటించడంలేదు. ప్రతిమలకు వినియోగించే కలర్స్‌తో నీటికాలుష్యం ఏర్పడనున్నది. దాని ఫలితంగా వివిధ రకాల చర్మవ్యాదులు రానున్నాయి. మండళ్ల నిర్వాహకులు దాతల నుండి మట్టి గణపతిని మాత్రమే స్వీకరించాలి. అలానే ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు పొందే సమయంలో వచ్చే ఏడాది నుండి మట్టి గణపతులే ప్రతిష్ఠించాలి అని అధికారులు వారికి బోధించాలి. ఎందుకంటే ఇప్పటికిప్పుడు ప్రకటించినా ఆచరణలో పెట్టడం సాధ్యం కాదు. తయారీదారు లకు సైతం పిఒపి విగ్రహాలు తయారు చేయవద్దని ఆదేశించాలి.

–పద్మనాభుని మణిదీప్, ఊటుకూరు

### న్యాయస్థానం తీర్పులను గౌరవించాలి

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైకాపాప్రభుత్వం అనేక వివాదాస్పద, రాజ్యాంగ విరుద్ధ నిర్ణయాలు తీసుకోవడం, సామాన్య ప్రజలు నుంచి ఐఎఎస్ స్థాయి అధికారుల వరకు న్యాయం కోసంన్యాయస్థానాల ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. అమరావతి రాజధానిగా ప్రధాని శంకుస్థాపన చేసిన తరువాత అక్కడఒ క్రమపద్ధతిలో నిర్మాణాలుచేపట్టడం, అవి పలుదశల్లో ఉండగా కొత్తప్రభుత్వం అధికారం చేపట్టడం జరిగింది. ఆనాటి నుండి తిరోగమన విధానాలతో రాజధాని నిర్మాణాన్ని అటకెక్కించారు. ఇప్పుడు గతప్రభుత్వం రూపొందించిన, ఆమోదించిన బృహత్తర ప్రణాళికకు సైతం న్యాయస్థానం తీర్పులకు వ్యతిరేకంగా తూట్లుపొడుస్తున్నారు. ఇది పూర్తిగా అసంబద్ధం, అనైతికతే కాకుండా ప్రజావ్యతిరేకం కూడా!

–గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అవినీతిని నిర్మూలించాలి

పశ్చిమబెంగాల్‌లో ఓ రాజకీయ నాయకుడి ఇంట్లో డబ్బులు చెత్తకాగితాల్లా పడి ఉన్నాయి అంటే భారతావనిలో అవినీతి ఎంతఉందోతెలుస్తుంది. కొన్ని రోజులుపత్రికలు, వార్తా చానెళ్లు, హడావిడి చేస్తాయి. కోర్టులు కేసు కొట్టేస్తాయి. తరువాత షరా మామూలే. దాదాపు అన్నిరాజకీయ పార్టీలు ఇలా ఉంటాయని అనడం లేదు. దొరికితే దొంగ, లేపోతే దొర. దొరంటే ప్రజలు ఫ్లెక్సీలు కడతారు, పూజించి హారతులు పడతారు. దొంగంటే చీ కొడతారు. రాజకీయాల్లో ఇవన్నీ మామూలే.

–వి.శశిధర్, విశాఖపట్నం

### కఠిన శిక్షలు విధించాలి

ఇటీవలి బీహార్‌లోని ముజఫర్‌పూర్ షెల్టర్‌హోంలో 34 మంది వికలాంగులైన బాలికలను ఆరునెలలపాటు నిర్బంధించి చెరచిన సంఘటన మన సమాజంలో నెలకొని వున్న ఆటవిక సంస్కృతికి నిదర్శనం. ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా ఎదురైన నిరసనలనేపథ్యంలో మైనర్ బాలికలపై అత్యాచార నిరోధక చట్టాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. అయితే బీహార్ ఘటన మరువకముందే ఉత్తరప్రదేశ్‌లోనిదేవేరియా, రాజస్థాన్‌లోని కతువా జిల్లాలోని వసతి గృహాలలో జరుగుతున్నఅత్యాచార పర్వం వెలుగులోనికిరావడం దిగ్భ్రాంతికరం. ఈ రెండు సంఘటనలలో పోలీసులు ఇప్పటివరకు చేసిన మందకొడి దర్యాప్తుపై ఇటీవలే సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దిక్కులేని వారికి నీడనిచ్చి ఆదుకునే అనాథ శరణాలయాలు వారి పాలిట నరక కూపాలుగా మారడం హృదయవిదారకమైన విషయం. ఇదే పరిస్థితి దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో ఉన్నాయన్న టాటా సంస్థ అధ్యయన నివేదిక ప్రభుత్వాలకు కనువిప్పు కావాలి. ఈ అత్యాచార పర్వాలు తిరిగిపునరావృతం కాకూడదంటే దోషులు ఎవరైనా వారిని బహిరంగంగా ఉరితీయాలి.

– సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అక్రమ కట్టడాలను ఆపాలి

దేశంలోని ప్రభుత్వ లేదా ప్రైవేట్ స్థలాల్లో అక్రమంగా నిర్మించే అక్రమ కట్టడాలను నగరపాలక సంస్థలు ముందే గుర్తించి ఆపాలి. నగర పాలక సంస్థలు అక్రమ కట్టడాలను గమనిస్తూ ఉండాలి. ఇటీవల నోయిడాలో ట్విన్‌టవర్స్‌ను ప్రభుత్వం కూల్చివేయడం జరిగింది. అక్రమకట్టడాలను కూల్చివేయడం ఖర్చుతో, ఇతరులకు ఇబ్బందిగా ఉండడం జరుగుతుంది. అక్రమ కట్టడాలను పేలుడు పదార్థాలతో శిథిలంచేయడంవల్ల భూమి కంపించడం, వృద్ధాలు దుమ్ము చుట్టూరా అల్లుకోవటం జరుగుతుంది. కావున అక్రమ కట్టడాలను ప్రభుత్వం ముందే గుర్తించాలి.

–డి.చాంద్‌బాషా, కర్నూలు

### మోసపూరితం!

అవగాహన లేకే సిపిఎస్ రద్దుహామీ ఇచ్చామని ఆర్థిక మంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. హామీఇచ్చిన రోజున అన్నీ ఆలోచించే హామీ ఇస్తున్నామని వైకాపా పార్లమెంటరీ పార్టీ నేత ఉద్యోగ సంఘాలనేతలకు పత్రికా విలేఖరుల సమావేశంలో బహిరంగంగా చెప్పారు. ఇప్పుడు అవగాహన లేక అని చెప్పడం దగా, మోసపూరితం. నిజానికి నమ్మి ఓట్లు వేసిన వారికే ఆచరణ సాధ్యంకాని హామీలు ఇస్తున్నారన్న అవగాహన లోపం అని చెప్పాలి? ఇక్కడ సిగ్గు పడాల్సింది ఎవరు?

–జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మునుగోడు గెలుపు ఏ పార్టీకి అత్యవసరం?

**ఒకవేళ కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన తమ్ముణ్ణి ఓడించే బాధ్యత తీసుకున్నప్పటికీ ఆ క్రెడిట్ ఆయనకు దక్కకపోగా అది ఆయన శత్రువుగా భావిస్తున్న టిపిసిసీ చీఫ్ రేవంత్‌కే దక్కుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అలాంటి పరిస్థితుల్లో తన తమ్ముని ఓటమి కోసం కాంగ్రెస్ తరపున ప్రయత్నించే బదులు తన తమ్ముని గెలుపు కోసం తెరవెనుక రాజకీయాలు చేయడమే కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కలిసొచ్చే అంశంగా చెప్పక తప్పదు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో కాంగ్రెస్ తన సిట్టింగ్ స్థానాన్ని ఎలా దక్కించుకోగలదో, రేవంత్‌రెడ్డి తన నాయకత్వ ప్రతిభను ఎలా నిరూపించుకోనున్నారో అతిత్వరలో జరగబోయే మునుగోడు పోరే తెలుపనుంది. మొత్తంమీద మునుగోడులో గెలుపు కోమటిరెడ్డి బ్రదర్స్‌కు వ్యక్తిగత ప్రతిష్ట, కాంగ్రెస్‌కు పార్టీ ప్రతిష్ట, బిజెపి, టిఆర్ఎస్‌లకు బలాబలాలను తేల్చుకునే వేదికగా అభివర్ణించవచ్చు.**



శ్రీనివాస్ గుండోజు

మునుగోడు కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపిలో చేరి ఉపఎన్నికల బరిలో దిగుతుండడం. ఆ ఉప ఎన్నిక ఫలితాన్ని సమీప భవిష్యత్‌లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్గా పలు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో మునుగోడు ఉపఎన్నిక ప్రతిపార్టీకి 'ఇజ్జత్ కే సవాల్'గా మారింది. అయినప్పటికీ మునుగోడులో గెలుపు ఏ పార్టీకి అత్యవసరం అనే విషయం గురించి విశ్లేషిస్తే మునుగోడు నియోజకవర్గం కోమటిరెడ్డి బ్రదర్స్ రాజగోపాల్ రెడ్డి వెంకట్‌రెడ్డిల ఇలాకాగా పలు దఫాలుగా వారి ఏలుబడిలో కొనసాగుతోంది. ఈ విషయాన్ని పార్టీలకతీతంగా ఎవరైనా ఒప్పుకోవాల్సిందే. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, లేకపోయినా మునుగోడులో మాత్రం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిదే విజయంగా నమోదవుతూ వస్తోంది. అంటే అక్కడి ప్రజలకు అధికారంలో ఉండే ప్రభుత్వం కంటే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఆయన అన్నయ్య వెంకట్‌రెడ్డిలపైనే నమ్మకం ఎక్కువలా పరిగణించవచ్చు. అంతమాత్రంచేత కాంగ్రెస్ పార్టీకి అక్కడ క్షేత్రస్థాయి ఓటు బ్యాంకు లేదని చెప్పడం కూడా మూర్ఖత్వమే అవుతుంది. వ్యక్తిగత ఓటు బ్యాంకుతోపాటు కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు కలిస్తేనే మునుగోడులో కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయంగా స్థిరత్వంగా ఉండగలుగుతున్నారని చెప్పడంలో తప్పేంలేదు. అయితే దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్‌లో కొనసాగుతూ వస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సడన్‌గా బిజెపి తీర్థం పుచ్చుకొని ఉపఎన్నికల బరిలో దిగుతుండడంతో ఆ నియోజకవర్గం ప్రజలు ఇదివరకటిలా రాజగోపాల్ రెడ్డిని ఆదరించి గెలిపిస్తారా లేదా అనే సందేహాలు లేకపోలేదు. మునుగోడులో జరిగే ఉపఎన్నిక ప్రస్తుతం ఎవరికి అగ్నిపరీక్షలా మారనుంది అనే విషయాన్ని తరచి చూస్తే ఇన్నేళ్లు కాంగ్రెస్‌లో కొనసాగి ఏ పార్టీ మారకుండా ఇప్పుడు కాంగ్రెస్‌ను కాదని బిజెపిలోకి వెళ్లి ఉపఎన్నికల బరిలో నిలుస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపైనే వ్యక్తిగతంగా అత్యధికమైన ఒత్తిడి ఉందని చెప్పవచ్చు. రాజగోపాల్‌రెడ్డిపై ఉన్న ఆ వ్యక్తిగత ఒత్తిడి బిజెపి గెలుపునకు కారణమయ్యే అవకాశాలు ఉన్నాయి కూడా. వ్యక్తిగత ఒత్తిడి గురించి పక్కన పెడితే పార్టీలపరంగా మునుగోడు ఉప ఎన్నిక గెలుపు అవశ్యకత ఒత్తిడి ఏ పార్టీపై ఎక్కువగా ఉందనే విషయాన్ని చర్చించుకున్నట్లయితే దశాబ్దానికిపైగా కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నియోజకవర్గం మునుగోడు. అలాంటి నియోజకవర్గాన్ని ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ చేజేతులా కోల్పోతే ఆ ఎఫెక్ట్ రాబోయే సార్వత్వంగా ఎన్నికల్లో ఆ పార్టీపై తీవ్రంగా ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. అలాగే రేవంత్‌రెడ్డి టిపిసీసీ అధ్యక్ష పదవిపై ఈ ఫలితం ప్రభావం చూపే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎందుకంటే రేవంత్‌రెడ్డి టిపిసీసీ పగ్గాలు చేపట్టిన తర్వాత జరుగుతున్న ఎన్నికల్లో ఇంతవరకు కాంగ్రెస్‌కు విజయాలు దక్కలేదు. ఇప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోట అయిన మునుగోడును సైతం గెలిపించుకోలేకపోతే రేవంత్‌ను టార్గెట్ చేస్తూ విమర్శించే సొంతపార్టీ నాయకుల వాదనకు బలం చేకూరే అవకాశాలు ఉంటాయి. తద్వారా పార్టీలో అనైక్యత తారాస్థాయికి చేరి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మరోమారు తీరని దెబ్బతగిలే అవకాశాలు ఉన్నాయి. అందుకే మునుగోడులోకాంగ్రెస్ గెలుపు ప్రస్తుతం అత్యంత అవశ్యకం అని చెప్పవచ్చు. ఇకమిగిలిన పార్టీలలో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు మునుగోడు గెలుపుకీలకంగా




మారనుంది. ఎలాగంటే క్షేత్రస్థాయిలో చెప్పుకోదగ్గ ఓటు బ్యాంకు లేని బిజెపి వివిధపార్టీలలోని గెలుపు గుర్రాలను తమ పార్టీలో చేర్చుకుంటూ ఆయా అభ్యర్థుల వ్యక్తిగత ఓటు బ్యాంకును తమ పార్టీ ఓటు బ్యాంకుగా మలుచుకునే వ్యూహాత్మక అడుగులు వేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలను గెలుచుకొని అధికారంలోకి రావాలనే వ్యూహంలో ఉన్నట్టు బిజెపి వ్యూహాత్మక ఎత్తుగడలను చూస్తుంటే అర్థమవుతుంది. మునుగోడు ఉప ఎన్నికలో బిజెపి గెలవడానికి అక్కడి సిట్టింగ్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత ఓటు బ్యాంకుతో మెరుగైన అవకాశాలే ఉన్నాయని చెప్పవచ్చు. మునుగోడు ఉప ఎన్నిక గెలుపు ఓటములు తెలంగాణలో అతి త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి స్థాయిని డిసైడ్ చేసే విధంగా ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. ఈ ఉప ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తే తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందనే అభిప్రాయాన్ని టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలోని ప్రజాదరణ కలిగిన నాయకుల మదిలో బలంగా నాటుకుపోయేలా కలిగించడానికి, తద్వారా వారిని ఆకర్షించి బిజెపిలో చేర్చుకోవడానికి పార్టీని, బలోపేతం చేసుకుని అసెంబ్లీ ఎన్నికల నాటికి తిరుగులేని శక్తిగా బిజెపి ఎదిగి ప్రత్యర్థి పార్టీలైన తెరాస, కాంగ్రెస్‌లను బలహీనపరచడానికి మునుగోడు ఉప ఎన్నిక గెలుపు బిజెపికి అవసరం అవుతుంది. ఒకవేళ మునుగోడులో బిజెపి గెలవని ఎడల ఆ ఎఫెక్ట్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై తోసేసే విధంగా తమను తాము మేనేజ్ చేసుకునే అవకాశం సైతం బిజెపికి లేకపోలేదు. ఈ ఉప ఎన్నికలో గెలిస్తే బిజెపికి వెయ్యి ఏనుగుల బలంలభించే అవకాశాలు, అలాగే ఓడితే తెలంగాణలో తమ ఓటు బ్యాంకు శాతాన్ని పెంచుకున్నామని విశ్వాసాన్ని ఆ పార్టీ కేడర్లో కల్పించే అవకాశాలు బిజెపికి ఉన్నాయి. ఇక మునుగోడులో చావోరేవో తేల్చుకోవాల్సిన పరిస్థితి, కాంగ్రెస్‌తోపాటు ప్రస్తుతం టిఆర్ఎస్‌కు సైతం ఉంది. ఎందుకంటే అతిత్వరలో రాబోయే సార్వత్రిక ఎన్నికలకు అతి చేరువలో మునుగోడు ఉప ఎన్నిక జరుగుతుండడం, అది కాంగ్రెస్ సిట్టింగ్ స్థానం అయినప్పటికీ ఆ సిట్టింగ్ అభ్యర్థి బిజెపిలో చేరినప్పటికీ ఆఎన్నికల్లో తెరాస గెలవడం అత్యంత అవశ్యకం. మునుగోడులో కాంగ్రెస్ గెలిచినా, తెరాసపై పెద్దగా ప్రభావం చూపదు కానీ, తెరాస ప్రధాన శత్రువుగా భావిస్తున్న బిజెపి అభ్యర్థి ఈ ఎన్నికల్లో గెలిస్తే తెరాస నుండి బిజెపిలోకి తమ ముఖ్యమైన నాయకులు వలసలుగా వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అప్పుడు రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి పార్టీబలం క్షీణించి ఆత్మవిశ్వాసం దెబ్బతిని సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిద్వారా గట్టి ఎదురుదెబ్బ తగిలే అవకాశాల్ని కొట్టిపారేయలేం. ఒకవేళ మునుగోడులో తెరాస గెలిస్తే అది తెలంగాణ రాష్ట్రంలో మరోదఫా అధికారాన్ని చేజిక్కించుకోగలమని బిజెపి, కాంగ్రెస్‌లను రాష్ట్ర ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని టిఆర్ఎస్ అధినేత తన వాణిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయాన్ని కైవసం చేసుకుని అధికారాన్ని మరోదఫా కొనసాగించే అవకాశాలుంటాయి. మొత్తం మీద మునుగోడు ఉప ఎన్నికల కోమటిరెడ్డి బ్రదర్స్ వ్యక్తిగత ప్రతిష్టకు, ఆ వ్యక్తిగత ప్రతిష్ట బిజెపికి కలిసి రావడం, కాంగ్రెస్, టిఆర్ఎస్ పూర్తిగా వారి పార్టీల ఓటు బ్యాంకుపైనే ఆధారపడి ఈ ఉపఎన్నికలో యుద్ధానికి సిద్ధం కావడం, చావోరేవో తేల్చుకొనే పరిస్థితులు ఎదురవ్వడం కొసమెరుపు. ఇక వ్యక్తిగత ప్రతిష్ట మునుగోడులో కోమటిరెడ్డిబ్రదర్స్ ఏస్థాయిలోనైనా గెలుపు కోసం తమ ప్రయత్నాలు చేయవచ్చు. కోమటిరెడ్డివెంకటరెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఉపయోగించుకున్నప్పటికీ ఆయన తన తమ్ముని ఓటమి కోసం మనస్ఫూర్తిగా కాంగ్రెస్‌పార్టీ తరపున ప్రచారం చేస్తాడని ఆ పార్టీ నాయకులు సైతం విశ్వసించ లేదు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన తమ్ముణ్ణి ఓడించే బాధ్యత తీసుకున్నప్పటికీ ఆ క్రెడిట్ ఆయనకు దక్కకపోగా అది ఆయన శత్రువుగా భావిస్తున్న టిపిసీసీ చీఫ్ రేవంత్‌కే దక్కుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అలాంటి పరిస్థితుల్లో తన తమ్ముని ఓటమి కోసం కాంగ్రెస్ తరపున ప్రయత్నించే బదులు తన తమ్ముని గెలుపు కోసం తెరవెనుక రాజకీయాలు చేయడమే కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కలిసొచ్చే అంశంగా చెప్పక తప్పదు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో కాంగ్రెస్ తన సిట్టింగ్ స్థానాన్ని ఎలా దక్కించుకోగలదో, రేవంత్‌రెడ్డి తన నాయకత్వ ప్రతిభను ఎలా నిరూపించుకోనున్నారో అతిత్వరలో జరగబోయే మునుగోడు పోరే తెలుపనుంది. మొత్తంమీద మునుగోడులో గెలుపు కోమటిరెడ్డి బ్రదర్స్‌కు వ్యక్తిగత ప్రతిష్ట, కాంగ్రెస్‌కు పార్టీ ప్రతిష్ట, బిజెపి, టిఆర్ఎస్‌లకు బలాబలాలను తేల్చుకునే వేదికగా అభివర్ణించవచ్చు. ●

# శాంతియుత వాతావరణం కోసం పరితపించాలి

మిద్దె సురేష్

భారతదేశం లౌకిక మత సామరస్యానికి ప్రతీక మన దేశం. వివిధ మతాలకు పుట్టిన ఇల్లు ఇండియాను భిన్నత్వంలో ఏకత్వంగా చెప్పుకుంటాము. దేశంలో ప్రజలందరు కలిసి మెలిసి సోదరభావంతో జీవనం సాగిస్తున్నారు. భారతదేశంలో వివిధ సాంస్కృతిక సంప్రదాయాలు పాటిస్తూ ఒక మతం వారిని మరొక మతం వారు గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో ఎవ్వరిపనిలో వారు నిమగ్నమైపోయారు. అలాంటి ప్రశాంతవంతమైన భారత భూమిలో ప్రజల జీవన విధానం ఎలా ఉందంటే ఒక పూల తోటలో మకరందం కోసం తుమ్మెదలు ఎలా పోటీపడి ఆకలి తీర్చుకుంటాయో మనదేశ ప్రజలు తమ జీవనంకోసం పోటీపడుతూ ముందుకుపోతున్నారు. అటువంటి వాతావరణంలో స్వార్థ రాజకీయం కోసం మత విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. దేశ ప్రజలు చైతన్యవంతులు కుల, మత తారతమ్య బేధాలు లేకుండా దేశ ప్రజలంత ఒక్కటే అనే భావనతో కలిసిమెలిసి బతుకుతున్నారు. ఇది గిట్టని కొంతమంది దేశద్రోహులు విధ్వాంసాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. భారతదేశం ఒక అద్భుతమైన సాంస్కృతిక సమ్మేళనం కాబట్టి ప్రపంచ దేశాల వారు చూడటానికి వచ్చిపోతున్నారు. ఇక్కడ అన్ని మతాలకు సంబంధించిన ప్రముఖ కట్టడాలు ఉన్నాయి. మనదేశ సాంప్రదాయాలను విదేశాల వారు పాటించిన సందర్భాలు లేకపోలేదు. భారతదేశంలో అన్ని మతాలు కనువిందు చేస్తున్నాయి. దానికి నిదర్శనం ఈ ఉదాహరణ వర్తిస్తుంది. మనం ఒక పార్కుకు వెళ్లాము అనుకోండి అక్కడ ఒకే రకమైన మొక్కలు, పక్షులు ఉంటే ఎంత అంధవికారంగా ఉంటుందో దేశంలో ఒకే మతం వారు ఉంటే కూడా అలాగేఉంటుంది. అదే పార్కులో వివిధ రకాల మొక్కలు, పక్షులు ఉంటే ఎంత ఆహ్లాదకరమైన వాతావరణంతో కనువిందు చేస్తాయో దేశంలో వివిధ మతాలవారు ఉంటే కూడా భారత్ వికసిస్తుంది. ఏమత సారాంశము అయినా దేవుడు ఒక్కడే ఏ మతము ఇతర మతాలపైన దాడి చేయాలని బోధించదు. ఏ మతగ్రంథమైనా ఇతర మతాలను దూషించండి, దాడులు చేయమని చెప్పదు కానీ నేడు కొందరు మతపెద్దలు వివిధ పార్టీల రాజకీయనేతలు మతాన్ని ప్రధానంగా చేసుకుని అల్లర్లు సృష్టిస్తున్నారు. మనమంతా భారతీయులం ఈ మధ్యకాలంలో వివిధ నాయకులు వివాదాస్పద వ్యాఖ్యాలు చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ స్వావలంబన పొందాలని చూస్తున్నారు. రాజనీతి తత్వవేత 'మతం ముదిరితే ఉన్మాదం, ఉన్మాదం ముదిరితే స్మశానం' అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో ఈ మధ్యస్వల్ప ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ప్రజలు ఎవ్వరూ ఆవేశాలకు లోనుకాకుండా శాంతియుత వాతావరణానికైనా పరితపించాలని రాష్ట్రప్రభుత్వం సూచించింది. వివాదాస్పద వ్యాఖ్యాలు చేసిన వారిని అదుపులోకి తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటివరకు రాష్ట్ర ప్రజలు ప్రశాంతవంతమైన వాతావరణంలో కలిసిమెలిసి జీవించారు. గత ప్రభుత్వాల సమయంలో జరిగిన అల్లర్లలో జరిగిన ప్రాణనష్టం ఆస్తినష్టం చూశాం. మత ఘర్షణలతో జరిగే పరిణామాలుఊహకు అందనివి ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కుఉందని నోటికి వచ్చింది మాట్లాడుతూ ప్రజలమనోభావాలు దెబ్బతీయాలని చూస్తూ స్వార్థరాజకీయాలు చేయాలని ప్రయత్నించడం ఎంత వరకు సమంజసమో మీరే చెప్పాలి. మతాలు, పార్టీలు, ఏవైనా ప్రజలకు ప్రయోజనము చేకూర్చేవిధంగా ఉండాలికానీ మతవిద్వేషాలు రెచ్చగొట్టేవిధంగా ఉండకూడదు. భారత ప్రజలందరు పరమత సహనం కలిగిఉండాలి. అప్పుడే దేశ ఆర్థికాభివృద్ధి ముందుకుపోతుందన్న విషయాన్ని గమనించి అన్నిమతాలవారు దేశ ఐక్యతను చాటుతూ ప్రపంచదేశాలకు ఆదర్శంగా ఉండాలి. ●

# ట్విన్‌టవర్స్ కూల్చివేత సరే..అవినీతి మాటేమిటి?



నీలం సంపత్

ప్రపంచంలోని రెండో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం ఆ దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను జాతి యావత్తూ సగర్వంగా జరుపుకుంటున్న శుభవేళ ఈ దేశ రాజధాని ఢిల్లీ మహానగరానికి చేరువలో ఉత్తరప్రదేశ్‌లోనున్న గ్రేటర్ నోయిడా మహానగర ప్రాంతంలో ఓ పుష్కర కాలం క్రితం ఈ దేశ పట్టణ గృహ నిర్మాణ నిబంధనలను తుంగలో తొక్కుతూ, పర్యావరణ నిబంధనలను గాలికొదిలేస్తూ సూపర్ టెక్ లిమిటెడ్‌సంస్థ నోయిడా డెవలప్‌మెంట్ ఆథారిటీ అధికారులతో కుమ్మక్కై అక్రమాల పునాదులపై నిర్మించిన వైనాన్ని గృహ నిర్మాణ సొసైటీకి చెందిన ఓ నలుగురు వయోవృద్ధుల చొరవతో సదరు పట్టణప్రాంత పౌరులూ, పర్యావరణవేత్తలు ఎన్ని విధాలుగా ప్రభుత్వాలకు మొరపెట్టుకున్నా ఫలితంలేకపోగా చివరకు జిల్లా న్యాయస్థానాల నుండి అలహాబాద్ హైకోర్టు వరకు ఎన్ని ఉత్తర్వులు జారీచేసినా అన్నింటినీ బేఖాతరు చేసిన తర్వాత చివరకు సాక్షాత్తూ ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులతోనే దాన్ని కూల్చివేతకు ముహూర్తం ఖాయమవడమే కాకుండా సదరు కూల్చివేత సంరంభాన్ని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాతోపాటు సోషల్ మీడియాలో కోట్ల సంఖ్యలో వ్యక్తులే కాదు అనేక వ్యవస్థలు సైతం వీక్షించిన వైనం గమనార్హం. ఈ సందర్భంగా కూల్చివేతను విజయవంతంగా నిర్వర్తించిన ఎడిఫైస్ ఇంజినీరింగ్ కంపెనీ, దక్షిణాఫ్రికాకు చెందిన గ్రేట్ డిమోలిషన్స్ సంస్థల గొప్పతనంపై దానికి ఉపయోగించిన 3700 కిలోల పేలుడు పదార్థాలపై అందుకు సదరు సంస్థకు చెల్లించిన దాదాపు 20 కోట్ల రూపాయల ఖర్చులపై, పేలుళ్ల మూలంగా పరిసర ప్రాంతాలలోనున్న భవనాలకు ఏ నష్టమూ జరగకుండా తీసుకున్న కట్టుదిట్టమైన చర్యలపై, ఆవరించిన పొగ మేఘాలపై, వాటిని చల్లార్చడానికి తీసుకున్న చర్యలపై, పేలుళ్లతో ఎలాంటి నష్టం జరగలేదనే నిపుణుల విశ్లేషణపై ఒకవేళ ఏదైనా నష్టం జరిగితే దాన్ని భర్తీచేయడానికి సంబంధించి చేసిన 100 కోట్ల రూపాయల బీమాపై, కూల్చివేతకు గురైన సదరు టవర్ల శిథిలాలను మూడు మాసాలలో పూర్తిగా తొలగించడానికి తీసుకోబోయే చర్యలపై ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియాలో ప్రసారమైన, ప్రచురించిన వార్తా కథనాలపై ప్రజలు చూపిస్తున్న ఆసక్తి అభినందనీయమే. ఈ దేశంలో అత్యధిక జనాభా పట్టణీకరణ మోజుతో ఉపాధి అవకాశాల అన్వేషణలో గ్రామాలను వదిలి పట్టణాలవైపు తరలి వెళ్తున్న వేళ కోట్లాది పట్టణ ప్రజల గృహఅవసరాలను తీర్చే క్రమంలో స్థిరాస్తితోపాటు గృహ నిర్మాణ రంగాన్ని ఓ అత్యంత లాభదాయక వ్యాపారంగా మార్చుకునే క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆకాశహర్మ్యాలను తలదన్నేటవర్లూ, బహుళ అంత



స్తుల భవనాల నిర్మాణంలో ముందుకు సాగే క్రమంలో సదరు భవనాల నిర్మాణం కోసం జరిపే భూమి కొనుగోలుతోపాటు భవనాల నిర్మాణానికి సంబంధించిన వివిధ రక్షణ, భద్రత నిబంధనలను ఉల్లంఘిస్తూ పర్యావరణానికి, శాంతియుత ప్రజాజీవనానికి భంగం కలిగించే వాతావరణాన్ని సృష్టించడంతోపాటు ప్రభుత్వ బొక్కసానికి తూట్లు పొడుస్తూ ఉన్న వైనం బహిరంగ రహస్యమే. సాధారణ వ్యక్తులు కట్టుకునే ఒకటి, రెండు గదులతో కూడిన గృహాల నిర్మాణ సందర్భంగా పట్టణ గృహ నిర్మాణ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారనే నెపంతో సదరు భవనాలను కూల్చివేసే పట్టణాభివృద్ధి అధికారులు, అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీలు ఒక్క గ్రేటర్ నోయిడా పట్టణంలోనే కాదు ఈ దేశంలోని అనేక నగరాలు, మహానగరాలలో వేల సంఖ్యలో కొనసాగుతున్న టవర్లూ, బహుళ అంతస్తుల భవనాల అక్రమ కట్టడాలపై కన్నెత్తి చూడకపోవడానికి కారణం పట్టణ గృహ నిర్మాణ సంస్థల సిబ్బంది అక్రమాలతోపాటు వారికి ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న పాలకుల తోడ్పాటేనని పట్టణ గృహనిర్మాణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. దీనినిబట్టి గృహ నిర్మాణ రంగంలో సామాన్యుడికో న్యాయం రియల్టర్లకో న్యాయం కొనసాగుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. నోయిడా ట్విన్ టవర్స్ నిర్మాణం నోయిడా డెవలప్‌మెంట్ అథారిటీ అధికారుల అక్రమాల పునాదులపైనే నిర్మించబడిన వైనం సాక్ష్యాధారాలతో రుజువైన నేపథ్యంలో సదరుఅక్రమ కట్టడాల కూల్చివేతతోపాటు దానికి కారకులైన అవినీతి అధికారులను చట్టరీత్యా కఠినంగా శిక్షించాల్సిందేనని సాక్షాత్తు ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానమే ఉత్తర్వులనిచ్చి నేటికి ఏడాది గడిచినా సదరు అవినీతి అధికారులపై నోయిడా మహానగర అభివృద్ధి సంస్థ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బ్యూరోక్రటిక్ అవినీతి నిర్మూలన పట్ల ప్రభుత్వాల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకంగా మారుస్తుందని చెప్పకతప్పదు. మార్కెట్ విలువల ప్రకారం దాదాపు 1200 కోట్ల రూపాయల విలువైన ఈ రెండు ఆకాశహర్మ్యాలను కేవలం 12 సెకన్లలో నేలమట్టం చేయడంతోపాటు ప్రభుత్వాలు, అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీలలోని లంచగొండు అధికారులతో చేతులు కలిపి మేమేమైనా చేయగలం. మాకెవ్వరూ ఎదురు లేరని విర్రవీగిన రియల్టర్లూ, బిల్డర్లూ వారితో కుమ్మక్కై అక్రమ కట్టడాలకు సహకరించిన అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీల అతి విశ్వాసాన్ని, గర్వాన్నీ ఈ కూల్చివేత సంఘటన పాతాళానికి చేర్చిందని రెరా నిబంధనల సృష్టితో రియల్ ఎస్టేట్‌రంగ ఆకృత్యాల నుండి బయ్యర్లను రక్షించే ప్రయత్నం చేసిన ఫోరం ఫర్ పీపుల్స్ కలెక్టివ్ ఎఫర్ట్స్ సంస్థతోపాటు జాతీయస్థాయిలో రియల్ ఎస్టేట్ రంగం ద్వారా ఈ దేశ ప్రజల నివాస అవసరాలను తీర్చడానికి ఎంతో చిత్తశుద్ధితో కృషి చేస్తున్న క్రెడాయ్ సంస్థ అభివర్ణించడం ద్వారా రాబోయే కాలంలో రియల్టర్లు, బిల్డర్ల వైఖరి మారి భవనాల కొనుగోలు దారులకు ఏ హాని కలిగించని వారి ఆసక్తికి ఎలాంటి భంగం కలిగించని నివాసయోగ్యమైన ఆహ్లాదకరమైన భవనాల నిర్మాణాలు జరుగుతాయో లేదా కుక్కతోక వంకరలాగా రెట్టించిన కసితో రియల్టర్లూ, బిల్లడర్లూ అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీలతో చీకటిఒప్పందాలతో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల ఆశీస్సులూ, అండదండలతో తమ అక్రమ కట్టడాల పరంపరను కొనసాగిస్తారో కాలమే తేల్చి చెప్పాలని బుద్ధిజీవులనుకుంటున్నారు. ●

# జోరుగా గుట్కా, బెల్ట్ షాపుల విక్రయాలు

**ముదినేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త**ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం యువత చెడు వ్యసనాలకు లోనవ్వకుండా పలురకాల ఆంక్షలు విధిస్తూ కఠినమైన చర్యలు తీసుకున్నప్పటికీ గుట్కా, ఖైనీ, గంజాయి, బెల్టు షాపులలో అక్రమ మద్యం వంటి చెడు వ్యసనాలకు యువత బానిసలై డ్రగ్స్ మత్తులో బాలికలు, మహిళలపై అత్యాచారాలకు తెగబడుతున్నారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలంలో గుట్కా ప్యాకెట్లు కిరాణా షాపులలో సైతం జోరుగా విక్రయిస్తున్నారని పలురకాల ఆరోపణలు వెల్లువెత్తుతునా న్నయి. పోలీసుల నిఘా సక్రమంగా లేకపోవడంతో గతంలో విక్రయించిన షాపులు సైతం మరల పెద్ద సంఖ్యలో విక్రయాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా శివారు గ్రామాలలో విక్రమం సహజమే కానీ, మండలంలో రద్దీగా గల కూడలిలో కూడా గుట్కా పాన్ ప్యాకెట్ల విక్రయాలు జరగటం శోచనీయం. అంతేకాకుండా ఈ మధ్య ఎక్కువ సంఖ్యలో కాలేజీ యువత గంజాయికి అధికంగా బానిసలైనట్లు తెలుస్తుంది. అంతేకాకుండా మద్యం షాపుల సిబ్బంది చొరవతో మండలంలో బెల్టుషాపులు ప్రతి గ్రామంలో యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. సంబంధిత పోలీసులకు గ్రామస్థాయి నుంచి ఎంత సమాచారం అందిస్తున్నప్పటికీ పట్టుమని పది కేసులు కూడా పట్టుకోలేని దయనీయమైన స్థితిలో పోలీసులు ఉండటం గమనార్హం. రాత్రి సమయంలో యువత ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ సచివాలయాలను అడ్డాగా మార్చుకుని మద్యం సేవించి, మద్యం సీసాలను అక్కడే బద్దలుకొట్టి అర్ధరాత్రి ద్విచక్ర వాహనాలతో హల్‌చల్ చేస్తూ శివారు గ్రామాల ప్రజలకు ఎన్నో ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకొని మండల యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూడాల్సి న బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# సామాన్యుడిపై భారం వైకాపాకే సాధ్యం

**ముదినేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త**

బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా మంగళవారం కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం ప్రొద్దువాక గ్రామంలో మాజీ శాసనసభ్యులు, కైకలూరు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి జయమంగళ వెంకటరమణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సామాన్యుడిపై ఈ జలగన్న ప్రభుత్వం మోపుతున్న భారంపై మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్‌పై వేస్తున్న జె ట్యాక్స్ వల్ల నిత్యావసర సరుకులపై, రవాణా వ్యవస్థపై అధికంగా భారం చెల్లించాల్సి వస్తుందన్నారు. అంతేగాక విద్యుత్ ఛార్జీలు, గ్యాస్ ధరల పెంపుపై జగమంగళ ఆవేదన వ్యక్తం చేశారు. రకరకాల పన్నులతో ప్రజలపై అధికభారం మోపుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు సిరిపురపు రామకృష్ణ, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి చలసాని జగన్మోహనరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పైడిమర్రి జె.ఎస్.మాల్యాద్రి, జిల్లా టిడిపి కార్యదర్శి పోసిన పాండురంగారావు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు దావు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 5న జరిగే పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

## .. శ్రీనివాసరావు, కృష్ణారెడ్డిల పిలుపు

**ఎ కొండూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త :**

భారత ప్రథమ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 5న జరిపే గురు పూజోత్సవం (ఉపాధ్యాయుల దినోత్సవం) సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల చీమలపాడు జడ్పీ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సేవాసంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు మనుబోలు శ్రీనివాసరావు, గౌరవ సలహాదారు, ప్రవాస భారతీయుడు తల్లపరెడ్డి కృష్ణారెడ్డి స్థానిక హైస్కూల్‌లోని తల్లపు రెడ్డి ఆడిటోరియంలో మంగళవారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ తెలిపారు. 1966 నుండి నేటి వరకు పనిచేసిన



ప్రతి ఒక్క ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, 46 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి కోరారు. పూర్వ అధ్యాపకులను ఒకే వేదికపై చేర్చి వారికి సన్మానించనున్నట్లు 1966లో పనిచేసిన పూర్వ అధ్యాపకులు కె.శోభనాద్రి చార్యులు, ప్రథమ హెచ్‌ఎం తల్లపరెడ్డి వరప్రసాదరెడ్డి (వెల్వడం) సాంబయ్య, విజయకుమారి తదితర అధ్యాపకులు పాల్గొంటారని, సెప్టెంబర్ 5న వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేయన్నుట్లు తెలిపారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సేవా సంఘం సంఘాలు సుంకర స్టైల్ కుమార్, పులిపాటి పూర్ణ, కె.జగత్, కె.శ్యామ్, ఆర్.వెంకటేశ్వరరావు, వడ్డే సాంబశివరావు, హైస్కూల్ హెచ్‌ఎం డిజె ఎండి ప్రసాదరావు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

# మట్టి వినాయక విగ్రహాలతో పూజించండి

**విజయవాడ కార్పొరేషన్, ఆగష్టు 30, ప్రభాతవార్త**



మట్టి వినాయక విగ్రహాలతో పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్రజలందరికి వినాయకుడు శాంతి, సామరస్యకపూర్వకమైన జీవితాన్ని ప్రసాదించాలని, వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మిలు తెలిపారు. గణనాథుడు అన్నివేళలా ప్రజలను దీవించాలని, ప్రజలు ఏ పని మొదలుపెట్టినా ఎటువంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేటట్లు చూడాలని మహా గణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని వారు పేర్కొన్నారు.

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**విజయవాడ(గవర్నర్‌పేట), ఆగష్టు 30, ప్రభాతవార్త**



ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ అధ్వర్యంలో బందరు రోడ్డు లోని పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోల్ బంక్‌లో వినాయక చవితి పండుగను పుర్సకరించుకొని 500 మట్టి వినాయక విగ్రహాలను బంకు యజమాని ఎంవివి సత్యన్నారాయణ, నందకిషోర్, ఐఓసిఎల్ కృష్ణాజిల్లా సేల్స్ ఆఫీసర్ వరప్రసాద్, బంక్ మేనేజర్ వెంకటప్పయ్యలు ప్రజలకు అందచేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# మట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీ

**విజయవాడ, ఆగష్టు 30, ప్రభాతవార్త**

విజయవాడ, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఇఓ భ్రమరాంబ మంగళవారం తన చేతుల మీదుగా ప్రజలకు మట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీ చేశారు. రాపిడ్ బైక్, టాక్సీ అధ్వర్యంలో విజయవాడలో వెయ్యి మట్టి గణపతి విగ్రహాలను పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు మట్టి వినాయకుని విగ్రహాలను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా కాపునాడు అధ్యక్షులు యర్రంశెట్టి అంజిబాబు, రాపిడో బైక్ టాక్సీ సంస్థ మేనేజర్ ఎంవి ప్రసాద్, అంజన వరప్రసాద్, సూర్య భగవాన్ వెంకట్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# 1000 వినాయకమట్టి విగ్రహాల వితరణ

**పెనమలూరు ఆగస్టు30 ప్రభాతవార్త :** విఘ్నాలు తొలగించే వినాయకచవితి మహోత్సవమును మట్టి వినాయక విగ్రహాలతోనే జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పూర్తి బాధ్యత వహించి వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని కృష్ణాజిల్లా టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు వెలగపూడి శంకరబాబు తెలిపారు. పెనమలూరు మండలంలోని కానూరు గ్రామపరిధిలో కోల్డ్‌స్టోరేజ్ వద్ద మంగళవారం వినాయకచవితి సందర్భంగా పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టితో చేసిన 1000వినాయకుడి విగ్రహాలను ఆయన ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం మానవాళికి ప్రమాదకరంగా మారిందని మానవ, పశు, జల జీవరాశిపై దాని ప్రభావం వేగవంతంగా చూపుతుందని అన్నారు. ప్రజలు పర్యావరణ పరిరక్షణకై స్వచ్ఛందంగా నడుంబిగించాలని సూచించారు. వినాయకచవితి పండుగలో ప్లాస్టిక్ రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలను నిషేధించి మట్టి విగ్రహాలను మాత్రమే పూజకు వాడి భవిష్యత్తు తరాలను కాలుష్యం నుండి కొంతైనా దూరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షులు బాజిల్, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్‌బుజ్జి, షేక్ ఇమాం, బలగం కొండ, యార్లగడ్డ సుచిత్ర పాల్గొన్నారు.

# ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలు అందజేత

**జగ్గయ్యపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త :**

జగ్గయ్యపేట ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో గో ఆధారిత పర్యావరణ మట్టి వినాయక



ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో గో ఆధారిత పర్యావరణ మట్టి వినాయక విగ్రహాలు పంచిపెడుతున్న పట్టణ ఎస్ఐ రామారావు

విగ్రహాలను మంగళవారం పట్టణ ఎస్ఐ రామారావు పట్టణంలో పంపిణీచేశారు. పబ్బతి నరేంద్ర, గోలి రాఘవ, తరుణ్‌ల సౌజన్యంతో ధర్మజాగరణ సమితి ఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల ధర్మప్రచారక్ రామిశెట్టి వెంకటేశ్వరరావు-త్రివేణి తెలిపారు. కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ శాస్త్రి, హిందూ చైతన్య వేదిక నగర అధ్యక్షులు, సీనియర్‌న్యాయవాది పసుపులేటి సత్యశ్రీనివాసరావు, పబ్బతి నరేంద్ర, ధర్మజాగరణ సమితి మండల మహిళా కన్వీనర్ మేడిశెట్టి శేషకుమారి, సహ కన్వీనర్ సుంకర సావిత్రి, బి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలు శ్రేయస్కరం

**జగ్గయ్యపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలు ఉపయోగించటం శ్రేయస్కరమని సామినేని విమలాభాను ఫౌండేషన్ అధ్యక్షురాలు విమలాభాను అన్నారు. మంగళవారం నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె పట్టణంలో మట్టి విగ్రహాలను తమ ఫౌండేషన్ ద్వారా పంపిణీచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన రంగాపురం రాఘవేంద్ర, వైసిపి నాయకులు ఆకుల బాజీ, కాశీ కిషోర్ పాల్గొన్నారు.



# మృత్తికా వినాయక విగ్రహాలు పంపిణీ

**జగ్గయ్యపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త :**

పర్యావరణ పరిరక్షణను ఆకాంక్షిస్తూ వినాయక చవితి వేడుకల్లో భక్తులంతా మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాంటూ మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, పాత్రికేయులకు మృత్తికా వినాయక విగ్రహాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన రంగాపురం రాఘవేంద్ర.

ముగిసిన అనంతరం మున్సిపల్ చైర్మన రంగాపురం రాఘవేంద్ర కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, పాత్రికేయులకు మృత్తికా వినాయక విగ్రహాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో మట్టి వినాయక విగ్రహాలను వాడిన వారికి, నిమజ్జనోత్సవాల్లో కూడా కేవలం భక్తిపాటలతో, సం ప్రదాయ సిద్ధంగా, ఎలాంటి దురలవాట్లతో విగ్రహాలను నిమజ్జనం చేయకుండా, డీజెలతో శబ్ధ కాలుష్యం సృష్టించకుండా పద్ధతిగా వ్యవహరిస్తారో వారికి డ్రా పద్ధతిలో ప్రత్యేక బహుమతులను తాను స్వయంగా ప్రధానంచేస్తానని ప్రకటించారు.

# పేదలకు అన్నదానం

**జగ్గయ్యపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త :** అన్న నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకునే పట్టణంలోని సీతారామపురంలో అన్నక్యాంటీన్ ఏర్పాటుచేశామని పేదలు, కూలీలకు ఈక్యాంటీన్ ఎంతగానో ఉపయోగపడుతోందని తెలుగుదేశం పార్టీ జాతీయ



కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. మంగళవారం దివంగత కొల్లా ప్రేమ్‌సాయి 3వ వర్ధంతి సందర్భంగా బాలుడి తండ్రి కొల్లా నాగ రమేష్ (జెఆర్‌సి) వితరణతో భోజనాలు పంపిణీచేస్తున్నట్లు రాజగోపాల్ పేర్కొన్నారు. కాగా కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు శ్రీరాం ధనుంజయ, టిడిపి నాయకులు మైనేని రాధాకృష్ణ, కేళీ నాగేశ్వరరావు, షేక్ అస్లామ్, పేరం సైదేశ్వరరావు, గెల్లా సంధ్యారాణి, గెల్లా వైకుంఠేశ్వరరావు, చెరుకూరి నాగరాజు, షేక్ షరీఫ్, ఈమని చిట్టి, షేక్ అక్బర్, గంజి కొండ, మల్లెల బాబు, మర్రిపూడి నరేష్, సర్వేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్‌డిఏ వల్ల మున్సిపాల్టీకి నష్టమేగాని లాభం ఏమాత్రం లేదు

**జగ్గయ్యపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పురపాలక సంఘాన్ని క్యాపిటల్ రీజినల్ డెవలప్‌మెంట్ అథారిఠ్గీ (సిఆర్‌డిఏ) పరిధి నుండి తొలగింపజేయాలని కోరుతూ కౌన్సిల్ సమావేశంలో తీర్మానంచేసేందుకు అధికార వైఎస్ఆర్‌పి కౌన్సిలర్లు ప్రతిపాదించగా ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు వ్యతిరేకించారు. ఇరు పక్షాల నడుమ గరంగరంగా వాగ్వాదం చోటుచేసుకుంది. తుదకు ఓటింగ్ పెట్టి అధికారపార్టీ తీర్మానంచేసింది. టిడిపి మాత్రం తాము సమ్మతించటంలేదని స్పష్టంచేసింది.

మున్సిపల్ చైర్మన రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. సభలో ఎజెండాలోని 20వ అంశం సిఆర్‌డిఏపై చర్చ మొదలైనప్పుడు చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ సిఆర్‌డిఏ పరిధిలోకి చేఇనప్పటికి ఇంత వరకు పురపాలక సంఘ అభివృద్ధికి ఏవిధమైన నిధుల కేటాయింపు జరుగలేదన్నారు. భవన నిర్మాణ అనుమతులు, డెవలప్‌మెంట్ ఛార్జీలు, లే-అవుట్ అభివృద్ధి పనులకు సిఆర్‌డిఏ అనుమతుల కోసం చెల్లిస్తున్న డబ్బు తిరిగి మున్సిపాల్టీకి రావటంలేదని, అనుమతుల విషయంలో కూడా కాలాయాపన జరుగుతోందని, ఆదాయం పోగొట్టుకోకుండా అనుమతులకు ఇబ్బందులు రాకుండా ఉండాలంటే సిఆర్‌డిఓ నుండి జగ్గయ్యపేట మున్సిపాల్టీని ఉపసంహరించాలని ప్రజల నుండి, కౌన్సిలర్ల నుండి వచ్చిన అభిప్రాయాలకు అనుగుణంగా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినట్లు చైర్మన్ రాఘవేంద్ర వివరించారు. వైస్-చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇలా చేశారని, ఇప్పుడు సిఆర్‌డిఏ నుండి తొలగించటమే సముచితమని వాదించారు. ఇందుకు టిడిపి కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి మ్మ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఎక్కడా లేని విధంగా ఇక్కడ మాత్రమే ఇలా నిర్ణయం తీసుకోవటం సమంజసం కాదన్నారు. తమ పార్టీ ఈప్రతిపాదనను వ్యతిరేకిస్తుందన్నారు. దీంతో వైసిపి కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాదు మాట్లాడుతూ సిఆర్‌డిఏ కారణంగా సమస్యలు వస్తున్నందున దాన్ని మున్సిపాల్టీ నుండి తొలగింపజేయటమే మంచిపని అవుతుందన్నారు. మరోక కౌన్సిలర్ వట్టెం మనోహర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలకు మేలుజరిగే పనులకు అడ్డుతగలం పద్ధతి కాదన్నారు. టిడిపి కౌన్సిలర్ రామలక్ష్మి మ్మతో ప్రభాకర్, మనోహర్ వాగ్వాదపడ్డారు. ఈతీర్మానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, అవసరమైతే



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వాగ్వాదపడుతున్న అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లను వారిస్తున్న చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

డీసెంట్ కూడా ఇస్తామని అన్నారు. అధికారపక్ష కౌన్సిలర్ల అభ్యర ్ధనతో చైర్మన్ మెజార్టీ అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటూ తీర్మానంచేస్తున్నట్లు ప్రకటించారు. తొలుత సమావేశంలో శానిటరీ విభాగం సిబ్బంది నిర్లక్ష్యం, విధుల నిర్వహణలో కొనసాగుతున్న బాధ్యతా రాహిత్యంపై అధికార, ప్రతిపక్ష సభ్యులంతా ధ్వజమెత్తారు. వైస్‌చైర్మన్ ప్రభాకరరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శానిటరీ శాఖ పూర్తిగా విఫమైందని ఇందుకు ఎవరు బాధ్యత వహిస్తారంటూ ప్రశ్నించారు. చైర్మన్ సైతం కౌన్సిలర్ వాదనను సమర్ధిస్తూ అధికారులు ఇక నుండి బాధ్యతాయుతంగా ప్రణాళికా బద్ధంగా పనిచెయ్యాలని ఆదేశించారు. కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు మాట్లాడుతూ 9 నెలలుగా తమ వార్డులో శానిటేషన్ సమస్యల గురించి ఫిర్యాదుచేస్తున్నా ఎలాంటి ఫలితం లేదని మీవల్ల కాకుంటే చెప్పండి మేమే శానిటేషన్ పనులు చేసుకుంటామని అన్నారు. దీంతో వైస్‌చైర్మన్ ప్రభాకరరావు, కౌన్సిలర్ మనోహర్ మండిపడ్డారు. మీకు చేతకాకుంటే అని వ్యాఖ్యానించారని ఈవాఖ్యలను తొలగించాలని, సభ్యునిచేత క్షమాపణ చెప్పించాలని డిమాండ్‌చేశారు. అధికార, ప్రతిపక్షసభ్యుల మధ్య ఈఅంశం వాగ్వాదానికి దారితీసింది. తాను వారు ఆరోపించినట్లు అనలేదని, నిస్సహాయస్థితిలో మేమే బాగుచేసుకుంటామని అన్నానని, ఒకవేళ తప్పుగా మాట్లాడినట్లు భావిస్తే తాను తన వాక్యలను ఉపసంహరించుకుంటానని సైదేశ్వరరావు అన్నారు. కాగా విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ, ఎర్రకాల్వ ప్రక్షాళనలపై కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, నాగరాజు, వెంకట్, కొలగాని రాము, సూర్యదేవర ఉషారాణి, ఇర్రి నరసింహారావు, షేక్ అఫీజున్నీసా, గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, పందుల రోశయ్య ప్రసంగించారు. త్వరిత గతిన సమస్యలు పరిష్కరింపజేసేందుకు కృషిచేస్తానని చైర్మన్ రాఘవేంద్ర హామీ ఇచ్చారు. సమావేశంలో కమిషనర్ రాంభూపాలరెడ్డి, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# తిరువూరు నియోజకవర్గానికి రూ.వెయ్యి కోట్ల నిధులు ఖర్చు

## .. ఎమ్మెల్యే కె.రక్షణనిధి

**ఎ కొండూరు, ఆగష్టు 30, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ అభివృద్ధికి, సంక్షేమానికి రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పేర్కొన్నారు. ఎ కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయాల మీటింగ్ హాల్‌లో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యే రక్షణనిధి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఈ మండలానికి తాగునీటి అవసరాల కోసం రూ.38 కోట్లతో ఇబ్రహీంపట్నం మండలం ఫెర్రి నుండి తిరువూరు నియోజకవర్గానికి సరఫరా కొరకు త్వరలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు. ఎ కొండూరు మండలంలో కిడ్నీ బాధితుల కోసం 10 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశామని మరికొన్ని ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకిచ్చిన హామీల్లో 95శాతం పూర్తి చేసినట్లు అలాగే పేదల గృహ నిర్మాణాలకు సంబంధించి 624 పిఎంఎవై గృహాలు మంజూరైనట్లు, గతంలో 128 గృహాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని వాటిని జియో ట్యాగ్ ద్వారా యాప్‌లో డౌన్‌లోడ్ చేశారని బిల్లులు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే స్వంత ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇళ్ల నిర్మాణం, జగనన్న ఇళ్ల నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్యే రక్షణనిధి తెలిపారు. దీనికి సంబంధించి సిమెంట్ స్టీల్ తిరువూరు స్టాక్ పాయింట్‌లో లబ్దిదారులకు అందుబాటులో ఉన్నట్లు సంబంధిత హౌసింగ్ డిఇఇ'లను సంప్రదించి వాటిని వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా గ్రామ సచివాలయాల వ్యవస్థ, ప్రతి 50 గృహాలకు ఒక వాలంటీర్ చొప్పున వాలంటీర్లను నియమించి పేదల గడప వద్దకే సంక్షేమ పథకాలు అందే విధంగా సిఎం జగనన్న విప్లవాత్మకమైన మార్పు తెచ్చిన సిఎం దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శ సిఎంగా నిలిచారని ఎమ్మెల్యే కితాబిచ్చారు. గ్రామాల్లో ఈ సీజన్‌లో సీజనల్ జ్వరాలు, అంటువ్యాధులు రాకుండా ఆయా గ్రామాల సర్పంచ్‌లు నిధుల లభ్యతను బట్టి పారిశుధ్య చర్యలు, దోమల నివారణకు మలాథిన్, లిక్విడ్ స్ప్రే చేయాలని సర్పంచ్‌లను, పంచాయతీ అధికారులను మండల పిహెచ్‌సి వైద్య



జనరల్ బాడి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం 45 ఏళ్లు ఉన్న వారికి వైఎస్ఆర్ చేయూత సెప్టెంబర్ 5 వరకు దరఖాస్తు చేసుకోటానికి అవకాశం కల్పించిందని, అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవాలన ఎంపిడివో నాగేశ్వరరావు కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి'లు గుంటక శివారెడ్డి, సిద్దం పద్మ జడ్పీటిసి భూక్యా గనియా, వైసిపి మండల యువజన అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్) రాష్ట్ర నాయకులు నరెడ్ల వీరారెడ్డి, వజ్రాల బ్రహ్మానందరెడ్డి, తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి, ఎ.వెంకటరెడ్డి, కోట పుల్లారావు, సర్పంచ్‌లు వెంపాటి రజని, వజ్రాల సత్యవేణి, కోట పుల్లమ్మ, ఎల్ గీతా మహాలక్ష్మి, బద్దు, చిట్టిబాబు, కె.వైకుంఠరావు, మోర్ల సాంబశివరావు, గుర్రాల వెంకటరావు, మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్‌కె అమీన్, బి.వెంకటేష్ నాయక్, ఝాన్సీ నాగరాజు, తేళ్లూరి సురేష్ శ్రీను, చంటి, మండల పిఆర్‌ఎఇ సాంబశివరావు, హసింగ్ డిఇఇ రహీముద్దీన్, ఎఇవో ఎ.రామచంద్రరావు, డాక్టర్ ఆర్ దివిజ, వెలుగు ఎంపిఎం ఆర్ సత్యం, ఎంపిడివో ఆఫీస్ ఎంఓ, సిహెచ్ కమలవిష్ణు, పంచాయతీ కార్యదర్శులు కెటిరాజు, శోభన్ బాబు, వెంకటేశ్వర భాస్కరరావు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీకృష్ణాష్టమి

**నూజివీడు, ఆగష్టు 30, ప్రభాత'వార్త' :**

నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలో శ్రీకృష్ణ ఊరేగింపు మహోత్సవం కనుల పండువగా కొనసాగింది. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు, పాత రావిచర్ల గ్రామ సర్పంచ్, నూజివీడు ఎఎంసి మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు శ్రీకృష్ణాష్టమి పర్వదినం నుండి నేటి వరకు ఈ ఉత్సవాలు నిర్వహించి గ్రామంలో పల్లకీపై శ్రీ కృష్ణుడిని ఎన్ఆర్ఐ (ప్రవాస భారతీయుడు) టిడిపి నాయకులు పర్వ తనేని గంగాధరరావుతో కలిసి పల్లకీ ఊరేగించారు. శ్రీకృష్ణ గీతా గోవింద సేవా సమితి సహకారంతో ప్రత్యేక వస్త్రాలతో రుక్మిణి, సత్యభామ, గోపికల ముత్యాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇంకా ఈ కార్యక్రమంలో పోతురెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అక్కినేని చందు, మాజీ జడ్పీటిసి హరికోటి పాల్‌రాజు, మాజీ ఎంపిటిసి వెనిగళ్ల సాంబశివరావు, పామర్తి నాగేంద్ర మాజీ సర్పంచ్ చల్లగుండ్ల వీరరాఘవ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముల్లంగి సురేష్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విజ్ఞాన్ ఫార్మసీలో ఘనంగా అంతర్జాతీయ సదస్సు

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాల, వీ కాన్ఫిగర్ అనలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో కెరీర్ ఆపర్చునిటీస్ ఇన్ క్లినికల్ రీసెర్చ్ విత్ సాస్ ప్రోగ్రామింగ్ అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును నిర్వహించినట్లు విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు తెలిపారు. మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న యూఎస్ఏలోని బేయర్




జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న అతిథులు

ఫార్మాస్యూటికల్స్ డేటా సైంటిస్ట్ వెంకట్ ఇక్కుర్తి మాట్లాడుతూ క్లినికల్ రీసెర్చ్‌లో సాస్ ప్రోగ్రామింగ్‌ను ఉపయోగించి అనలిటికల్ రిపోర్ట్సును జనరేట్ చేయవచ్చునని, దీని వల్ల ఖర్చు, మానవ వనరులు ఆదా అవుతాయని విద్యార్థులకు తెలియజేశారు. వీటితో పాటు ఖచ్చితమైన రిపోర్ట్సును పొందవచ్చన్నారు. ఫర్మారంగంలో విద్యార్థులకు మంచి అవకాశాలున్నాయని...విద్యార్థులు కష్టపడి చదివి క్లినికల్ ఫార్మాసిస్ట్‌లగా, పారిశ్రామిక రంగంలో శాస్త్రవేత్తలుగా, విద్యావేత్తలుగా ఎదిగి తమ కలలను సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మరో అతిథిగా హాజరైన ఇండియా అపరేషన్స్ స్టాటిస్టికల్ ప్రోగ్రామింగ్ పారాక్సెల్‌హెడ్ జయపాండియన్ నాగమలైయాన్ మాట్లాడుతూ విద్యార్థుల నుంచి ఇండస్ట్రీలు ఏమి ఆశిస్తున్నాయో వివరించారు. అనంతరం క్యాంపస్ టు కార్పోరేట్ అనే అంశంపై ప్రసంగించారు. మరో అతిథి ఇండియా బేయర్ అంకాలజీ డేటా అనలిటిక్స్ హెడ్ హనుమంతరావు కారెడ్ల మాట్లాడుతూ సాస్ ప్రోగ్రామింగ్‌ను అభ్యసించిన విద్యార్థులకు ఇండస్ట్రీలు, ఫార్మారంగంలో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఫార్మా విద్యార్థులు నూతన ఔషధాలను ఆవిష్కరించాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థల దాతకు సత్కారం

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** పట్టణంలోని రోటరీక్లబ్ నిర్మాణానికి నిడుబ్రోలుకు చెందిన కొసరాజు సత్యనారాయణ తన ఆస్థిలో పదిసెంట్ల స్థలాన్ని కేటాయించారు. దీంతో సత్యనారాయణ సేవలను గుర్తించి రోటరీక్లబ్ సభ్యులు సత్యనారాయణ దంపతులను ఘనంగా సత్కరించారు. గతంలో రోటరీక్లబ్ మునిసిపల్ భవనంలో ఉండేదని, గడువు తీరాక మునిసిపల్ అధికారులు సదరు భవనాన్ని స్వాధీనం చేసుకోవడంతో రోటరీ సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు తీవ్ర ఆటంకంగా మారింది. ఈ విషయాన్ని గుర్తించిన కొసరాజు సత్యనారాయణ ముందుకు వచ్చి పది సెంట్ల స్థలాన్ని ఉచితంగా క్లబ్ నిర్మాణానికి అందజేశారు. ప్రస్తుతం భూముల ధరలు పెరిగి కోట్లాది రూపాయలు పలుకుతున్న సమయంలో ఉదారతను చాటుకొని కోట్ల ఖరీదు చేసే స్థలాన్ని ఇవ్వడం పట్ల రోటరీక్లబ్ సభ్యులు సత్యనారాయణ దంపతులు చేసి సహాయానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు రామారావు, కార్యదర్శి శ్రీనివాసరావు, పాములపాటి రవీం ద్రనాథ్, కె.రామకృష్ణ, జిఎంఎస్ గుప్తా, తోట భాను, ఎం.బాలకృష్ణ, వీరయ్య, ఎస్.రమేష్, గోపాలం సుబ్బారావు, ఎండి జిలాని తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌ప్లాన్ నిధుల్లో దళితులకు అన్యాయం

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన విధంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు న్యాయ పరంగా రావాల్సిన నిధులను వారికి దక్కకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆయా వర్గాలకు అన్యాయం చేస్తోందని మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక షాదీఖానాలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సబ్‌ప్లాన్ నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పక్కదారి పట్టిస్తూ దళితులకు తీరని అన్యాయం చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు



మాట్లాడుతున్న దళిత మహా సభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు తదితరులు

కేటాయించిన రూ.62వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తూ బ్రాహ్మణ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్‌ల పేరిట నిధులను వారికి కేటాయిస్తూ సక్రమంగా రావాల్సిన ఎస్సీ, ఎస్టీ నిధులను గత మూడేళ్ళుగా జగన్మోహనరెడ్డి అందించడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీల నిధులను ఇతర పథకాలకు ఉపయోగించుకొంటూ ఎస్సీ, ఎస్టీలకు చెందాల్సిన విద్య, వైద్యం దూరం చేస్తున్నారని, అమ్మఒడి పేరిట ఒక్కరికి మాత్రమే విద్య అందించే ఇంట్లో ఉన్న మిగతా వారికి ఏ విధంగా విద్య అందుతుందని ఆయన నిలదీశారు. ఇప్పటికి 8వేల గ్రామాల్లో హైస్కూల్ విద్య అందుబాటులోకి రాలేదన్నారు. దీంతో దళితులు విద్యకు దూరమవుతున్నారన్నారు. అమ్మఒడి పేరిట దళితులకు ఇచ్చే డబ్బులు అందరితోపాటు చేస్తున్నదే కానీ దళితులకు ప్రత్యేకంగా ఇస్తున్నదేమీ లేదన్నారు. దళితులకు చెందాల్సిన సబ్‌ప్లాన్ నిధులను జగన్మోహనరెడ్డి ప్రభుత్వం 170స్కీములను డైవర్ట్ చేస్తుందన్నారు. ఇది దళితులకు అన్యాయం కాదా? అని ప్రశ్నించారు. దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి వారికి అన్యాయం చేస్తున్నారన్న విషయాన్ని దళితులంతా గుర్తించాలన్నారు. జగన్మోహనరెడ్డి తీరు ఇదే విధంగా కొనసాగితే 2024ఎన్నికల్లో జగన్మోహనరెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతారని హెచ్చరించారు. దళిత సంఘాలను ఏకం చేసి డిసెంబర్‌లో జరిగే అసెంబ్లీ సమావేశాల సమయంలో ఉద్యమాన్ని చేపడతామని పేర్కొన్నారు. సమావేశంలో మాల మహాసభ నాయకుడు ఇండ్ల వందనం, అఖిల్‌దాస్, అక్కిదాసు జోసఫ్, గురవయ్య, జి.రాకేష్ తదితరులున్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** మట్టి గణపతిని పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ రకాలు సేవలు నిర్వహిస్తూ ఉన్నటువంటి సభ్యులు వినాయకచవితి సందర్భంగా ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో, పట్టణంలో ఐలాండ్ సెంటర్లో, రహదారి బంగ్లా సమీపంలో విగ్రహాలను



ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్ఎన్ ప్రసాద్, బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు తిరుమలశెట్టి ఉమాశంకర్, తిరుమలశెట్టి సీతారామయ్య, గుడివాడ పవన్, రాజనాల యశ్వంత్ తేజ, పెరవలి నరేంద్ర, పసుపులేటి సాయి కిరణ్, గోపి, నూర్‌బాషా, అల్లాబాషా తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్లను పరిశీలించి సమస్య పరిష్కరించాలి

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** పట్టణంలోని ఇంటికంపాడు రోడ్డులోని నూర్ మజీద్ సర్వే నెంబరుకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరుతూ విజయవాడ వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ముక్తయర్ బాషాకు పొన్నూరు అంజుమన్-ఎ-ఇస్లామియా వెల్ఫేర్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము) నూర్ మజీద్ కమిటి సభ్యులు వినతి పత్రం అందజేశారు. నూర్ మజీద్ సర్వే నెంబరు 425/1లో ఉందన్నారు. వక్ఫ్‌బోర్డు సర్వే నిర్వహించిన సమయంలో నూర్ మజీద్ సర్వే



నెంబర్ మొత్తాన్ని వక్ఫ్‌బోర్డు కింద నమోదు చేయడంతో ఆ సర్వే నెంబరులో ఉన్నటువంటి 56కుటుంబాల వారు తమ నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. సదరు సర్వే నెంబరులో క్రయ విక్రయాలకు, బ్యాంకు నుండి రుణాలు పొందేందుకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించాలని అంజుమన్ కమిటి సభ్యులు కోరుతున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# సుపరిపాలన వైకాపాకే సాధ్యం

## - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సుపరిపాలన అందించే సత్తా జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే ఉందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని గాయంవారిపాలెం గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి గడప గడపకు తిరిగి ఆయా కుటుంబాలకు



లబ్ది చేకూరిన కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితరులు

జరిగిన లబ్దిని వివరించారు. అందుకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కిలారి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సంక్షేమాన్ని, అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నాయకత్వంలో అభివృద్ధి-సంక్షేమం సమపాళ్ళల్లో అందుతుందన్నారు. ప్రజా సంకల్పయాత్రలో జగన్మోహనరెడ్డి ప్రజల సాధక బాధలను స్వయంగా చూపి అందుకు చలించి నవరత్నాలు ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మార్చవచ్చని అమలు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రం సంక్షేమ పాలన నడుస్తుందన్నారు. పాలనను చేరువ చేసేందుకు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థను తెచ్చారన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, వివిధ రకాల వ్యవసాయాంత్రీకరణ పనిముట్లను అందజేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం ప్రకటించని విధంగా రైతులు పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ప్రకటించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాత్రమేనన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి సాధించే దిశగా మన ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. రానున్న రోజుల్లో కూడా జగన్మోహనరెడ్డికి అండదండలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవనం వంశీరెడ్డి, ఆకుల వెంకటేశ్వరరావు, డొక్కు రాజు, డొక్కు నవీన్‌కుమార్,అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, కోట శ్రీనివాసరావు, యర్రంశెట్టి రామకృష్ణ,ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, అంబటి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంగం రైతులకు బోనస్ పంపిణీ

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** సంగం డెయిరీకి వచ్చిన లాభాలలో ప్రతి ఏటా 80శాతం పాలు ఉత్పత్తిదారులకు బోనస్ రూపంలో పంపిణీ చేస్తున్నట్లు సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు చెప్పారు. మండల పరిధిలోని మాచవరం గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ డివిసి అభయ ద్వారా ఎవరైనా రైతు




మరణిస్తే ఆ రైతు యొక్క గడిచిన రెండు సంవత్సరాలలో సంవత్సరానికి 150రోజులు 150లీటర్లు చొప్పున వారికి వారి నామిని సభ్యులకు రూ.50వేలు అందిస్తున్నట్లు చెప్పారు. సూపర్ నేపియర్ గడ్డి వేసుకునే వారికి రూ.7,500ల నుంచి రూ.13వేల వరకు పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందన్నారు. పాల ఉత్తత్తిని పెంచాలనే ఉద్దేశంతో రెండు రకాల పశువుల దాణాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రతి నెలా పశువైద్య రూట్‌ను, ఫోన్ చేసిన వెంటనే పశు వైద్య డాక్టర్ వచ్చే విధంగా ఎమర్జెన్సీ రూట్‌ను ఏర్పాటు చేశామన్నారు. అత్యాధునిక వసతులతో వడ్లమూడి గ్రామంలో డీవిసి హాస్పిటల్ రైతుల కోసం ఏర్పాటు చేయబడిందని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో 111మంది రైతులకు రూ.5,84,948అందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో అప్పికట్ల చిల్లింగ్ సెంటర్ మేనేజర్ కె.నరేష్‌బాబు, ఫీల్డ్ కోఆర్డినేటర్ ఎం.సుధీర్‌బాబు, సంఘం అధ్యక్షుడు మట్ట రంగయ్య, కార్యదర్శి యలవర్తి శివానందం, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ యూనివర్సిటీలో వేడుకగా జాతీయ క్రీడా దినోత్సవం

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడాదినోత్సావాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముందుగా జాతీయ జెండాతో




భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమానికి ఇంటర్నేషనల్ అథ్లెట్, 15వ ఆసియన్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ సిల్వర్ మెడల్ విజేత ఆర్.బంగారయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలంపిక్ క్రీడల్లో దేశానికి వరుసగా మూడుసార్లు స్వర్ణపతకాలను అందించిన ఘనత ధ్యాన్‌చంద్‌కే దక్కుతుందన్నారు. ఆయన పేరుమీదనే భారత




ప్రభుత్వం క్రీడల్లో అత్యున్నత పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డును క్రీడాకారులకు అందజేస్తుందన్నారు విద్యార్థులందరూ ఆటల్లో పాల్గొనాలనే ఉద్దేశంతోనే విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మూడు సెమిస్టర్‌లలో స్పోర్ట్స్‌కు సంబంధించిన అంశాలకు మార్కులు కూడా కేటాయించడం హర్షణీయమన్నారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, అనుకున్నది సాధించేదాక కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఎప్పుడూ కూడా నిర్లక్ష్యంగా ఉండకుండా...ఎప్పుడు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, మెడల్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టిగణపతులనే పూజించాలి

**కొల్లిపర,ఆగస్టు 30 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే పూజించాలని ప్రధానోపాధ్యాయురాలు దీపలత అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మున్నంగి గ్రామం



విద్యార్థులకు వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని వి.దీపలత ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా దీపలత మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలు నిమజ్జనం చేయటం ద్వారా జలచరాలు చనిపోవటమే కాకుండా,త్రాగునీరు,సాగునీరు కలుషితమవుతో ందన్నారు.ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలు వాడాలనే ఆలోచన చేయాలన్నారు.ఇప్పటికే కొందరు మట్టి వినాయకుని విగ్రహాలు వాడాలనే ఆలోచన చేయటం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు.నిమజ్జనం సమయంలో విద్యార్థులు ఎవ్వరూ కాల్వల వద్దకు వెళ్ళవద్దని చెప్పారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాము,భార్గవి తదితరులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**కొల్లిపర,ఆగస్టు 30 ప్రభాతవార్త:** ప్రభుత్వం వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని విఆర్‌ఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కురగంటి సంఘయ్య పేర్కొన్నారు.వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు జంగం హైయర్‌పాల్ అధ్యక్షతన మంగళవారం మండల కేంద్రం కొల్లిపర గ్రామ కచేరి



మాట్లాడుతున్న విఆర్‌ఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కురగంటి సంఘయ్య

కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో విఆర్‌ఏలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.2017 మార్చి 24 న ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచిందన్నారు.విఆర్‌ఏల కోర్కెలు నెరవేర్చకపోతే ధర్నాకు దిగటానికి వెనుకాడబోమన్నారు.జీతాలతో పాటు డీఏనీ కొనసాగించాలన్నారు.కార్యక్రమంలో విఆర్‌ఏల గౌవర అధ్యక్షుడు పిల్లి ఏసు,మండల ప్రధాన కార్యదర్శి కారుమంచి దాసు,కార్యదర్శి కారుమంచి సుధాకర్,విఆర్‌ఏల సంఘ నాయకులు డల్లి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రీడల దినోత్సవం

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** విద్యార్థులు ఆటలపై శ్రద్ధ పెంచాలని చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ గొట్టిపాటి మస్తాన్ చౌదరి చెప్పారు. మేజర్ ద్యాన్‌చంద్ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ క్రీడల దినోత్సవాన్ని చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మేజర్ ద్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తర్వాత జరిగిన సభలో మస్తాన్ చౌదరి మాట్లాడుతూ ఆటల వల్ల విద్యార్థుల ఆరోగ్యం బాగుంటుందన్నారు. కళాశాల డైరెక్టర్ మాలెపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటల పట్ల విద్యార్థులకు శ్రద్ధ తగ్గిందన్నారు. వారికి కేటాయించిన సమయంలో ప్రతి విద్యార్థి ఆటలు తప్పని సరిగా ఆడాలన్నారు. క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్,



త్రోబాల్ పోటీలను నిర్వహించగా గెలుపొందిన టీములకు సభలో మెడల్స్, మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జనార్ధన్, డిప్లమో ప్రిన్సిపాల్ డి.శ్రీధర్, పిడి డి.శివన్నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృత దేహం లభ్యం

**రేపల్లె,,ఆగస్టు30,ప్రభాతవార్త:**

మండల పరిదిలోని చాటర్ గడ్డ పొద్దున్న బ్యాంక్ కెనాల్‌లో గుర్తు తెలియని పురుషుని మృతదేహం మంగళవారం లభ్యమైనట్లు పోలీసులు తెలియజేసారు.మండలంలోని బ్యాంకు కేనాల్ ద్వారా ఎక్కడి నుంచో ఓ గుర్తు తెలియని మృతదేహం కొట్టుకువస్తున్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు పిర్యాదు చేయడంతో మృతదేహాన్ని కాలవలోనుంచి ఒడ్డుకు తీసి పోస్టుమార్టమ్ నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీకి తరలించినట్లు పోలీసులుతెలియజేశారు,

# గంటా అంజిబాబుకు పితృవియోగం

**బాపట్ల,ఆగస్టు29,ప్రభాతవార్త:**

మంచి వ్యక్తిని కోల్పోయామని డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు.పట్టణంలోని పటేల్ నగర్‌లో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు త ండ్రి కృష్ణమూర్తి(90) సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మృత దేహానికి పట్టణంలోని పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి తమ ప్రగాడ సానుభూతిని తెలియజేసారు.డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి కృష్ణమూర్తి పార్ధీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి గంటా అంజిబాబును జరిగిన విషయాన్ని తెలుసుకుని ఆయన కు సానుభూతిని తెలియజేసారు.మంచి వ్యక్తిని కోల్పాయామన్నారు.కృష్ణమూర్తి పార్ధీవ



మృతుడు గంటా కృష్ణమూర్తి





దేహానికి నివాళులు అరి ్పంచిన వారిలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ,మాజి శాసన సభ్యులు చీరాల గోవర్ధన్‌రెడ్డి,గుంటూరు 1 మాజి శాసన సభ్యులు సుభాని,బాపట్ల ఎడ్యుకేషన్ సోసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు,వైసిపి నాయకులు దగ్గుమల్లి కేనడి,జోసఫ్,నాయకులు అల్లం గోపి,ఉన్నారు.

# పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**రేపల్లె,ఆగస్టు30,ప్రభాతవార్త:**పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయసహకారాలు అందించాలని మున్సిపల్ చైర్మన్ కట్ట మంగాసుబ్బారావు అన్నారు.స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంగసుబ్బారావు మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిపనులకు కౌన్సిల్ సభ్యులు సహకరించాలన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎజెండాలోని 31 అంశాలను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా అమోదించినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ విజయసారధి,ఏఈ శ్రీకాంత్,కౌన్సిలర్‌లు,కో అప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ తీరుతో ఉద్యోగులకు ఇబ్బందులు

**రొంపిచర్ల, ఆగస్టు 30 ప్రభాతవార్త :** ప్రభుత్వ తీరుతో ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మండలంలోని అచ్చయ్యపాలెం గ్రామంలో డాక్టర్ అరవింద్‌బాబు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధపు వాగ్ధానాలతో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఉద్యోగులను అణచివేయాలని చూడటం ఏమిటని ప్రశ్నించారు. దీని వలన



**కార్యక్రమంలో డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు**

ఉద్యమం మరింత పెరుగుతుందన్నారు. త్వరలోనే ఉద్యోగులు, ప్రజలు ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. వైకాపా ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమన్నారు. తొలుత గ్రామంలోని ఆలయాల్లో డాక్టర్ అరవింద్‌బాబు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రావు, బాల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నా సేన కోసం నా వంతు కార్యక్రమం

**నరసరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ అధ్యక్షతన మంగళవారం నా సేన కోసం నా వంతు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి నాయకులు గాదె



వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర నాయకులకు, జిల్లా కమిటీ సభ్యులకు, మండల నాయకులకు కార్యక్రమం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మార్కండేయులు, రవికాంత్, జి.వి.ఎస్.ప్రసాద్, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, వంశీ, షేక్.అష్రూఫ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలపై అవాస్తవాల ప్రచారం మానుకోవాలి

**నరసరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** నరసరావుపేటలోని 200 పడకల వైద్యశాలపై అసత్య ప్రచారాలను టిడిపి నాయకులు మానుకోవాలని,వైద్యశాల ప్రారంభించలేదని మాట్లాడటం దారుణమని వైకాపా నాయకులు అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం నాయకులు మాట్లాడారు. అసంపూర్తిగా ఉన్న వైద్యశాలను కరోనా మొదటి వేవ్‌లో లాక్‌డౌన్ ఉన్నా అత్యంత వేగంగా అందుబాటులోకి తీసుకువచ్చి వైద్యసేవలను అందించి ఎందరో ప్రాణాలను కాపాడటం జరిగిందన్నారు. టిడిపి హయాంలో హాస్పటల్ నిర్మాణం పూర్తి కాలేదన్నారు. అసంపూర్తిగానే నిర్మాణాలు ఆగిపోయినట్లు తెలిపారు. పై రెండు అంతస్తులలో గదుల నిర్మాణం, ర్యాంక్ ఏర్పాటు చేయడం, లిఫ్ట్, ప్లంబ్లింగ్, డ్రైయినేజీ లైన్స్, వాటర్ సౌకర్యం విద్యుత్ సరఫరా, కాంపౌండ్ వాల్, గేట్లు, సెప్టిక్ ట్యాంక్ వంటి ఎన్నో సౌకర్యాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, సిఎం జగన్, ఆరోగ్యశాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి రూ.3.50 కోట్లు మంజూరు చేయించి పూర్తి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా రోగులకు అవసరమైన బెడ్లు, కరోనా పేషెంట్లకు అవసరమైన సిస్టమ్స్, వెంటిలేటర్స్, ఆక్సిజన్ ప్లాంట్, ఆక్సిజన్ పైపులైన్స్, ల్యాబ్ పరికరాలు, అత్యవసర సౌకర్యాల కొరకు రూ.3 కోట్ల నిధులను యుద్ధ ప్రాతిపదికన తీసుకువచ్చి 2020 ఆగస్టు 17న హాస్పటల్‌ను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. వంద సిలెండర్ క్యాపాసిటీతో లిక్విడ్, ఆక్సిజన్ ప్లాంట్, విద్యుత్ సమస్యలు లేకుండా రైల్వేశాఖకు వినియోగించే సబ్‌స్టేషన్ నుండి విద్యుత్ సరఫరాను కల్పించారని తెలిపారు. ప్రతి ఒక్క బెడ్‌కు ఆక్సిజన్ కనెక్షన్, అండర్‌గ్రౌండ్ డ్రైయినేజీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫస్ట్ వేవ్‌లో 1068 మంది, రెండవ వేవ్‌లో 2286 మంది కరోనా బాధితులకు వైద్యసేవలను అందించడం జరిగిందన్నారు. రెగ్యూలర్ సేవలకు అవసరమైన మార్పులు, చేర్పులు పూర్తి స్థాయిలో చేస్తున్నారని, సెప్టెంబర్ 10వతేదీ లోపు పూర్తిగా వైద్యసేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ఎమ్మెల్యే గోపిరెడ్డి కృషి చేస్తున్నారని వైకాపా నాయకులు కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# సాదా సీదాగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**క్రోసూరు ఆగస్టు 30 ప్రభాత వార్త :** మండల కేంద్రమైన క్రోసూరులోని మండల పరిషత్ కార్యాలయ సమావేశంలో మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదా సీదాగా



**మాట్లాడుతున్న ఎంపిపి పెరుమాళ్ళపల్లి కోటయ్య**

సాగింది. ఈ సమావేశానికి ఎంపిపి పెరుమాళ్ళపల్లి కోటయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జమీలా గఫూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపిడివో పి. శివరామయ్య మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల భీమా నమోదుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ఏవో పి. వేణుగోపాల్ మాట్లాడుతూ 60 శాతం ఈ క్రాప్ పూర్తి అయ్యిందని తెలిపారు. అదేవిధంగా కౌలు రైతులకు కూడా కౌలు కారులు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ బసవేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యలుంటే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి రాజు కు మద్దతుగా తెదేపా ధర్నా

**గురజాల,ఆగస్టు 30,ప్రభాతవార్త,**పోలీసుల అవలంభించి వైఖరికి మనస్తాం చెంది పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన మహంకాళి రాజు కు మద్దతుగా మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురజాల లో ధర్నా జరిగింది,స్థానిక బ్రహ్మనాయుడు విగ్రహ కూడలిలోటిడిపి



**ధర్నా చేస్తున్న టిడిపి నాయకులు**

నాయకులు,కార్యకర్తలు రోడ్డు పై బైఠాయించి అందోళనకు దిగారు.దీంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహంకాళి రాజుకు పోలీసులు వెంటనే న్యాయం చేయాలని డియాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలోపోటు నాగేశ్వరరావు,అయినాల నాగయ్య,ఆడపా శ్రీనివాసరావు,జమ్మిగుంపుల లక్ష్మీ నారాయణ,మరియదాసు,పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్ ముందే ఆత్మహత్యయత్నం

**గురజాల,ఆగస్టు 30,ప్రభాతవార్త,**పోలీసు తనకు న్యాయం జరగడం లేదని మనస్తాపంతో పోలీసు స్టేషన్ ముందే పురుగు మందుతాగి ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన గురజాలలో సోమవారం చోటు చేసుకుంది.గురజాలకుమహంకాళి రాజు కు మద్యం దుకాణం వద్ద వేరొక వ్యక్తులతో గత కొన్ని రోజుల క్రితం స్వల్ప వివాదం జరిగిరాజు ను తీవ్రం గా కొట్టారు.దీని పై రాజు స్థానిక పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశాడు.పోలీసులు పిర్యాదునుస్వీకరించగా పోగా తరసు రాజును పోలీసు స్టేషన్ కు పిలిపించి మానసికంగా వేదిస్తూన్నారు.దీనికి మనస్తాపం చెందిన రాజు మంగళ వారం పురుగు మందు డబ్బాతో స్టేషన్ వద్ద కు వచ్చి పురుగు మందుతాగి ఆత్మహత్యాయత్నం కు పాల్పడారు.గమనించిన చుట్టూ పక్కల వారు హూటాహూటిన వైద్య చికిత్స కుస్థానిక ఆసుపత్రికి తరలించారు.ప్రాధమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కు గుంటూరు తరలించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# గ్రంథాలయాలకు గాంధీజీ కార్యక్రమం

**నరసరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :**
గ్రంథాలయాలకు గాంధీజీ అనే కార్యక్రమాన్ని స్థానిక టౌన్‌హాల్లో నిర్వహించారు. గాంధీ స్మారకసమితి, ఏపి గ్రంథాలయ సంఘం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న



**రామాంజనేయరెడ్డికి ప్రశంసాపత్రం అందజేస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్, జేసి శ్యామ్‌ప్రసాద్, ఈదర గోపిచంద్ తదితరులు**

కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ స్ఫూర్తితో గ్రంథాలయాలకు గాంధీజీ అనే కార్యక్రమం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. తెలుగుభాష దినోత్సవంలో భాగంగా పాఠశాల, ఇంటర్, డిగ్రీ స్థాయిలలో మహాత్మాగాంధీ, స్వాతంత్ర్య పోరాటం గురించి పుస్తకాలను అందజేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా కార్యక్రమంలో లైబ్రేరియన్ పి.రామాంజనేయరెడ్డి, మహ్మద్ గౌస్, శ్రీనివాసరావులు విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, బహుమతులను అందించారు. పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను జిల్లా కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఈదర గోపిచంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాలుగు వేలకు పైగా మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ

**నరసరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** పట్టణంలోని గడియారస్తంభం సెంటర్‌లో మేళ్ళచెర్వు ట్రస్ట్, లిటిల్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నాలుగు వేలకు పైగా మట్టి వినాయకుని ప్రతిమలను ఉచితంగా ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ హాజరయ్యారు. ఇటువంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడు తమవంతు ప్రోత్సాహం ఉంటుందని కలెక్టర్ శివశంకర్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు మహ్మద్ ఆలీ, రాజీవ్‌గుప్తా, ఆకాష్, పవన్, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు ప్రాంతంలో అతి భారీ విఘ్నేశ్వరుడు

**నరసరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** పల్నాడు ప్రాంతంలో అతి భారీ గణనాధుని విగ్రహాన్ని పట్టణంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వద్ద యంగ్ స్టార్స్ హెల్పింగ్ సర్వీసెస్ ట్రస్ట్ ఏర్పాటు చేసింది. కన్వీనర్ వనమా పవన్‌కుమార్ వివరాలను తెలిపారు. పల్నాడు ప్రాంతంలో 22 అడుగుల పొడవు, 15 అడుగుల వెడల్పుతో లక్ష్మీనారాయణ సహిత విశేష అభయహస్త గణపతి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 1108 ఉండ్రాళ్ళు, అరటి పండ్లు, వెలగ పండ్లు, మొక్కజొన్న కండెలు, సీతాఫలాలు, దానిమ్మ పండ్లు, బత్తాయిలు, లడ్లు, కలువ పూలతో పూజ



జరుగుతుందన్నారు. లక్ష్మీగణపతి హోమం, 365 దీపాలతో మహాదీపోత్సవం జరుగుతుందని కన్వీనర్ వనమా పవన్‌కుమార్ తెలియజేశారు.

# ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు సిద్ధం కావాలి

**నరసరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నాయకులు టీవీలలో కూర్చొని గొప్పలు చెప్పుకోవద్దని, ప్రజా బలం ఎవరికి ఉందో, ప్రజలు ఎవరి వెంట ఉన్నారో ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు సిద్ధంగా ఉండాలని వైకాపా నాయకులు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల



**సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు**

సమావేశంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ సుజాతపాల్, ఎస్.సి.సెల్ జిల్లా కార్యదర్శి కందుల ఎజ్రా, రొంపిచర్ల మండల కన్వీనర్ పచ్చవ రవీంద్ర, యువజన విభాగం అధ్యక్షులు ఎన్.కె.ఆంజనేయులు, నాయకులు రాంబాబు, వెంకటేష్ తదితరులు మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రస్తుతం టిడిపిలో ఉండి విమర్శలు చేస్తున్న వారి కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రాణాలను పనంగా పెట్టి ఆదుకున్నారని గుర్తు చేశారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. ప్రతి వార్డులో సి.సి.రోడ్లు, డ్రైన్లు నిర్మించి చేసిన అభివృద్ధి టిడిపి వారికి కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నరసరావుపేటలో గత టిడిపి పాలనలో ఏం జరిగిందో గుర్తు చేసుకోవాలన్నారు. వై.ఎస్., ఎన్టీఆర్ వంటి వారి పేరు చెప్తే ఎన్నో సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయన్నారు. చంద్రబాబు వంటి వారి పేరు చెప్తే అవినీతి మాత్రమే గుర్తుకు వస్తుందన్నారు. టిడిపి హయాంలో జరిగిన అవినీతి రాష్ట్రంలో ఎక్కడా జరగలేదన్నారు. ఏ నాయకుడు ఎలాంటి వాడో టిడిపి వారికి కూడా తెలుసునన్నారు. ఆ పార్టీలో గోరంగా అవమానాలు పొంది, ఇళ్ళపై దాడులు చేయించుకున్నవారికి గతం గుర్తు లేకపోవడం శోచనీయమని వైకాపా నాయకులు అన్నారు.

# కృష్ణవేణి కళాశాలలో ఘనంగా తెలుగుభాష దినోత్సవ వేడుకలు

**నరసరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** స్థానిక కృష్ణవేణి కళాశాలలో తెలుగుభాష దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వివరాలను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. శ్రీనాథ సాహితీ పరిషత్, కృష్ణవేణి డిగ్రీ కళాశాల సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుభాష ఉద్యమ పితామహుడు జిడుగు రామమూర్తి పంతులను స్మరించుకున్నారు. విద్యార్థులకు తెలుగుభాష గొప్పతనాన్ని వివరించారు. తెలుగుభాష



సాహిత్యంపై పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్వర్ణ రామిరెడ్డి, సి.హెచ్.వెంకట్రావు, బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీలలో ఎన్ఇసి జట్టుకు ప్రథమస్థానం

**నరసరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** పల్నాడు, గుంటూరు జిల్లాల స్థాయిలో వాలీబాల్ పోటీలను మంగళవారం నిర్వహించారు. జాతీయ క్రీడా దినోత్సవ సంబరాల్లో భాగంగా ఈ పోటీలు జరిగాయి. మొత్తం పది వాలీబాల్ జట్లు పాల్గొన్నాయి. ఎన్ఇసి కళాశాల జట్టు మొదటి బహుమతిని అందుకుంది. క్రీడా దినోత్సవ సంబరాల్లో ఎన్ఇసి కళాశాల విద్యార్థులు వివిధ పోటీలలో విజేతలుగా నిలవడం, అత్యధిక పాయింట్లు సాధించడం జరిగిందని కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ చక్రవర్తి, కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్‌లు ఈ సందర్భంగా తెలిపారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పిడిలు నరసింహారెడ్డి, డాక్టర్ జి.పి.రాజు, ఎం.శ్రీనివాసకుమార్, హరికృష్ణప్రసాద్, సురేష్‌కుమార్, ఎల్.కృష్ణారెడ్డి, ఝాన్సీరాణి పాల్గొన్నారు.

# పిడి బాలు నాయక్ కు ఘన సత్కారం

**దుర్గి,ఆగస్టు 30,ప్రభాతవార్త,** డిఆర్‌డిఎ పిడి బాలు నాయక్ ఘన సత్కారం జరిగింది.డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ నూతనబాధ్యతలు చేపట్టిన బాలు నాయక్ ను యంపిపి యేచూరి సునీత శంకర్ ను వైయస్సార్ క్రాంతిపథకం సిబ్బంది పూల మాలలు



దుశ్శాలువలతో సత్కరించారు.బాలు నాయక్ దుర్గి యంపిడిఓగా పని చేస్తూ పదోన్నతి పై డిఆర్‌డిఎ పిడి గా వెళ్లారు.సన్మాన కార్యక్రమంలో తహసీల్దారు రమేష్‌కుమార్,ఏరియా కో ఆర్డినేటర్ శ్రీలక్ష్మి ,ఏపియం జయరాం,వైయస్సార్ క్రాంతి పథకం సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# రికవరీ ని బట్టె రుణాలు మంజూరు..

**దుర్గి,ఆగస్టు 30,ప్రభాతవార్త,**రుణ వసూళ్ళ బట్టె కొత్త రుణాల మంజూరు ఉంటుందని డిఆర్‌డిఏ పిడి బాలునాయక్ అన్నారు.మంగళవారం వైయస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో జరిగిన మాచర్ల క్లస్టర్ పరిధిలో జరిగిన రివ్యూ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.విధి నిర్వహణ లో అలసత్వం వహిస్తేసహించేది లేదన్నారు.రుణ రికవరీ చేయాల్సిన బాధ్యత ఇబ్బందిదే అన్నారు.పియం ఎఫ్‌యంఈపథకం క్రింద 30 శాతం సబ్సిడి పై రుణాలను అందించడం జరుగుతుందన్నారు.పారదర్శకత కోసంకొత్త గా అడిట్ సిఆర్‌పి ల నియామకం జరుగుతుందన్నారు.ఉన్నతి పథకం క్రింద ఎస్సీ,ఎస్‌టిడ్వాక్రా మహిళలకు రూ..500 కోట్లు వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని అ రుణాల వసూళ్ళు ఈఓ లదే బాధ్యత అని త్వరిత గతిన రుణాలను వసూళ్ళు చేసి కొత్త రుణాలను అందించేందుకు బాధ్యతగా విధులు నిర్వహంచాలన్నారు.వైయస్సార్ చేయూత అర్హులైన వారికి అందేవిధంగా అవగహన కల్పించాలన్నారు.రికార్డులను నిర్వహణ పక్కా ఉండాలన్నారు.ప్రభుత్వం అందించే పథకాలపై ప్రజలకు అవగహన కల్పించాలని,సమస్యల ఏమైనా ఉంటే స్థానికంగానే పరిష్కరించి జిల్లా లో జరిగే స్పందన కు రాకుండా చూడాలన్నారు.యంపిపి యేచూరి సునీతశంకర్ మాట్లాడుతూ పేద అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యక్తి పిడి బాలు నాయక్ అని ప్రభుత్వపథకాలు నూటికి నూరు శాతం అందించేందుకు కృషి చేయలన్నారు.ఉద్యోగుల పనితనంలోగతం కన్నా మెరుగు పడాలని మండల అభివృద్ధి కి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో యంపిడిఓ గుప్తాఏరియా కో ఆర్డినేటర్ శ్రీలక్ష్మి,ఏపియంలు జయరాం,చినబాబు,భరత్,ఏజియం చెన్నకేశవులు,డిపియం హనుమ నాయక్,వైయస్సార్ క్రాంతి పథకం సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# మండలంలో భూ రీసర్వే పనుల పరిశీలన

**నూజెండ్ల,ఆగస్టు30,ప్రభాతవార్త:** మండలంలోని టి. అన్నవరం, తెల్లబాడు గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వే పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో జేసీ మాట్లాడారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం



**సర్వే పనులు పరిశీలిస్తున్న జేసీ శ్యాం ప్రసాద్**

అధునాతనమైన రీ సర్వే ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. రీ సర్వే ద్వారా రానున్న రోజుల్లో రైతులకు ఎటువంటి భూ వివాదాలు ఉండవని తెలిపారు. రైతులు సర్వే బృందాలకు సహకరించాలని కోరారు. అనంతరం ముతరాసువారిపాలెం గ్రామం సందర్శించి రైతులకు పొలవెల్లువపై అవగాహన కల్పించారు. అలాగే మండల తహశీల్దార్ కార్యాలయం సందర్శించి రీసర్వేపై అధికారులకు సూచనలు చేశారు. మండలంలోని వి. అప్పాపురం, తిమ్మాపురం అగ్రహారం భూములను సర్వే చేయించాలని మండల వైకాపా నాయకులు నక్కానాగిరెడ్డి ఆధ్వర్యంలో రైతులు జేసీకి వినతిపత్రం అందజేశారు. అగ్రహారం భూములకు హక్కులు లేకపోవడం వల్ల రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని నాగిరెడ్డి జేసీకి వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో శేషిరెడ్డి, తహశీల్దార్ మధుబాబు, జిల్లా సర్వేయర్ వై నాగశేఖర్, డీఐ కృష్ణకుమార్, సర్వేయర్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా అధిక పన్నులతో అడ్డగోలు పాలన చేస్తుంది

## తెదేపా జిల్లా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు

**వినుకొండ,ఆగస్టు30,ప్రభాతవార్త:** ధరలు నియంత్రించి ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం అధిక పన్నులు విధిస్తూ అడ్డగోలు దోపిడికి పాల్పడుతూ దుష్ట పరిపాలన చేస్తుందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఘాటుగా విమర్శించారు. పట్టణ



**మాట్లాడుతున్న జీ.వీ ఆంజనేయులు**

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు ఆధ్వర్యంలో 15,19,20 వార్డుల పరిధిలో బాదుడే-బాదుడు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షులు జీ.వీ వార్డుల్లోని ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జీ.వీ మాట్లాడుతూ మూడేళ్ల వైకాపా పాలనలో సామాన్య ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారన్నారు. ఇంటి పన్ను, కుళాయి పన్ను, చెత్తపన్ను, ఆర్టిసి ఛార్జీలు, నిత్యవసర ధరలు అధికం చేసి ప్రజల నుంచి సొమ్ము దోచుకున్నారని ఆరోపించారు. టీడీపీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడం జరిగిందన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కార్పొరేషన్ రుణాలు అందించి వారి ఆర్థిక బలోపేతానికి చంద్రబాబునాయుడు కృషి చేయడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు టీడీపీ హయాంలో తెచ్చిన నిధులతో అభివృద్ధి పనులు చేయడం మినహా కొత్తగా నిధులు తెచ్చి వినుకొండకు చేసిందేమీ లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు టీడీపీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో పట్టణ, మండల, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**వినుకొండ,ఆగస్టు30,ప్రభాతవార్త:** మండలంలోని శానంపూడి మతుకుమల్లి గ్రామ సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాలను మండల తహశీల్దార్ షేక్ జాన్ సైదులు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. హాజరు రికార్డులు పరిశీలించారు. సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం



జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ఆర్బికేల్లో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహశీల్దార్ వెంట ఆర్ఐ నాసరయ్య, పంచాయితీ కార్యదర్శి ముంద్రు మనోహర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

**బొల్లాపల్లి,ఆగస్టు30,ప్రభాతవార్త:** పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా భావించి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తు నవరత్న పథకాలను ప్రతి గడప గడపకు అందిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని రావులాపురం గ్రామ సచివాలయ పరిధిలోని మన్నెపల్లితండా గ్రామంలో రెండవ



రోజు పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలన, పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. మూడేళ్ళ పాలనలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎటువంటి సిఫార్సులు లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైకాదన్నారు. వైకాపాపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు ఒట్టి బూటకమని ప్రజలే అందుకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్తాంబుల్‌లో కీలక షెడ్యూల్

నటసింహ నందమూరి బాలకృష్ణ,మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని క్రేజీకాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ ఎంటరటైనర్ ఎన్‌బికె 107 షూటింగ్ తిరిగి ప్రారంబమైంది.. తాజాగా ఈసినిమా కీలకమైన షూటింగ్ షెడ్యూల్ కోసం చిత్రయూనిట్ టర్కీలోని ఇస్తాంబుల్ వెళ్లింది.. అక్కడ సినిమాలోని ప్రముఖ తారాగణంతో కీలక భాగాన్ని చిత్రీకరించనున్నారు.. దర్శకుడు గోపీచంద్ మలినేని షూటింగ్ లొకేషన్ నుంచి బాలయ్య, శ్రుతిహాసన్‌తో కలిసి దిగినఫొటోను పోస్ట్‌చేశారు.. ఈసినిమా షూటింగ్ ఎక్స యిట్‌మెంట్ ఈ ముగ్గురిలో కన్పిస్తోంది. టాకీ పార్ట్ కాకుండా యాటన్ ఎపిసోడ్స్ కూడ ఈ షెడ్యూల్‌లో చిత్రీకరించనున్నారు.. మేకర్స



ఇటీవలే బాలకృష్ణ పుట్టినరోజు న రెండు బ్యాక్ టు బ్యాక్ ట్రీట్‌లను అందించారు.. ఫస్ట్ హంట్ వీడియో, ఆపై మాస్ పోస్టర్ విడుదలచేశారు.. ఈ రెండింటికీ అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది.. ఈచిత్రంలో దునియా విజయ్ , వరలక్ష్మీశరత్‌కుమార్, కీలకపాత్రల్లో నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు, నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. స్టార్ రైటర్ సాయి మాధవ్ బుర్రా డైలాగులు అందించారు..

# ధమాకా గ్లింప్స్

మాస్ మహారాజా రవితేజ, త్రినాధరావునక్కిన క్రేజీ కాంబినేషన్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న అన్ లిమిటెడ్ ఎంటర్‌టైనర్ ధమానా.. ఎనర్జీకి మారుపేరైన రవితేజ, కమర్షియల్ సబ్జెక్టులను డీల్ చేయటంలోస్పెషలిస్ట్ అన్పించుకున్న త్రినాధరావునక్కిన కాంబినేషన్‌లో వస్తున్న ఈచిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి..రవితేజ సరసన శ్రీలీల హీరో యిన్‌గా కన్పిస్తోంది.. ఈచిత్రం నుంచి ఇటీవల విడుదలైన మొదటిపాట జింతాక్.. అద్భుతమైన స్పందన వస్తోంది.. తాజాగా ధమాకా చిత్రం యూనిట్ అదిరిపోయే కొత్త అప్‌డేట్ ఇచ్చింది.. ఈచిత్రం గ్లింప్స ను ఆగస్టు 31న విడుదల చేయను న్నారు. సాయంత్రం విడుదలకానుంది.. అనౌన్స మెంట్ పోస్టర్‌కలర్‌ఫుల్‌గా ఉంది..రొమాంటిక్‌గా కన్పిస్తోంది. రవితేజ శ్రీలీలని తన దగ్గరికి తీసుకుని, ఆమె కళ్లలో ప్రేమగా చూస్తుండగా, శ్రీలీల కాస్త టెన్షన్ పడుతూ అయో మయంగా చూడటం ఆకట్టుకుంది.. అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈచిత్రానిన నిర్మాత టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగార్వల్ ఆర్ట్స పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత డబుల్ ఇంపాక్ట్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేస్తున్నారు.. ఈచిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడకథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలుఅందించగా, కార్తీక్‌ఘట్టమనేని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.. భీమ్స సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.



# ఫుల్ ఎంటర్‌టైన్ చేసే కథతో..

రాజధాని ఆర్ట్ మూవీస్ బ్యానర్, జివిఆర్ ఫిల్మ్ మేకర్స పైతేజ్ కూరపాటి సోలో హీరోగా, అఖిల ఆకర్షణ హీరోయిన్‌గా వెంకట్ వందెల దర్శకత్వంలో ముల్లేటి నాగేశ్వరరావు నిర్మాణ సారధ్యంలో ముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ' నావెంట పడుతున్న చిన్నాడెవడమ్మా'.. ఈచిత్రం నుంచి విడుదలైన అన్ని పాటలకు సంగీత ప్రియుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని సెప్టెంబర్ 2న గ్రాండ్‌గా విడుదలచేస్తున్నారు. ఈచిత్రం యూనిట్ ప్రసాద్ ల్యాబ్స లోప్రీరిలీజ్ ఈవెంట్‌ను



నిర్వహించింది..ప్రముఖ దర్శకుడు ఎ.కోదండరామిరెడ్డి, దర్శకులు సాగర్, ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, గణేష్ మాస్టర్, ఎంఆర్‌సి వడ్లపాటి చౌదరి, పద్మిని నాగులపల్లి, సంగీత దర్శకుడు శశిప్రీతీమ్, సహారా గ్రూప్ ఎండి తస్కిన్, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు. ఎ.కోదండ రామిరెడ్డి మాట్లాడుతూ, అందరూ కొత్త వారితో తీసిన ఈసినిమా సాంగ్స్, ట్రైలర్ చాలా బాగున్నాయని అన్నారు. ఈసినిమాటీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు.. నిర్మాత ముల్లేటి కమలాక్షి మాట్లాడుతూ, అందరూ కలిసి సినిమాను చాలా చక్కగా రావటానికి సహకరించారన్నారు..సందీప్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు.. చిత్ర దర్శకుడు వెంకట్‌గారు సెలక్ట్‌చేసుకున్న కథ అందరికీ కనెక్ట్ అవుతుందనానరు.. సెప్టెంబర్ 2న ఈచిత్రాన్నిప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని తెలిపారు. హీరో తేజ్ కూరపాటి మాట్లాడుతూ, ఇపుడు సోలో హీరోగా నటిస్తున్న మొదటి చిత్రమన్నారు. ఇప్పటి వరకు మాకు సపోర్ట్‌చేసిన పెద్దలకు ధన్యవాదాలు అని అన్నారు. 2 నెలల్లో షూటింగ్ కంప్లీట్ అయ్యిందన్నారు. ఈసినిమాను అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ అఖిల, సంగీత దర్శకుడు శశిప్రీతమ్, చిత్ర సంగీత దర్శకుడు సందీప్, పద్మిని నాగులపల్లి తదితరులు మాట్లాడారు

# అంతులేని అభిమానం

లెజెండరీ హీరో బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్‌కు ఉన్నఫాలోయింగ్, అభిమానులసంగతి తెలియంది కాదు. దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. ఇదిలా ఉంటే వాషింగ్టన్ లో ఒక భారతీయ కుటుంబం అమితాబ్ బచ్చన్‌పై ఉన్న అభిమానంతో ఏకంగా వారి ఇంటిముందు అమితాబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహావి ష్కరణను భారీస్థాయిలోనిర్వహించారు.. సుమారు 600 మందిని అతిథులుగా ఆహ్వానించారు .. అంతేకాదు పెద్దఎత్తున వినోద కార్యక్రమాలను కూడ ఏర్పాటు చేసి బిగ్‌బిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.. అమితాబ్ వ్యక్తిగత జీవితం నుంచి తమ కుటుంబం ఎంతో స్ఫూర్తిని పొందామని పేర్కొన్నారు.. ఈ విగ్రహాన్ని రాజస్థాన్‌తో తయారు చేయించి అమెరికాకు తీసుకెళ్లారు. అక్కడ గ్లాస్ బాక్స లోవిగ్రహాన్ని ఏర్పాటు చేసినట్టుగా తెలిపారు. విగ్రహం తయారీకి దాదాపు రూ.60 లక్షలు ఖర్చు చేసినట్టు తెలిసింది.



# 'గుర్తుందా శీతా కాలం'



హీరోసత్యదేవ్ , స్టార్ హీరోయిన్ తమన్నా కలిసి నటించిన చిత్రం 'గుర్తుందా శీతాకాలం'.. రొమాం టిక్ మ్యూజికల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి నాగశేఖర్ దర్శకత్వం వహిస్తు న్నారు.. మేఘా ఆకాష్, కావ్యశెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సి న ఈసినిమా ఆలస్యం అయ్యింది.. కాగా మేకర్స రిలీజ్ డేట్‌ను లాక్ చేశారు. సెప్టెంబర్23న థియేటర్లలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి మేకర్స సన్నాహాలుచేస్తున్నారు.. ఆ మేరకు అధికారిక ప్రకటనచేస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు.. సత్యదేవ్ తమన్నా నడుము మీద చేయి వేసి ప్రేమగా తనకి దగ్గరగా తీసుకోగా, తమన్నా అతని కౌగిలో బందీ అవ్వటానికి రెడీగా ఉన్నట్టు కన్పిస్తోంది. కన్నడలోసూపర్‌హిట్ అయిన లవ్ మాక్ టైర్ అనేసినిమా ఆధారంగా గుర్తుందా శీతాకాలం చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.. సినిమా ప్రమోషన్స కు మంచి స్పందన వచ్చింది. ప్రేక్షకులు, అభిమానుల్లో ఈచిత్రంపైభారీగా అంచనాలు ఏర్పడ్డాయి.




# కిరణ్ కూల్‌గోయింగ్ యాక్టర్

మంచి గుర్తింపు తెచ్చుకున్నసినిమాటోగ్రాఫర్ రాజ్ కె.నల్లి.. తాజా చిత్రం నేను మీకు బాగా కావాల్సి నవాడిని.. కోడి దివ్య ఎంటర్‌టైన్‌మెంట్సపై హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్నారు.. అన్నికార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈచిత్రం త్వరలో విడుదలకాబోతోంది.. ఈసందర్భంగా సినిమాటోగ్రాఫర్ రాజ్‌కె.నల్లి మీడియాతోమాట్లాడారు. చిన్నపుడు సఖి, బొంబాయి సినిమాలను ఇన్స పిరేషన్‌గా తీసుకుని సినిమాటోగ్రాఫర్‌గా అవుదామనుకున్నాను .అలా నేను 2014లో మైండ్‌స్క్రీన్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో సినిమాటోగ్రఫీ పూర్తిచేశాను.. ఆ తర్వాత రారండోయ్‌వేడుక చూద్దాం, అర్జున్ సురవరం, , దేవదాస్, ఉప్పెనసినిమాలకు అసోసియేట్ సినిమాటో గ్రాఫర్‌గా పనిచేశాను.. కిరణ్‌తో నాకిది రెండో సినిమా.. కిరణ్‌ను డిఫరెంట్‌గాచూపించాలని తనకుకొత్తగా చూపించటం జరిగింది.. అయితే కిరణ్ సినిమా సినిమాకు ఇంప్రూవ్ అవ్వటానికి తను చాలా కష్టపడతాడు. కిరణ్ చాలా కూల్ గోయింగ్ యాక్టర్. తనకు లైనప్‌లో 10 సినిమాలు ఉన్నాయి. తనకు ఎంత టెన్షన్ ఉన్నా సీన్ దగ్గరికి వచ్చే సరికి సీన్ ఎమోషన్స, మూడ్ పర్ఫెక్ట్‌గా ఎక్స ప్రెస్ చేశాడు.. చిత్ర దర్శకుడు శ్రీధర్ గాదెతో వర్క్ చేయటం చాలా సంతోషంగా ఉంది.. తను బేసిక్‌గా ఎడిటర్ కాబట్టి ఎడిటర్ పాయింట్ ఆఫ్ వ్యూలో షాట్ మేకింగ్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. నిర్మాత దీప్తిగారు ఎంత ప్రెజర్ స్విచ్యువేషన్‌లో ఉన్నా ఆ టైమ్‌ను చాలా పాజిటివ్‌గా హ్యాండిల్ చేస్తుంది. టెక్నీషియన్స కు ఫుల్ సపోర్ట్ ఇస్తూ వన వర్క్‌ను రాబట్టుకుంటుంది.. సెట్ వర్క్‌గానీ, ప్రీప్రొడక్షన్ వర్క్ ఉన్నా అందరితో పాటు లేట్‌నైట్ వరకు ఉండి ప్రతీసీన్ చెక్ చేసుకుని వెళ్తుంది.. ఒక నిర్మాతగా తనకు ఆ అవసరం లేకపోయినా సినిమాపై తనకున్న ప్యాషన్‌తో సినిమా బాగా రావాలని తపనపడుతుంటారు.. మణిశర్మ పాటలు వింటూ పెరిగిన నేను ఇపుడు తనతో వర్క్‌చేయటం ఒక ఫ్యాన్ తన కలను నిజం చేసుకున్న ఫీల్‌కలుగుతుంది.. ఈ సినిమాలోని పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావటం చాలా సంతోషంగాఉంది. ప్రస్తుతం పంచతంత్ర, సినిమా రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.. అలాగే కృష్ణవంశీ దర్శకత్వంలో వస్తున్న రంగ మార్తండా సినిమా ఒక్క రోజుషూట్ పెండింగ్‌లో ఉంది.. ప్రమోద్ హర్ష దర్శకత్వంలో నివేదా పేతురాజ్ సినిమా చర్చలు నడుస్తున్నాయి





# రెడ్‌కార్పెట్‌పై తండ్రి, కూతురు

సూపర్‌స్టార్ మహేష్‌బాబు .. డాన్స ఇండియా డాన్స షోకు కూతురు సితారతో కలిసి అతిథిగా వెళ్లిన సంగతి విదితమే.. తొలిసారిగా ఒక బుల్లితెర రియాల్టీషోకు మహేష్ హాజరుకావటం ఆసక్తి నెలకొంది.. అభిమానులు జోష్ నింపుతోంది.. ఇప్పటికే ఈకార్యక్రమానికి సంబంధించి ప్రోమో వైరల్ అయ్యిది. మహేష్, సితారను గ్రాండ్‌గా వెల్‌కమ్ చేశారు.. రెడ్‌కార్పెట్‌పై తండ్రి కూతురు నడుచుకుంటూ వచ్చిన తీరుఅభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.. కాగా ఈ షోకు రావటం నిజంగా చాలా ఆనందంగా ఉందని మహేష్ సంతోషం వ్యక్తంచేశారు.

# 'నేను మీకు బాగా కావాల్సినవాడిని'

కిరణ్ అబ్బవరం హీరోగా కోడి రామకృష్ణ కుమార్తె కోడెల దివ్యదీప్తి నిర్మాతగా తన ప్రొడక్షన్ నెం1గా కోడి దివ్యదీప్తి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో చేస్తున్న సినిమా నేను మీకు బాగా కావాల్సి న వాడిని.. ఈసినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.. కిరణ్ అబ్బవరం ఇందులో కొత్తగా కమర్షియల్‌గా కన్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ పాటలకు అద్భుతమైన స్పందన వస్తోంది. ఈచిత్రానికి మణిశర్మ అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు.. తాజాగా ఈసినిమా నుంచి మరో మాస్‌నెంబర్



విడుదల చేశారు.. కాగా నేను అట్టాంటిట్టాంటి దాన్ని కాదు మానో.. అంటూ సాగే ఈ లిరికల్ సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది.. పాటలో కిరణ్ అబ్బవరం మంచి డ్యాన్స తో మెప్పించారు..ఇది ఈ మాస్ నెంబుర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. ఈ ఆడియోను లహరి ద్వారా విడుదలచేశారు. ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నేను మీకు బాగా కావాల్సి న వాడిని సినిమా వస్తోంది. కిరణ్ అబ్బవరం మాస్ లుక్‌లో అందరినీ ఆకట్టుకుంటున్నారు. సినిమాను సెప్టెంబర్ 9న ప్రపంచ వ్యాప్తంగా అత్యంత భారీగా విడుదల చేయనున్నారు.. ఈసినిమాకు సంబంధించిన వివరాలు త్వరలోనేతెలియజేస్తామన్నారు.

# సిరిసిరి మువ్వలోని మెలోడీ

వైష్ణవ్‌తేజ్, కేతికశర్మ జోడీగా నటించిన చిత్రం 'రంగ రంగ వైభవంగా..' సినిమా మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈసినిమా నుంచి మరో సాంగ్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. ఈ పాట విజువల్‌గా కన్నులపండువగా ఉందనే కామెంట్లు వస్తున్నాయి. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈపాట మెలొడీ ట్యూన్‌తోఆకట్టుకుంది.. లిరిక్స , విజువల్స సినిమా ఎలా ఉండ



బోతుందో చెబుతునానయి.. వైష్ణవ్‌తేజ్, కేతిక జంటకు మంచి మార్కులు పడ్డాయి.. అందమైన ఈ జంటను చాలా పద్ధతిగా అందంగా దర్శకుడు చూపించారంటూ అభిప్రాయం వ్యక్తం అవుతోంది.. రంగ రంగ వైభవంగా సినిమాకు అర్జున్‌రెడ్డి చిత్రం సహాయ దర్శకుడు గిరిశాయ దర్శకత్వం వహించారు. ఫ్యామిలీ కమ్ యూత్‌ఫుల్‌స్టోరీతో ఈసినిమాను ఒక పండగ వాతావరణం కన్పించేలా రూపొందించామని దర్శకుడు పలు సార్లు పేర్కొన్నారు.. తప్పకుండా ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకుల మన్ననలు అందుకుంటుందని యూనిట్ చెబుతోంది..

# ఈద్గా మైదానంలో గణేశచతుర్థి వేడుకలకు నో!



బెంగళూరు, ఆగస్టు 30: బెంగళూరులోని ఈద్గా మైదానంలో ఎలాంటి గణేశ చతుర్థి వేడుకలు నిర్వహించకూడదని నిర్ణయించారు. సుప్రీంకోర్టు జారీచేసిన స్టేటస్ ఖో ఉత్తర్వులను అనుసరించి గణేశచతుర్థి లాంటి హిందూ వేడుకలను ఈద్గామైదానంలో నిర్వహించ వద్దని, అలాగే ఎలాంటి పందిళ్లుకూడా వేసేందుకు అనుమతించవద్దని సుప్రీం నిర్దేశించింది. కర్ణాటక వక్ఫ్‌బోర్డు దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఈద్గామైదానం ఇపుడు ఉన్న స్థితినే కొనసాగించాలని ఆదేశించింది. అంతకు ముందు హైకోర్టు ప్రభుత్వం అనుమతించవచ్చని సూచిస్తే వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకువెళ్లింది. గడచిన 200 ఏళ్లుగా ఈద్గామైదానంలో ఇలాంటి మతపరమైన వేడుకలు నిర్వహించలేదని వాదించింది. ముగ్గురన్యాయమూర్తులున్న బెంచ్ ఇప్పటికిప్పుడున్న విధానాన్నే ఈద్గామైదానం అంశంలో అనుసరించాలని ఆదేశించింది. దీన్నిబట్టి ఈద్గామైదానాన్ని ఎలాంటి పండుగలకు వాడవవద్దని సారాంశం. అసలు ఈమైదానం వక్ఫ్‌బోర్డు పరిధిలో ఉందా లేక ప్రభుత్వం పరిధిలో ఉందా అన్న అంశం ప్రస్తుతం హైకోర్టు విచారణలో ఉంది. సుప్రీంకోర్టు విచారణలో వక్ఫ్‌బోర్డు న్యాయవాది దుష్యంత్ దవే మాట్లాడుతూ మతపరమైన మైనార్టీలకు ఇలాంటి వేడుకలు నిర్వహించేందుకు అనుమతించవద్దని, వీటివల్ల మైనార్టీల హక్కులపై దాడిచేసినట్లవుతుందని అన్నారు. ఈ స్థలంలో ఎలాంటి ఏమతపరమైన వేడుకలు నిర్వహించవద్దని కోరారు. బాబ్రీ మసీదుకేసులో యుపి ముఖ్యమంత్రి కూడా హామీ ఇచ్చారని, అక్కడ ఏమిజరిగిందో మీకు తెలిసిందేనని 1992లో మసీదు కూల్చివేతకు పెద్ద యుద్ధమే జరిగిందనిగుర్తుచేసారు. 200 ఏళ్లనుంచి ఈ స్థలాన్ని విద్యార్థులకు చిన్నపిల్లలకు క్రీడా మైదానంగా ఉపయోగపడుతోందని, అన్ని రాబడి వనరులు ప్రభుత్వం పేరిట ఉన్నాయని అన్నారు. ఢిల్లీలో దసరా బొమ్మలను ప్రతిచోటా దగద్ధంచేసారని, హిందూ పండగలు చేయవద్దని ప్రజలు ఎక్కడయినా చెప్పారా, గుజరాత్‌లోని వీధులన్నీ పండుగలకోసం స్తంభించిపోతాయని రెండురోజులపాటు గణేశచతుర్థిని అనుమతిస్తే ఏంజరుగుతుందని బెంచ్ జడ్జిలు ప్రశ్నించారు. బోర్డుతరపున వాదించిన మరో న్యాయవాది కపిల్‌సిబాల్ స్పందిస్తూ ఈ స్థలంపై రెండుమతాలమధ్య వివాదం నడుస్తోందని, వక్ఫ్‌బోర్డుపరిధిలోనిదని, రెవెన్యూ పరిధిలోనిదన్న వాదనలే ఎక్కువ ఉన్నట్లు తెలిపారు. అందువల్లనే ఎలాంటి పండగలకు వినియోగించకుండా ఉత్తర్వులు జారీచేయడమే శ్రేయస్కరమని తెలిపారు. ఇటీవలికాలంలో కర్ణాటకలో మతపరమైన హింస ఎక్కువ చోటుచేసుకుంటున్నది. కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మైను తక్షణమే డిస్మిస్‌చేయాలన్న డిమాండ్‌కూడా పెరుగుతోంది.

# సిబిఐ దాడుల నుంచి క్లీన్‌చిట్ సాధించా

## ఢిల్లీ డిప్యూటి సిఎం మనీష్ సిసోడియా



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ఢిల్లీ డిప్యూటి ముఖ్యమంత్రిమనీష్ సిసోడియాకు సిబిఐ దాడులనుంచి క్లీన్ చిట్ లభించిందని ప్రకటించారు. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించి సిబిఐ అధికారులు జరిపిన సోదాలు, దాడుల్లో ఎలాంటి నిర్దిష్ట లోపభూయిష్టసమాచారం లభించలేదని, తన ఇల్లు, తన బ్యాంకు లాకర్‌ను కూడా తనిఖీచేసారని సిసోడియా తెలిపారు. గజియాబాద్ బ్యాంకులో సిసోడియాకు లాకరు ఉంది. సిబిఐ అధికారులు ఈ లాకరును కూడా తనిఖీచేసారు. లాకరులో 70వేల విలువైన ఆభరణాలు తన పిల్లలు, భార్యకు సంబంధించినవే ఉన్నాయని చెప్పారు. ప్రధాన మంత్రి తన ఇంటిపైద దాడులు చేయించారని, తన లాకరును తనిఖీచేయించారని, కానీ ఏమీ లభించలేదని చెప్పారు. తన కుటుంబం తాను కూడా ప్రధాని ఆదేశించిన ఈ దాడుల్లో క్లీన్‌చిట్ సాధించామని అన్నారు. సిబిఐ అధికారులు దాడులు, సోదాల సమయంలో ఎంతో హుందాగా వ్యవ హరించారని అన్నారు. వారికి ఏమీలేదని తెలిసినా వారికి ప్రధాని మోడి నుంచి వచ్చిన ఒత్తిడివల్లనే సోదాలు, తనిఖీలు చేసారని ప్రధానమంత్రికి కొన్ని నెలలపాటయినా తనను జైలులో ఉంచాలన్న తహతహ మరీపెరిగిపోయిందని ఎద్దేవా చేసారు. తన డిప్యూటి సిఎంపై జరిపిన ఈ దాడులుసోదాలు బిజెపి మురికి రాజకీయాలకు నిదర్శనంగా నిలిచాయన్నారు. మమ్మల్ని ప్రజలకు సేవలు చేసేందుకువీలుగా ఇప్పటికైనా ఈ మురికిరాజకీయాలను వీడాలని ఆయన సూచించారు. రెండువారాలక్రితమే మనీష్ సిసోడియా ఇంటిపైదాడులుచేసారు. తన లాకరులో కూడా ఏమీ లభించలేదని ప్రకటించారు. సిబిఐ తమ బ్యాంకు లాఖరును కూడా తనిఖీ చేసారని, 14 గంటలపాటు తన ఇంటిలో తనిఖీలుచేసారని లాకరులోకానీ ఇంట్లోకానీ ఏమీ లభించలేదని చెప్పారు. తనకుటుంబం, తాను కూడా సిబిఐకి పూర్తిగా సహకరించామని అన్నారు. ఢిల్లీ ప్రభుత్వంలో ఎక్సైజ్ పోర్టుఫోలియోను కూడా సిసోడియా నిర్వహించారు. 15 మందిని నిందితులుగాచేర్చి సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్‌లో సిసోడియా కూడా ఒకరు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి లేకుండానే కొత్త ఎక్సైజ్ పాలసీని అమలుచేసారని అర్హతలేని వెండార్లకు లైసెన్సులు ఇచ్చారని, లంచాలు తీసుకుని ఈ లైసెన్సులు ఇచ్చినట్లు ఫిర్యాదులు వచ్చాయి. గత ఏడాది నవంబరులో ఈ పాలసీ అమలులోకి వచ్చింది. ఆ తర్వాత ఎనిమిదినెలలకు అవినీతి ఆరోపణలపై కొత్తవిధానం అమలును ఉపసంహరించారు. అధికార ఆమ్‌ఆద్మీపార్టీ తమ ప్రభుత్వంపై వచ్చిన అన్ని ఆరోపణలను కొట్టిపారేసింది. పూర్తి పారదర్శకతతో పాలసీని అమలు చేసామని, అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ సవాల్‌ను ఎదుర్కొనేందుకే బిజెపి ఇలా మురికి రాజకీయాలకు పాల్పడుతోందని పార్టీ ఆరోపించింది. గడచిన కొన్ని వారాలుగా బిజెపిపైకి ఆప్ అన్ని విధాలుగా దాడికి దిగుతోంది. బిజెపి తమ ఎమ్మెల్యేలకు సొమ్ములు ఎరవేసి తమవైపునకులాక్కుని ఢిల్లీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలుచేస్తోందని అన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలంతా కూడా పార్టీకి విధేయులేనని సిఎం కేజ్రీవాల్ ప్రకటించారు. ఢిల్లీ అసెంబ్లీలో విశ్వాసపరీక్ష సందర్భంగాకూడా ఇదే వ్యాఖ్యలు చేసారు. అధికారపార్టీ అయిన బిజెపి పన్ను చెల్లించే ప్రజల సొమ్మును ఎమ్మెల్యేల కొనుగోలుకు వినియోగించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోసేందుకు కుట్రలుచేస్తోందని అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆప్ ఆరోపణలపై స్పందిస్తూ తమపై వచ్చిన ఆరోపణలకు వివరణ ఇవ్వడం మాని ప్రజల దృష్టిని మళ్లించేందుకు తప్పుడు ఆరోపణలుచేస్తోందని పేర్కొన్నారు.

# ప్రపంచ దేశాల్లో 60.67 కోట్ల మందికి వైరస్

## 64.90 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, ఆగస్టు 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసుల వ్యాప్తి మానవాళిని భయపెడుతోంది. రోజురోజుకూ లక్షల్లోనే కేసులు పెరుగుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 77,844 మందికి కరోనాసోకి వారిలో 833 మంది చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 60.67 కోట్లమంది కరోనా బాధితులుంటే 64.90 లక్షలమంది చనిపోయారు. మరో 43,299 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.26 కోట్లకుపైగా రికవరీలు కాగా మరో 1.76 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 22.13 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.01 లక్షలమంది మరణించారు. మరో 9262 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 44.91 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.41 కోట్లమందికి కరోనాసోకివారిలో 15.22 లక్షలమంది చనిపోయారు. మరో 9473 మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 10.77 కోట్లకుపైగా నమోదుకాగా మరో 48.20 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.31 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.65 లక్షలమంది చనిపోయారు. మరో 12,864 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 70.14 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.35 కోట్లమందికి కరోనాసోకి 13.25 లక్షలమంది చనిపోయారు. మరో 10,528 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 70.76 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.07 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.21 కోట్లమందికి కరోనాసోకి 19,342 మంది చనిపోయారు. రికవరీలు 1.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.23 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోచేరి వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది.

# ఢిల్లీ మద్యం పాలసీపై కేజ్రీవాల్‌కు అన్నాహజారే ఘాటైన లేఖ



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** అధికార దాహం మత్తులోకి మీరంతా జారుకున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రికి అన్నా హజారే చురకలు వేసారు. ఢిల్లీ మద్యం పాలసీ వివాదంపై ఆయన ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు లేఖరాసారు. లోక్‌పాల్, అవినీతినిరోధకవ్యవస్థలను ఏర్పాటుచేస్తామని ఇచ్చిన హామీలు విస్మరించి ఇపుడు మహిళలకు వ్యతిరేకమైన మద్యం పాలసీని అమలుకు తెచ్చారని విమర్శించారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్టమొదటిసారి మీకు లేఖరాయాల్సి వచ్చిందని ఇటీవలి వార్తల్లో మీ ప్రభుత్వ మద్యం విధానం తనను ఎంతో బాధించిందని అందుకే మీకు లేఖరాయాల్సి వచ్చిందన్నారు. మీకు రాసిన స్వరాజ్ పుస్తకంలో సిద్ధాంతపరమైన ఆలోచనాపరమైన విధానాలు స్పష్టంచేసారని మద్యం విధానాలపై మీ స్వరాజ్‌పుస్తకంలో రాసిన రాతలు గుర్తుతెచ్చుకోవాలనిసూచించారు. ఏదేనిప్రాంతంలోమద్యం షాపును ప్రారంభించాలంటే ఆప్రాంత ప్రజల ఆమోదం తప్పనిసరిగా ఉండాలని చెప్పారని, ఈ ఆలోచనలు, సిద్ధాంతాలన్నింటినీ మీరు ముఖ్యమంత్రి అయ్యాక విస్మరించారన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ మీరు మనీష్ సిసోడియా మరికొందరు స్థాపించారని, ఇపుడు ఆపార్టీకూడా ఇతర రాజకీయ పార్టీలకేమీ భిన్నంగా లేదని పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఉన్న ఎక్సైజ్ తరహా పాలసీవస్తుందని భావించామని, మీరు ఇపుడు అధికారం, సొమ్ములకోసం అధికారం అన్న బాటలో ఉన్నట్లు భావించాల్సి వస్తోందని, ప్రజా ఉద్యమంనుంచి ఉద్భవించిన పార్టీకి ఇలాంటివి వర్తించవని హజారే సూచించారు. ప్రస్తుతం మీరు అమలుచేసినటువంటి తప్పుడు ఎక్సైజ్‌విధానం దేశంలో మరెక్కడా కూడా లేదని, కొందరి ఒత్తిళ్లకు తలొగ్గి ఈ కొత్తపాలసీ తెచ్చారని కనీసం ముందు ప్రజాభిప్రాయ సేకరణ కూడా చేయలేకపోయారని అన్నారు. పటిష్టమైన లోక్‌పాల్, అవినీతి నిరోధక వ్యవస్థలను తీసుకురావడం మాని ప్రజావ్యతిరేక, మహిళా వ్యతిరేక మద్యం పాలసీని తీసుకొచ్చారని ఆయన విమర్శించారు. మద్యంపాలసీతీసుకురావాలంటే తన స్వగ్రామం రాలెగాంవ్‌సిద్దికి, మహారాష్ట్రలే స్ఫూర్తిదాయకమని సూచించారు. ఢిల్లీలో ప్రతి సందుగొందుల్లోను మద్యం షాపులున్నాయని, ప్రజా ఉద్యమంనుంచి వచ్చిన పార్టీ ప్రభుత్వంలో ఇది మంచి విధానం కాదన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 7,591, మృతులు 45

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,44,15,723

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7,591కేసులు నమోదయ్యాయి. 45మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,15,723కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,02,993మంది కోలుకోగా 84,931 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,799కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.62 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,96,484కి చేరగా, 79,36,576మంది వరకు కోలుకున్నారు. 1,48,229మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,52,218కి చేరింది.

## జయలలిత మృతిపై విచారణకు ప్రభుత్వం నిర్ణయం

**చెన్నై, ఆగస్టు 30:** జయలలిత మృతికేసుకు సంబంధించి శశికళ సహా పలువురిని విచారించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. జయమృతిపై విచారణజరిపిన జస్టిస్ ఆర్ముగస్వామి కమిషన్ ఇటీవల సిఎం స్టాలిన్‌కు నివేదిక అందించింది. జయలలిత నెచ్చెలి శశికళ, శివకుమార్, అప్పటి ఆరోగ్యమంత్రి విజయభాస్కర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామమోహన్‌రావు తదితరలను ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని కమిషన్ సిఫారసుచేసింది. ఈ నేపథ్యంలో విచారణపై నిర్ణయం తీసుకునేందుకు సిఎం స్టాలిన్ నేతృత్వంలో మంత్రివర్గం సమావేశం అయింది. కమిషన్ సిఫారసులపై ముందు న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతనే ముందుకువెళ్లాలని మంత్రివర్గం నిర్ణయించింది.

# బాగ్దాద్‌లో ఘర్షణలు సదర్ మద్దతుదారులపై కాల్పులు

## 15 మంది మృతి, 250 మందికిపైగా గాయాలు



బాగ్దాద్, ఆగస్టు 30: ఇరాక్ రాజధాని బాగ్దాద్ రణరంగాన్ని తలపిస్తోంది. తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు షియాముస్లిం మతపెద్ద ముఖ్తదా సదర్ ప్రకటించగానే ఆయన మద్దతుదారులు పెద్దఎత్తన నిరసనలకు దిగారు. అత్యంత పటిష్ట భద్రత ఉండే గ్రీన్ జోన్‌ను ముట్టడించారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రీన్ జోన్‌లో కొందరు బాంబులతో విరుచుకుపడ్డారు. తుపాకీ కాల్పుల మోత మోగించారు. ఈ ఘటనలో 15 మంది సదర్ మద్దతుదారులు ప్రాణాలు కోల్పోయారు. మరో 250మంది గాయపడ్డారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు భద్రతా సిబ్బంది వారిపై కాల్పులు జరిపిందని వార్తలు వచ్చాయి. అయితే ప్రత్యక్ష సాక్షులు మాత్రం సదర్ మద్దతుదారులకు, ప్రో-ఇరాక్ కో ఆర్డినేషన్ ఫ్రేమ్ వర్క్ అనుకూల వ్యక్తులకు మధ్య ఘర్షణలు చెలరేగాయని పేర్కొన్నారు. కో-ఆర్డినేషన్ ఫ్రేంవర్క్ సానుభూతిపరులు సదర్ మద్దతుదారులపై కాల్పులు జరిపారని చెప్పారు. ఈ క్రమంలోనే సదర్ సపోర్టర్లు పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని వివరించారు. మరోవైపు కో-ఆర్డినేషన్ ఫ్రేమ్‌వర్క్ ఈ దాడిని ఖండించింది. సదర్ మద్దతుదారులు సంయమనం పాటించి చర్చలకు రావాలని సూచించింది. ఉద్రిక్తతల నేపథ్యంలో నిరసనకారులపై భద్రత దళాలు గానీ, పోలీసులు గానీ కాల్పులు జరపకుండా తాత్కాలిక ప్రధాని ముస్తఫా అల్ ఖదేమీ నిషేధం విధించారు. అందరూ శాంతియుతంగా వ్యవహరించాలని సూచించారు. బాగ్దాద్‌లో పరిణామాలపై ఐక్యరాజ్యసమితి స్పందించింది. ఉద్రిక్తతలు అత్యంత ప్రమాదకరమని పేర్కొంది. పరిస్థితులు చేయి దాటిపోకుండా, హింసాత్మక ఘటనలకు తావేలేకుండా ఉండాలని సూచించింది. అగ్రరాజ్యం అమెరికా కూడా బాగ్దాద్‌లో పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాక్‌లో ఎన్నికలు జరిగి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఏర్పాటుకాక రాజకీయ సంక్షోభం తలెత్తింది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఈ పరిస్థితి వచ్చింది. అయితే ప్రో-ఇరాక్ కో-ఆర్డినేషన్ ఫ్రేమ్ వర్క్ అన్ని పార్టీలతో కలిసి తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ముస్తఫా అల్ ఖదేమీని తాత్కాలిక ప్రధానిగా ఎన్నుకుంది. దీన్ని ముఖ్తదా సదర్ మద్దతుదారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇదివరకే పలుమార్లు గ్రీన్ జోన్‌ను ముట్టడించారు. అక్టోబర్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సదర్ పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించినా మెజార్టీ సీట్లు సాధించలేకపోయింది. ప్రభుత్వ ఏర్పాటుపై ఆయన విపక్షాలతో చర్చలు జరిపినా ప్రయోజనం లేకపోయింది.

# ఆజాద్‌కు మద్దతుగా క్యూకట్టిన జమ్ముకాశ్మీర్ నేతలు



**శ్రీనగర్, ఆగస్టు 30:** కాంగ్రెస్ పార్టీ విధానాలతో విభేదిస్తూ రాజీనామా చేసి వెళ్లిపోయిన జమ్ముకశ్మీర్ నేత గులాం నబీ ఆజాద్ కొత్త పార్టీ స్థాపించే ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారు. కొత్తగా ప్రాంతీయ పార్టీ స్థాపించేందుకు సిద్ధమవుతున్న ఆజాద్‌కు బిజెపి మద్దతిస్తోంది. స్థానికంగా ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపిని కాదని ఆజాద్ పార్టీని గెలిపించేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను గమనించిన కాంగ్రెస్ నేతలు ఆ పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. వీరంతా ఆజాద్ కొత్త పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే గులాం నబీ ఆజాద్ రాజీనామాతో కాంగ్రెస్ తీవ్ర ఆందోళనకు గురవుతున్న తరుణంలో 51 మంది నేతలు రాజీనామా చేసి ఆజాద్ కొత్త పార్టీలో చేసేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పరిస్థితి మరింత దిగజారేలా కనిపిస్తోంది. ఆజాద్ రాజీనామా చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు 64 మంది నేతలు పార్టీని వీడారు. స్థానిక నాయకులలో గులాం నబీ ఆజాద్‌కు మద్దతుగా మంగళవారం పార్టీకి రాజీనామా చేసిన వారిలో జమ్మూకశ్మీర్ మాజీ ఉప ముఖ్యమంత్రి తారా చంద్ కూడా ఉన్నారు. ఆయన కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీని కలిసి రాజీనామా లేఖను సమర్పించారు. తారా చంద్, మాజీ మంత్రులు అబ్దుల్ మజిద్ వానీ, మనోహర్ లాల్ శర్మ ఘరు రామ్, మాజీ ఎమ్మెల్యే జల్వాన్ సింగ్‌లతో సహా పలువురు పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో సహా రాజీనామా చేస్తున్నట్లు విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఆజాద్‌కు మద్దతుగా కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీని కలిసి రాజీనామా లేఖను సమర్పించామని బల్వాన్ సింగ్ తెలిపారు. జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి 73 యేళ్ల ఆజాద్, కాంగ్రెస్‌తో తన ఐదు దశాబ్దాల అనుబంధాన్ని శుక్రవారం ముగించారు. దీంతో నేతలు కూడా ఆయన వెంటే సాగుతున్నారు.

# ఆర్థికవేత్త అభిజిత్ సేన్ మృతి



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ప్రముఖ ఆర్థిక వేత్త అభిజిత్ సేన్ కన్నుమూశారు. ఆయన వయసు 72 సంవత్సరాలు. గుండెపోటుతో అభిజిత్ సేన్ మరణించినట్లు ఆయన సోదరుడు ప్రణబ్ సేన్ వెల్లడించారు. సోమవారం రాత్రి 11 గంటలు దాటిన తర్వాత అభిజిత్‌కు గుండె పోటు వచ్చింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ను ఆస్పత్రికి తర లించారు. అయితే ఆస్పత్రికి చేరుకొనేలోగానే అభిజిత్ ప్రాణాలు కోల్పోయారు. ఆర్థికవేత్తగా ప్రణాళికా సంఘం సభ్యుడుగా అభిజిత్ సేన్ వ్యవహరించారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థపై అభిజిత్‌కు మంచి పట్టు ఉంది. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రం ప్రొఫెసర్‌గా పనిచేశారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో 2004-2014 మధ్య కాలంలో ప్రణాళికా సంఘం సభ్యుడిగా అభిజిత్ సేన్ ఉన్నారు. వ్యవసాయ ధరల కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలో ప్రధానంగా వ్యవసాయరంగంపైన పెట్టుబడులు, సంస్కరణల దిశగా అనేక సూచనలు చేశారు. ధరల స్థిరీకరణపైన ప్రభుత్వ నిర్ణయంలో కీలకంగా పనిచేశారు. నాలుగు దశాబ్దాల కెరీర్‌లో అభిజిత్ సేన్ దేశ రాజధాని ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్రాన్ని బోధించారు. కమిషన్ ఆఫ్ అగ్రికల్చర్ కాస్ట్ అండ్ ప్రైస్ ఛైర్మన్‌తో పాటు పలు పదవుల్లోనూ పనిచేశారు.

# ఎస్‌యువి అదుపుతప్పి లోయలోపడి 8 మంది మృతి



**శ్రీనగర్, అక్టోబరు 30:** జమ్ముకాశ్మీర్‌లోని కిష్వారా జిల్లాలో మంగళవారం సాయంత్రం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ఓ ఎస్‌యువీ కారు అదుపు తప్పి భారీ లోయలోకి దూసుకు వెళ్లింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది ప్రయాణీకులు మృతిచెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. ఎస్‌యువి కారు చింగమ్ ప్రాంతం నుంచి ఛత్రూకు వెళుతోంది. మంగళవారం మధ్యాహ్నం 3.15 గంటలప్రాంతంలో బొండా గ్రామానికి సమీపంలో ప్రమాదానికి గురైనట్లు వెల్లడించారు. సహాయక చర్యలు కొన సాగుతున్నాయని, ఐదుగురు ప్రయాణీకులు అక్కడికక్కడే మృతిచెందా మరో ముగ్గురు ఆసుపత్రికి తరలించే క్రమంలో చనిపోయినట్లు చెప్పారు. మరో ముగ్గురుని ఆసుపత్రికి తరలించామని ప్రస్తుతం వారిపరిస్థితి విషమంగా ఉందన్నారు. మరోవైపు కారు లోయలోపడి ఎనిమిది మంది మృతిచెందిన సంఘటనపై కేంద్రమంత్రి జితేంద్రసింగ్ దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. అన్నివిధాల అవసరమైన సాయం అందిస్తామని చెప్పారు.

# అంబులెన్స్ తలుపులు తెరుచుకోక ప్రమాద బాధితుడి మృతి



**తిరువనంతపురం, ఆగస్టు 30:** ప్రమాదానికి గురయిన బాధితుడిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించి వార్డులోకి చేరుద్దామంటే అంబులెన్స్ తలుపులు తెరుచుకోక పోవడం వల్ల జరిగిన జాప్యానికి బాధితుడు మృతిచెందాడు. సంఘటన వివరాలు చూస్తే అందరికీ ఎంతో బాధకలిగించింది. కేరళలోని ఫెరోక్‌కు చెందిన 66 ఏళ్ల కోయమోన్ అనే వ్యక్తికి బైక్ యాక్సిడెంట్ అయింది. ఆ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వెనువెంటనే అంబులెన్స్ వచ్చి నిర్ణీత సమయానికి ప్రభుత్వ మెడికల్‌కళాశాలకు తీసుకువచ్చింది ఐతే క్షతగాత్రుడిని చికిత్సవార్డుకి తరలిద్దాం అనుకుంటే అంబులెన్స్ డోర్‌లు ఎంతకీ ఓపెన్‌కాలేదు. సిబ్బంది మొత్తం ప్రయత్నించినా అర్ధగంట తర్వాతకూడా తలుపులు తెరుచుకోలేదు. చివరకు సిబ్బంది తలుపుల అద్దాలు పగలగొట్టి లోపలినుంచి తలుపులు తెరిచారు. ఈ ఆలస్యం కారణంగా సదరు క్షతగాత్రుడు మృతిచెందాడు. అయితే అంబులెన్స్ డోర్‌లు తెరుచుకోకపోవడమే ఆవ్యక్తి మరణానికి కారణమైంది. ఈ సంఘటనపై ఆరోగ్యమంత్రి వీణాజార్జి విచారణకు ఆదేశించారు.

# జార్ఖండ్‌లో రిసార్టు రాజకీయాలు షురూ

## రెండు బస్సుల్లో ఎయిర్‌పోర్టుకు అధికారపక్ష ఎమ్మెల్యేలు

## రాయ్‌పూర్ మేఫెయిర్ రిసార్టులో బస ఏర్పాట్లు

**రాంచి, ఆగస్టు 30:** జార్ఖండ్ అధికార కూటమి ఎమ్మెల్యేలు మొత్తం ఛత్తీస్‌ఘర్ రాజధాని రాయ్‌పూర్‌కు బస్సుల్లో తరలి వెళ్లారు. బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్




రాజీనామాకు డిమాండ్‌చేయడం, మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలని పట్టుబడుతుండటంతో ఏనిమిషంలో అయినా అధికార కూటమి ఎమ్మెల్యేలకు ప్రలోభాలు ఎరవేసి ప్రభుత్వం కూలగొట్టే అవకాశం ఉండటంతో ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలోకి తరలించారు. ఈ సంక్షోభాన్ని బిజెపి కచ్చితంగా ఒక కలిసొచ్చిన అవకాశంగా వినియోగించుకుంటుందని జార్ఖండ్‌ముక్తిమోర్చా అంచనావేసింది. అందుకే మొత్తం ఎమ్మెల్యేలంతా సిఎం సోరెన్ నివాసం నుంచి రెండు బస్సుల్లో రాంచి ఎయిర్‌పోర్టుకు తరలివెళ్లారు. అక్కడినుంచి ఒక ప్రత్యేక విమానం సద్ధంచేసారు. సోరెన్ స్వయంగా అక్కడే ఉండి ఎమ్మెల్యేలను పంపించేందుకు నిర్ణయించారు. రాయ్‌పూర్‌లోని మేపెయిర్ రిసార్టులో ఈ ఎమ్మెల్యేలకు బస ఏర్పాట్లు జరిగాయి. శనివారంనుంచే ఎమ్మెల్యేలను సమిష్టిగా ఏకం చేసి వారందరినీ అధికార కూటమి భద్రంగాచూసుకుంటున్నది. తొలిసారి 43 మంది ఎమ్మెల్యేలు కుంతికి బ్యాగేజితో సహా వెళ్లారు. ఆ తర్వాత వారుమళ్లి తిరిగి వచ్చేసారు. ఎన్నికల సంఘం నిబంధనలను అతిక్రమించి సోరెన్ తనకు తానే ఒక గనిని తనపేరిట ఉన్న కంపెనీకి లీజును పొడిగించుకున్నట్లు తేలింది. అంతేకాకుండా తనభార్యపేరిట ఉన్న సంస్థకే కాకుండా తన బంధువులు, సన్నిహితులకు ఉన్న లీజులను కూడా పొడిగించి స్వలాభాపేక్షతో వ్యవహరించి నందున ఆయన సిఎంపదవిలో కొనసాగేందుకు అర్హతలేదని బిజెపి ఫిర్యాదులు చేసింది. ఎన్నికల సంఘం ఈ ఫిర్యా దులపై అనేక పర్యాయాలు విచారణలుజరిపి గవర్నర్‌కు తన అభిప్రాయాన్ని సీల్డ్‌కవర్‌లో తెలిపింది.

# మణిపూర్‌లో ఎన్‌డిఎ నుంచి వైదొలుగుతున్న జెడియు!



**ఇంఫాల్, ఆగస్టు 30:** దేశంలోని ఎక్కువ రాష్ట్రాల్లో రాజకీయ సంక్షోభాలు తలెత్తి ప్రధాన పార్టీల పొత్తులు మారిపోయి ప్రభుత్వాలే తల్లకిందులవుతున్నాయి. తాజాగా బీహార్‌లోను బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎకూటమికి జెడియు గుడ్‌బై చెప్పింది. ఆశ్చర్యకరమైనరీతిలో మణిపూర్‌మాత్రం బిజెపి సర్కారుకు మద్దతు కొనసాగిస్తోంది. మణిపూర్‌లో ఇపుడు తాజాగా ఎన్‌డిఎనుంచి బైటకు రానున్నట్లు ప్రకటించింది. ఆరాష్ట్రానికి చెందిన జెడియు యూనిట్ వెల్లడించింది. బిజెపి ప్రభుత్వానికి మద్దతుసైతం ఉపసంహరించుకోబోతున్నట్లు ప్రకటించింది. జెడియు మణిపూర్‌యూనిట్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కెఎస్‌హెచ్ బీరేన్‌సింగ్ వెల్లడించారు. మద్దతు ఉపసంహరించే ప్రయత్నాల్లో ఉన్నాం. కానీ కొన్ని విధానాలు పూర్తికావాల్సి ఉంటుందని బీరేన్ చెప్పారు .సెప్టెంబరు 3, నాలుగు తేదీలమధ్య పాట్నాలోజరిగే ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఈమేరకు అగ్రనేతలతో సమావేశం అయి స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని, ఈభేటీకి మణిపూర్ జెడియు ఎమ్మెల్యేలుసైతం హాజరవుతారని సమావేశం అనంతరం అధికారికంగా ఒక ప్రకటనచేస్తామని తెలిపారు. మణిపూర్‌లోఎన్ బీరేన్‌సింగ్ ఆధ్వర్యంలోని బిజెపి కూటమికి మాత్రం మద్దతు కొనసాగుతోంది. వాస్తవానికి ఆగస్టు 10వ తేదీనే మణిపూర్ జెడియు యూనిట్ తెగతెంపులపై అధికారిక ప్రకటనచేయాలి. అయితే పార్టీ కేంద్ర కమిటీనుంచి క్లియరెన్స్ రాకపోవడంతో జాప్యం జరిగింది. మణిపూర్ అసెంబ్లీలో 60స్థానాలుంటే బిజెపి ప్రభుత్వం 55 మంది ఎమ్మెల్యేలతోకూటమి ప్రభుత్వం నడుపుతోంది. బిజెపి ఎమ్మెల్యేలు 32 మంది కాగా ఏడుగురు ఎన్‌పిపికి చెందినవారు. ఆరుగురు జెడియు ఎమ్మెల్యేలున్నారు.

# శాస్త్రోక్తంగా వరాహ జయంతి



**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఆది వరాహక్షేత్రం తిరుమలలో కొలువైన వరాహస్వామి జయంతిని శాస్త్రోక్తంగా అర్చకులు మంగళవారం నిర్వహించారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం కళశస్థాపన, కలశపూజ, పుణ్యాహవచనం చేశారు. అనంతరం పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్ళు, వివిధ రకాల పండ్లతో తయారుచేసిన పంచామృతంతో వేదోక్తంగా మూలవర్లకు ఏకాంతంగా అభిషేకం జరిగింది. కలియుగ వైకుంఠంగా విరాజిల్లుతున్న తిరుమలలో ఆగమశాస్త్రం ప్రకారం ప్రతి సంవత్సరం శ్రీవరాహస్వామి జయంతిని టిటిడి ఘనంగా జరుపుకుంటుంది. స్థలమహత్యం ప్రకారం తిరుమలలో తోలిపూజ, తొలి నివేదన వరాహస్వామివారికే చేస్తారు. భక్తులు కూడా ముందుగా శ్రీవరాహస్వామివారినే దర్శించుకోవడం ఆచారంగా వస్తోంది. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు పాల్గొన్నారు.

# వెంకన్న సేవకు దేశవాళీ ఆవుపాలు, నెయ్యి
## గోఆధారిత వ్యవసాయం ప్రోత్సాహంతో రుచికర నైవేద్యం

**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి నిత్యకైంకర్యాలతోబాటు శుక్రవారం నిర్వహించే





అభిషేకసేవకు స్వచ్ఛమైన పవిత్రమైన దేశవాళీ గోవు పాలను తిరుమల తిరుపతి దేవస్థానం సొంతంగా సేకరించి వినియోగిస్తోంది. గోఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా టిటిడి అడుగులేస్తూ కార్యాచరణ సిద్దంచేయడంతోబాటు, ప్రతిరోజూ గోవిందునికి సమర్పించే నైవేద్య ప్రసాదాలు, నవనీతం,అన్నప్రసాదాలు తదితరాల తయారీని కూడా ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటల ఉత్పత్తులనే వాడుతున్నారు. తిరుమల,తిరుపతిలోని టిటిడి గోశాలల్లో పూర్తిగా దేశవాళి గోవులను 130వరకు ఉత్తర భారతదేశం నుంచి కాంక్రీజ్, సాహివాల్, గిర్‌జాతులకు చెందిన 65వరకు ఆవులు తీసుకువచ్చి వాటిద్వారా రోజువారీగా సేకరించే 4వేల లీటర్లపాలు ద్వారా నవనీతం, పెరుగు తయారుచేసి ,వాటినుంచి నెయ్యిని తయారుచేస్తున్నారు. ఇందుకోసం తిరుపతిలోని గోశాలలో ప్రత్యేకంగా నెయ్యిప్లాంట్‌ను కూడా 25కోట్ల రూపాయలతో ఏర్పాటుచేస్తోంది. 2021 మేనెల నుంచి కొండలరాయుడికి పూర్తిగా గో ఆధారిత పంటల నైవేద్యాన్ని నివేదిస్తున్నారు. ఇంకా పూర్తిగా తిరుమల ఆలయంలో నైవేద్యాలను కూడా దేశవాళి గోవుల నుంచి సేకరించిన నెయ్యిని వినియోగించే దిశగా టిటిడి సిద్దమైంది. తిరుమలలో ప్రతిరోజూ దేశవాళీ గోవుల నుంచి 4వేల లీటర్లు పాలు సేకరిస్తే 60కిలోల నెయ్యి తయారుచేయవచ్చని అంచనావేస్తున్నారు.నెయ్యిని స్వామివారి అన్నప్రసాదాలు, లడ్డూల తయారీకి వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించారు. శ్రీవేంకటేశ్వరస్వామి భక్తజనవల్లభుడుగా ఖ్యాతిచెంది, ముప్పూటలా రుచిగా,శుచిగా స్వచ్ఛమైన ఆవునెయ్యితో తయారుచేసే రకరకాల పిండివంటలు స్వామివారికి అర్చకులు భక్తితో నివేదిస్తుంటారు. ఆలయంలో సుప్రభాత సేవ నుంచి ఏకాంత సేవవరకు రోజువారీగా ఆయా సమయాల్లో నివేదించే అనేక రకాల అన్నప్రసాదాలు, పిండివంటలు పాలు, వెన్న మొదలుకుని నెయ్యిపొంగలి, చక్కెరపొంగలి, పులిహోర,బెల్లపు దోసలు, దోసలు , ఇంకా వారాంతపుసేవల్లో రోజుకో రకం పిండి వంటకాలు తయారీచేసి స్వామివారికి నేవిదిస్తారు. ఇలా ఇప్పటివరకు అన్ని రకాల ప్రసాదాల తయారీకి వినియోగించే కిలోల కొద్దీ నెయ్యిని టిటిడి సొంతంగా సిద్దంచేసుకొంటోంది.



# బొడ్లంకలో 421 కిలోలు గంజాయితో ఒకరిని అరెస్టు చేసిన పోలీసులు

**రాజవొమ్మంగి, అగష్టు 30, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ మారేడుమిల్లి మండలం బొడ్లంక గ్రామ సమీప కాలువ వద్ద మంగళవారం 421 కిలోలు గంజాయితో ఒక వ్యక్తిని అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారని రంపచోడవరం ఎస్ఇబి సిఐ ఆనంద్ తెలిపారు. గంజాయితో పట్టుబడిన ఒరిస్సా ప్రాంతవాసి కిలో సురేంద్రను మెజిస్ట్రేట్ తీర్పు తదుపరి రాజమండ్రి కేంద్ర కారాగారానికి తరలించామని సిఐ అన్నారు. సిఐ ఆనంద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బొడ్లంక కాల్వ ప్రక్కన అటవీప్రాంతంలో స్వాదీనం చేసుకున్న గంజాయి విలువ రూ.8.42 లక్షలు అని వెల్లడించారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడన్నారు. ఒరిస్సా నుండి ఈగంజాయిని తీసుకుని వచ్చినట్లు గుర్తించామన్నారు. ఈఏడాది జనవరి నుండి అగష్టు 30 తేదీ వరకూ 1,400 కిలోలు గంజాయి, ఒక మోటార్‌బైక్, నలుగురు వ్యక్తులను అరెస్టు చేసామన్నారు. నలుగురులో ఒక్క వ్యక్తి డొంకరాయి వాసి కాగా, ముగ్గురు ఒరిస్సా ప్రాంతానికి చెందిన వారని సిఐ ఆనంద్ అన్నారు. ఈకార్యక్రమంలో రంపచోడవరం ఎస్ఐ ఫణీంద్రకుమార్, కానిస్టేబుల్‌లు రాజ్‌కుమార్, దుర్గారావు పాల్గొన్నారు.

# ఛలో విజయవాడ కార్యక్రమం వాయిదా సిపిఎస్ ఉద్యోగుల సంఘం

విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలో సీపీఎస్ ఉద్యోగులు తలపెట్టిన" ఛలో విజయవాడ" కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఆ సంఘం నాయకులు వెల్లడించారు.అయితే సెప్టెంబరు1 ఎక్కడిక్కడ నిరసనలు ఆందోళనలు కొనసాగుతాయని సీపీఎస్ ఉద్యోగుల సంఘం తెలిపింది.సెప్టెంబరు1 తలపెట్టిన ఛలో విజయవాడను సెప్టెంబరు11న నిర్వహించామని సంఘం వివరించింది. ప్రభుత్వం తమ ఆందోళన పిలుపు నేపథ్యంలో తీవ్ర ఆంక్షలను అమలు చేస్తోందన్నారు.ఎక్కడిక్కడ సీపీఎస్ ఉద్యోగులను బైండోవరు చేయడం.నాయకులకు నోటీసులు ఇవ్వడం,గృహనిర్భంధానికి సిద్దం కావడం దారుణమని వ్యాఖ్యానించింది.దీని వలన ఉద్యోగులను భయపెట్టాలని ప్రభుత్వం ఆలోచన చేసిందని పేర్కొంది.అంతేకాకుండా అనేక అవాంతరాలు సృష్టించే ప్రయత్నం చేసిందని విమర్శించింది.అంతే కాకుండా సెప్టెంబరు1న విజయవాడకు వచ్చే ఉద్యోగులు,ఉపాధ్యాయులకు ఆహరం దొర్కకుండా చేసిందన్నారు.ఆ రోజున ఉద్యోగులకు ఎక్కడా ఆహరం దొరక్కుండా టిఫిన్ సెంటర్లు, భోజన హోటళ్ళను కుడా మూసి వేయాలని పోలీసులు అనాధికారికంగా ఆదేశాలు ఇచ్చారన్నారు.ఈ అననుకూల సమ యంలో ఆందోళనను వాయిదా వేసామని వివరిం చింది. సెప్టెంబరు11న కచ్చితంగా ఎవ్వరెన్ని ఇబ్బందులు పెట్టినా ఛలో విజయవాడ కార్యక్రమం జరుగుతుందని తెలిపింది.

# పవిత్రపుష్కరిణికి పుణ్యతీర్థం
## పుణ్యస్నానాలకు భక్తులకు అనుమతి

**తిరుమల, ఆగస్టు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలం కొండల్లో సప్తగిరుల్లో వెలసిన తిరుమల పుణ్యక్షేత్రంలో ప్రతి రాయి,చెట్టు, నీరు పవిత్రంగానే భావిస్తారు. అలాంటిది ఎన్నో పుణ్యతీర్థాలు కలిసే ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రపుష్కరిణిని మరమ్మతులు పూర్తిచేసి ఎన్నోవేలపుణ్యతీర్థాల జలంతో నింపారు. ప్రతి ఏడాది గోవిందుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పుష్కరిణిని మూసివేసి నీటిని తోడేస్తారు. పుష్కరిణిని శుద్ధి చేయడంతోబాటు పైపులైన్ల మరమ్మతులు, అడుగు భాగంలో ఏడుబావులు శుద్ధి వంటి పనులను టిటిడి ఇంజనీరింగ్, అటవీశాఖలు చేపడతాయి. రానున్న సెప్టెంబర్ 27వతేదీ నుంచి మొదలుకానున్న వడ్డీకాసులవాని బ్రహ్మోత్సవాలకు ఆగస్టు 1వతేదీ నుంచి పుష్కరిణిని మూసివేసిన విషయం విదితమే. మరమ్మతులు చేసి పూరిస్థాయిలో పుష్కరిణిని తీర్చిదిద్దారు. దీంతో మంగళవారం ఉదయం మళ్ళీ యధావిధిగా పుష్కరిణికి పవిత్రజలాలతో నింపారు. బ్రహ్మోత్సవాలకు పవిత్ర పుష్కరిణి సిద్దమైంది. సెప్టెంబర్ 1వతేదీ గురువారం నుంచి తిరుమలలో భక్తుల పుణ్యస్నానాలకు పవిత్ర పుష్కరిణిని అందుబాటులోకి తీసుకురానున్నారు. అంతేగాక ఈ పుష్కరిణిలో ప్రతిరోజూ సాయంత్రం ఏడుకొండల్లో మలయప్పస్వామికి నిర్వహించే సహస్రదీపాలంకారసేవ అనంతరం స్వామివారు ఉభయ నాంచారులతో ఆలయమాఢవీధుల్లో ఊరేగింపుగా ప్రదక్షణగా వచ్చి పుష్కరిణి హారతితో ఉత్సవమూర్తులు ఆలయానికి చేరుకుంటారు. బ్రహ్మోత్సవాల సమయంలో చివరగా చక్రస్నాన మహోత్సవం ఈ పవిత్ర పుష్కరిణిలోనే జరుపుతారు. ఏడాదిలో మూడునాలుగుసార్లు చక్రస్నాన మహోత్సవం పవిత్రమైన పుష్కరిణిలో జరిపించి నీటిని మరింత పవిత్రంచేయడం పరిపాటి. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రతిరోజూ పుష్కరిణి నీటిని క్లోరినేషన్‌తో శుద్ధిచేస్తారు. ప్రతిరోజూ తెల్లవారు జామున భక్తులు అంగప్రదక్షణకు వెళ్ళే వాళ్ళు ఈ పవిత్రనీటిలో పుణ్యస్నానాలాచరించి శుద్ధిగా, మడిగా ఆలయంలోనికి చేరుకుంటారు.

# కుప్పంలో చిరుతపులి కలకలం
## బంధించేందుకు అటవీ అధికారుల యత్నాలు
## తప్పించుకున్న చిరుత.. జనంలో ఆందోళన!!

**కుప్పంరూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా కుప్పం పట్టణంలో మంగళవారం చిరుతపులి సంచారం కలకలం రేకెత్తించింది. స్థానిక పాతపేటలో ఉన్న శ్రీ సోమేశ్వరాలయంలో ఉదయం పూజలు నిర్వహించేందుకు అని అర్చకులు సేతురామన్ ఆలయ ద్వారాలు తెరవగా గుడి ఆవరణలో చిరుతపులి కన్పించినట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో భయాందోళనకు గురై తాను ఆలయంకు తాళాలు వేసుకుని వచ్చేసినట్లు పేర్కొన్నారు.అయితే స్థానికులైన వేణు, జగన్నాథం, మురళిలు సైతం తాము చిరుత పులిని చూశామని పేర్కొన్నారు. విషయంను స్థానికులు, అటవీ అధికారులకు తెలపగా అటవీ అధికారులు సంఘటనా స్థలికి చేరుకున్నారు. చిరుతపులి సంచరించిన పాదముద్రలను పరిశీలించారు. అనంతరం చిరుతపులిని బంధించేందుకు ప్రయత్నాలు చేపట్టారు. పేలుళ్ల ధాటికి చిరుతపులి బయటకు వస్తుందని భావించి బాంబులు పేల్చారు. ఓ బాత్రూము గదిలో దాక్కుని ఉంటుందన్న అనుమానంతో అక్కడ కూడా తనిఖీలు చేయగా చిరుతజాడ కన్పించలేదు. కాగా మధ్యాహ్నం దాకా చిరుత కన్పించకపోవడంతో పారిపోయిందని అటవీ అధికారులు భావించారు. సమీపంలోనే చెట్ల పొదలు ఉండడంతో అక్కడినుంచి పారిపోయి ఉంటుందని భావిస్తున్నారు. అయితే సాయంత్రం సైతం మరోసారి చిరుతను కనుగొనేందుకు అటవీ అధికారులు చర్యలు చేపట్టారు. అయితే కుప్పంలో చిరుత సంచారం విషయం దావానలంలా వ్యాపించడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఏ క్షణాన ఏమూలనుంచి వచ్చి దాడులకు దిగుతుందోనని జనం ఆందోళన చెందుతున్నారు.

# అంతర్జాతీయ క్రీడాకారులను అభినందించిన సిఎం జగన్

**విజయవాడ.ఆగస్టు30,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్‌ను ఏపీకి చెందిన అంతర్జాతీయ ఫెన్సింగ్ క్రీడాకారిణి మురికినాటి బేబిరెడ్డి,పారా ఏషియన్ ట్రాక్ సైక్లింగ్ ఛాంపియన్ షేక్ అర్షద్, కోచ్ ఆదిత్య మెహతా ఫౌండేషన్ ఫౌండర్ ఆదిత్య మెహతా కలిసారు.వీరిలో ఫెన్సింగ్ క్రీడాకారిణి బేబిరెడ్డి స్వస్థలం అన్నమయ్య జిల్లా చెన్నముక్కపల్లె,పారా ఏషియన్ ట్రాక్ సైక్లింగ్ చాంపియన్ షేక్ అర్షత స్వస్థలం నంద్యాల. ఈ సందర్భంగా అంతర్జాతీయ వేదికలపై తెలుగువారి ఖ్యాతిని నిలబెడుతున్న క్రీడా కారులను సీఎం వైఎస్ జగన్ ప్రత్యేకంగా అభినందించారు.జాతీయ, అంతర్జాతీయ క్రీడలలో పతకాలు సాధించిన క్రీడాకారులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని క్రీడలకు మరింతగా ప్రాధాన్యత ఇస్తుందని సీఎం జగన్ వివరించారు.క్రీడాకారులకు తమ ప్రతిభకు ప్రతిఫలితంగా లభించిన పతకాలను సీఎం జగన్‌కు చూపించారు. వారిని జగన్‌ను అభినందించారు.



అంతర్జాతీయ ఫెన్సింగ్ క్రీడాకారిణి మురికినాటి బేబిరెడ్డిని అభినందిస్తున్న సీఎం జగన్

# సమాజంలో చదువును మించిన ఆస్తిలేదు
## ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే ఉదయభాను



**జగ్గయ్యపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త :** ప్రస్తుత సమకాలీన సమాజంలో చదువును మించిన ఆస్తిలేదని, చదువే ప్రతి విద్యార్థి భవితను నిర్దేశిస్తుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామంలో మనబడి నాడు-నేడు ఫేజ్-2 కింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంజూరైన రూ.84 లక్షలతో చేపట్టిన ఏడు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను మంగళవారం ఉదయభాను ప్రారంభించారు. అలాగే మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో రూ.5 లక్షల నిధులతో అంగన్‌వాడీ పాఠశాల పనులను కూడా ప్రారంభించారు. బాలలపై వేధింపులు అరికట్టాలనే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల్లో చదువుకునే బాలల కోసం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు కనీస మౌళిక సదుపాయాలులే ఇబ్బందులు పడ్డారని, తగినన్ని తరగతి గదుల్లేక చెట్ల కింద వరండాల్లో కూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఈదుస్థితిని తొలగించేందుకు సిఎం నాడు-నేడు పనులు చేపట్టి పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. పక్క రాష్ట్రాల వారు సైతం మెచ్చుకునే విధంగా మనబడి నాడు-నేడు పనులతో పాఠశాలల రూపురేఖలు మారిపోయాయన్నారు. విద్యార్థులున్నత చదువులు అభ్యశించి మంచి భవిష్యత్తుతో వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు బత్తుల రామారావు, చేని కుమారి, మోరె వినోద్, దర్శినాల కమలేష్‌రాజు, చలమల శ్రీను, కాకనబోయిన చైతన్య, సిహెచ్ శ్రీనివాస్, హెచ్ఎం మణిమాల వెంకటరమణ, కొత్ర సామ్రాజ్యలక్ష్మి ~~, పేరెంట్స్ కమిటి చైర్మన్ షేక్ నాగుల్‌మీరా, తూమాటి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న ఏడుకొండలు
## ఆలయం ముందు ప్రహరీ ఉద్యానవనాలు మార్పు
## నాలుగుమాడవీధుల్లో గ్యాలరీలు, ఇనుప బారీకేడ్లు ఏర్పాటు





**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** మరో మూడువారాల్లో కలియుగవైకుంఠం ఏడుకొండల్లో మొదలుకానున్న దేవదేవుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తిరుమల సిద్ధమవుతోంది. రెండేళ్లతరువాత ఈ ఏడాది వెంకన్న బ్రహ్మోత్సవాలు భక్తుల మధ్య జరిపించడం, వాహనసేవలు మాఢవీధుల్లో ఊరేగించనుండటంతో అశేష సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున టిటిడి అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రతి ఏడాది తొమ్మిదిరోజులు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు నిజంగా ఏడుకొండలను కలియుగవైకుంఠంగా తీర్చిదిద్దడం పరిపాటి. ఈ ఏడాది కూడా సెప్టెంబర్‌మాసంలో 27వతేదీ నుంచి మొదలుకానున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు ప్రాధాన్యతకల్పించే దిశగా ఆలయమాఢవీధుల్లో గ్యాలరీలు సిద్ధం చేస్తున్నారు. ఆలయం ముందు తూర్పుమాఢవీధిలో ప్రస్తుతం టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది గ్యాలరీలు, క్యూలైన్లు పటిష్టంగా ఏర్పాటుచేస్తున్నారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా వాహనసేవలు వీక్షించేలా గ్యాలరీలు విశాలంగా ఇనుపపైపులతో నిర్మిస్తున్నారు.సెప్టెంబర్ 27నుంచి మొదలయ్యే సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో 26న అంకురార్పణ, 27న ధ్వజారోహణం, సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పట్టువస్త్రాలు సమర్పించడం ,తొలిరోజురాత్రి పెద్దశేషవాహనసేవ, అక్టోబర్ 1న గరుడసేవ, 2న స్వర్ణరథం, 4న రథోత్సవం, 5వతేదీ ఉదయం చక్రస్నానం ప్రధాన ఘట్టాలు. ఈ ఉత్సవాల వీక్షణకు లక్షలాదిమంది భక్తులు వస్తుండటంతో అందుకు తగ్గట్లు తిరుమలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దే పనులు చురుగ్గా సాగుతున్నాయి. తాజాగా మంగళవారం ఉదయం తిరుమలలోని పిఎసి 4లో ఉన్న కమాండ్ కంట్రోల్ కేంద్రంలో తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, విజిఓ బాలిరెడ్డి, సిఐలు జగన్మోహన్‌రెడ్డి ,చంద్రశేఖర్‌తో కలసి భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై సమీక్షించారు. బ్రహ్మోత్సవాల్లో మరింత అప్రమత్తంగా వుంటూ భక్తుల భద్రత ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.దొంగతనాలు జరగకుండా కొండంతా నిఘా వుంచాలని, కదలికలు గమనించాలని, ఘాట్‌రోడ్లపై నిరంతరం తనిఖీలు ఉండాలన్నారు. అంతేగాక ఆలయం ముందు ప్రహరీ ఉద్యానవనాలను కూడా కొత్తరకం పుష్పాలతో, అందమైన మొక్కలతో ఏర్పాట్లుచేస్తున్నారు. తిరుమలలో జరగనున్న స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు మాస్క్‌తప్పని సరిగా ధరించాలని టిటిడి ఇప్పటికే ప్రకటించింది. ఈ ఏడాది భక్తు లరద్దీకి తగ్గట్లు తిరుపతి అలిపిరిలోనూ తాత్కాలిక వసతిని టిటిడి సిద్దంచేస్తోంది. ఈ పనులన్నీ పదిరోజుల్లో పూర్తిచేయాలని అధికారుల ఆదేశం.



# సంచార జాతుల పిల్లలను గురుకుల పాఠశాలల్లో చేర్చుకోండి

- నూతన విద్యాపాలసీపై సలహాలు, సూచనలు అందించండి
- కేంద్ర సంచార, అర్ధసంచార సంఘాల అభివృద్ధి, సంక్షేమ బోర్డు సభ్యులు తుర్క నరసింహా

**అనంతపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త బ్యూరో** జిల్లాలోని సంచార జాతుల పిల్లలను గురుకుల పాఠశాలల్లో చేర్చుకోవాలని కేంద్ర సంచార, అర్ధసంచార సంఘాల అభివృద్ధి, సంక్షేమ బోర్డు సభ్యులు తుర్క నరసింహా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స హాల్‌లో బిసి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, పోలీస్, విద్యా, వైద్య శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంచార జాతుల వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలనీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వారికి ఆవాస్ యోజన పథకం కింద గృహాలను కేటాయించాలన్నారు. జిల్లాలో మండలాల వారీగా నివశిస్తున్న సంచార జాతుల వారి వివరాలతోపాటు ఎస్సీ, ఎస్టీ కులాల వారీగా నివశిస్తున్న జనాభా వివరాలను కూడా అందించాలన్నారు. గురుకుల పాఠశాల్లో సంచార జాతుల వారి పిల్లలను చేర్చుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రవేశ పెట్టిన నూతన విద్యా పాలసీని అవగతం చేసుకుని అందులో ఏమైనా లోపాలు ఉన్నాయా, లేవా, ఆ పాలసీని మరింత మెరుగ్గా తీసుకొచ్చేందుకు అవసరమయ్యే సవరణలు, సూచనలు తెలిజేయాలన్నారు. అందుకు సంబంధించి 10 లేదా 15 మందితో ఒక కమిటీ వేసి నెలలోపు నివేదికను తమకు అందించాల్సిందిగా డిఈఓను కోరారు. విద్యాశాఖ ద్వారా పిల్లలకు అందిస్తున్న బోధన గురించి ఆంగ్ల, తెలుగు గణితం, సామాన్య,సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులతో సుదీర్ఘంగా చర్చించారు. పిల్లలకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. అప్పుడే ప్రతి విద్యార్థి ఆ సబ్జెక్టులపై పట్టు సాధించడానికి వీలుంటుందన్నారు. జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు సంబంధించి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అందులోభాగంగా అమ్మఒడి, జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన, విద్యా కానుక లాంటి పథకాలు ద్వారా ప్రతి ఒక్కరూ చదువుకునేలా చర్యలు తీసుకుంటోందన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని అర్హులైన వారందరికీ వర్తింప చేస్తున్నామని అలాగే గృహ నిర్మాణాలలో సైతం పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఇళ్ల పట్టాలు, ఇల్లు మంజూరు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సందీప్‌కృపాకర్, జిల్లా వెనుకబడిన తరగతుల, గిరిన తరగతుల సంక్షేమ అధికారులు కుష్బూ కొఠారి, అన్నాదొరై, బిసి ఎస్సీ, కార్పోరేషన్‌ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు నాగముని, ప్రభాకర్, డీఈఓ శామ్యూల్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈశ్వరయ్య, వివిధ సంచార జాతుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తి వేయాలి ఎపిటిఎఫ్ నేతలు

**అనంతపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి జోనల్‌కార్యాలయంలో ఎపిటిఎఫ్ ముఖ్య కార్యకర్తలు మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలోరాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఎపిటిఎఫ్ పూర్వ అధ్యక్షులు రఘురామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1,94,000 మందికి సంబంధించిసిపిఎస్ విధానాన్ని గత ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే ఒక వారంలో సిపిఎస్ రద్దు చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయించుకోవడానికి సిపిఎస్ సంఘాలు ఉద్యమ కార్యచరణకు పిలుపునిస్తే, ఆ కార్యచరణకు ఎపిటిఎఫ్ మద్దతు నివ్వడం జరిగింది. పెన్షన్ బిక్షకాదు హక్కు అని హక్కులకై ఉద్యమిస్తే అరెస్టులు, కేసులా ఇచ్చిన హామీని నెరవేర్చమని నిలదీస్తేనిర్భందాలా..? స్వాతంత్ర్యము వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ సమస్యల సాధనకై నిరసన తెలుపుకునే హక్కు ఈ ప్రజాస్వామ్య దేశంలో లేదా..? అని ప్రశ్నించారు. సిపిఎస్ సంఘాలు ఇచ్చిన సెపెట ంబర్ 1 ఉద్యమాన్ని నిలవరించుటకై గత వారం రోజుల నుంచి వికలాంగులు, మహిళలు, అంధులు అని కూడాచూడకుండామొదటి దశలో నోటీసులు ఇవ్వడం జరిగింది. రెండో దశలో ఎపిటిఎఫ్ మండల కార్యకర్తలు మొదలుకుని రాష్ట్ర అధ్యక్షులు సివి మంజులపై కూడా బైండోవర్ కేసులు పెట్టడం జరిగింది. ఇది ఒకవైపు అయితే అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఎపిటిఎఫ్ తాడిపత్రిపట్టణ ప్రధాన కార్యదర్శి కె.విజయ్‌కుమార్, పెద్దపప్పూరు ఎపిటిఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శి సి.విక్టర్, పుట్లూరు మండలం ఎపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి అమీర్‌బాషా, యాడికి మండల సిపిఎస్ ఉద్యోగి సి.మనోహర్ తాడిపత్రిరూరల్ ఎపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జి.అంకాల్ యాదవ్‌లను ఐపిసి 143 452, 342, 429, 120, 511 సెక్షన్ల కిందకేసు నమోదు చేసి 29న సాయంత్రం 4 గంటలకు అరెస్టు చేసి రాత్రి 2 గంటల వరకు తమ వద్దే ఉంచుకుని తిరిగి 30న ఉదయం 8 గంటలకు పిలిపించుకుని సాయంత్రం 4 గంటలకు బెయిల్‌పై విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లా జోనల్ బాధ్యులు డి.డేనియల్, రాందాస్‌రెడ్డిలు మాట్లాడుతూ.. 75 ఏళ్ల చరిత్రలో ఉపాధ్యాయ సంఘాలు చేసిన ఉద్యమాలలో ప్రభుత్వం ఆస్తులు కానీ, వ్యక్తుల ఆస్తులు కానీ ధ్వంసం అయిన చరిత్ర లేదు. శాంతియుతంగా ఉద్యమాలు చేసి సాధించి పెట్టిన ఫలితాలనే ఈరోజు రాష్ట్రంలోని 4 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయులు అనుభవిస్తున్నారన్నారు.

# ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అమలు నిలుపుదల చేయాలని ఉన్నత విద్యామండలికి వినతి

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఇంనీరింగ్ కౌన్సెలింగ్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మండిపడింది. ప్రస్తుతం ఉన్న సీట్లలోనే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని.. ఇది సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలును నిలుపుదల చేయాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.



## మహిళా కాంగ్రెస్ నేతల ధర్నా.. అరెస్టులు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు వికటించి నలుగురు మరణించడాన్ని నిరసిస్తూ ధర్నా చేపట్టిన మహిళా కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని సాయంత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు వారికి మద్దతు తెలిపారు. ఇంబ్రహింపట్నంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు వికటించి నలుగురు మరణించడాన్ని నిరసిస్తూ, ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ మహిళా కంగ్రెస్ ఆధ్వర్యంలో కోఠిలోని ఆరోగ్య సంచాలకుల కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వరలక్ష్మి, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టగా మాజీ మంత్రి పుష్పలీల, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సెక్రటరీ అమృతం లతాగౌడ్ అనిత్ గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టడంతోపాటు గేటు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారిని పోలీసులు అరెస్టుచేసి సుల్తాన్ బజార్‌కు పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## 786 ప్రైవేటు జూ. కాలేజీలకు గుర్తింపు

### సెప్టెంబర్ 15 వరకు మొదటి సంవత్సరం అడ్మిషన్లు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 786 ప్రైవేటు జూనియర్ కాలేజీలకు మాత్రమే గుర్తింపును ఇచ్చినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్ తెలిపారు. మరో 584 కాలేజీల గుర్తింపు ప్రస్తుతానికి పెండింగ్‌లో ఉందన్నారు. మంగళవారం ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని 1582 ప్రైవేటు జూనియర్ కాలేజీలు 2022-23 విద్యాసంవత్సరంలో ఇంటర్ బోర్డు అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్నాయని తెలిపారు. వాటిలో ఇప్పటి వరకు 786 కాలేజీలకు గుర్తింపు ఇచ్చామన్నారు. 457 కాలేజీలు మిక్స్‌డ్ ఆక్యూపెన్సీ లో ఉండగా.. ప్రభుత్వ అనుమతికి పంపామన్నారు. సెప్టెంబర్ 15 వరకు మొదటి సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించనున్నట్టు చెప్పారు. ఈ ఏడాది ఇప్పటి వరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 70,259 మంది చేరినట్టు చెప్పారు. గత ఏడాది 2021-22 విద్యా సంవత్సరంలో 1,10,00 మంది చేరగా చివరికి 84,000 మంది స్థిరంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో 2478 మంది రెగ్యులర్ కాంట్రాక్ట్ లెక్చరర్ల వివరాలను ప్రభుత్వానికి సమర్పించినట్టు తెలిపారు. 584 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు ఇతర రాష్ట్రాలకు చెందిన యూనివర్సిటీలకు చెందిన సర్టిఫికెట్లను సమర్పించారని తెలిపారు.

## ఎంసెట్ కౌన్సెలింగ్‌లో మార్పులు

### రీషెడ్యూల్‌ను ప్రకటించిన అడ్మిషన్ల కన్వీనర్ నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఎంసెట్-2022 కౌన్సెలింగ్‌లో స్వల్ప మార్పులు చేశారు. విద్యార్థులు ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి సెప్టెంబర్ 1 వరకు అవకాశం కల్పించినట్టు ఎంసెట్-2022 అడ్మిషన్ల కన్వీనర్, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. కౌన్సెలింగ్ సంబంధించిన రీషెడ్యూల్‌ను నవీన్ మిట్టల్ మంగళవారం ప్రకటించారు. మంగళవారం ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను ఇంటర్ బోర్డు ప్రకటించిన నేపథ్యంలో ఎంసెట్ కౌన్సెలింగ్‌లో మార్పులు చేశారు. అందులో భాగంగా సెప్టెంబర్ 1 వరకు పేమెంట్ చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 2 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు అవకాశమిచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి సెప్టెంబర్ 3 వరకు అవకాశం కల్పించారు. సోమవారంతో స్లాట్‌బుక్ చేసుకోవడానికి గడువు ముగిసే నాటికి 74,773 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 62,383 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయింది. 31,639 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు.

## మునుగోడులో టిఆర్ఎస్, బిజెపి కొత్త డ్రామాలు

### అక్కడ నేతల కొనుగోలు ప్రక్రియ జరుగుతోంది: రేవంత్‌రెడ్డి

### మునుగోడు అభ్యర్థిని ఎఐసిసి నిర్ణయిస్తుంది: ఉత్తమ్

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ప్రజాసమస్యలపై చర్చ జరగ కుండా ప్రజలను టిఆర్ఎస్, బిజెపి తప్పుదోవ పట్టిస్తున్నాయని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మండల ఇంచార్జ్‌లతో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఏఐసిసి ఇంచార్జ్ కార్యదర్శి బోసురాజులు జూమ్ యాప్‌తో సమావేశం నిర్వహించారు. అనంతరం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎఐసిసి కార్యదర్శి బోసురాజు, మాజీ మంత్రి ఆర్.దామోదరరెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్‌యావ్, నేతలు రోహిన్‌రెడ్డి, అనిల్‌యాదవ్‌లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉపెన్నికపై ప్రజల దగ్గరికి వెళ్లాలల్సిన కార్యాచరణపై మండల ఇంచార్జ్‌లతో జూమ్ సమావేశం నిర్వహించారు. 1వ తేది నుంచి క్షేత్రస్థాయిలో వెళ్లాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఉప ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలు చర్చ జరగకుండా బిజెపి, టిఆర్ఎస్‌లు నాటకాలు ఆడుతున్నాయన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగం లా అండ్ ఆర్డర్ అంశంపై చర్చలేకుండా చేస్తున్నారన్నారు. గులాంనబీ ఆజాద్, కపిల్ సిబాల్, ఆనంద్ శర్మ తీర్పుపై చర్చ జరిగిందన్నారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవాల్సింది పోయి ఆరోపణలు చేసి వెళ్తున్నారన్నారు. మునుగోడు నేతలను కొనుగోలు చేయాలని చూస్తున్నారన్నారు.

ఒక్కోక్క నాయకుడిని రూ.40 నుంచి రూ.50లక్షలు ఇచ్చి నాయకులను కొంటున్నారన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అభివృద్ధిపై మాట్లాడటం లేదన్నారు. ఎస్ఎల్‌బిసి, దిండి ప్రాజెక్టు, పాలమూరు ఎత్తిపోతల పథకానికి బిజెపి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకపోవడం వల్ల నల్గొండ జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. భూ నిర్వాసితులకు నష్టపరిమారం ఇవ్వడం లేదన్నారు. 1వ తేది నుంచి మండల ఇంచార్జ్‌లు గ్రామగ్రామన ఇంటికి వెళ్తారన్నారు. సోమవారం పెద్దపల్లి ప్రారంభోత్సవానికి కాంగ్రెస్‌పార్టీకి చెందిన శ్రీధర్‌బాబు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌ను గృహ నిర్బంధం చేశారన్నారు. శ్రీధర్‌బాబును గృహ నిర్బంధం చేసిన అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. తెలంగాణలో కూడా మత విద్వేషాలు రెచ్చగొట్టాలని బిజెపి నేతలు భావిస్తున్నారన్నారు. తెలంగాణ మోడల్ అని కెసిఆర్, తెలంగాణ ఆక్రమించుకోవడానికి గుజరాత్ మోడల్ అంటూ బయలరు దేరారన్నారు. గులాం నబీ ఆజాద్ నరేంద్రమోడికి గులాంగా మారరన్నారు. రాజ్యసభ రెన్యువల్ కాలేదన్న చిన్న కారణంతో పార్టీ నాయకత్వాన్ని దూషించడం దేశ ప్రజల క్షమించరన్నారు. కశ్మీర్ కోసం కొట్లాడతా అంటే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు ఇచ్చిందన్నారు. ఆజాద్ వ్యవహారశైలి తెలంగాణ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కెసిఆర్ పర్యటనను ఎవరు సీరియస్‌గా తీసుకుంటున్నారన్నారు. కెసిఆర్ ఏ పని చేసిన పిచ్చివాడి చర్యగానే చూస్తామన్నారు. మీటర్లపై పార్లమెంటులో బిల్లు పెట్టినప్పుడు టిఆర్ఎస్ ఎంపిలు హాజరు కాలేదన్నారు. బిజెపితో ఒప్పందంలో భాగంగానే అలా చేశారన్నారు. ప్రధాన ప్రతిపక్ష బిజెపికి వచ్చి కాంగ్రెస్ ముక్త్ భారత్ చేయాలని బిజెపి ప్లాన్ చేస్తుందని, అది ప్రశాంత్ కిషోర్ ఇచ్చిన ఆలోచన అన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రభుత్వం సర్వదా అండదండలు

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని ప్రభుత్వ పథకాలను ఓర్వలేక వాటిని ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్ను తుందని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకున్న నేపథ్యంలో మంగళవారం బోయిన్‌పల్లి మల్లారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం, టిఆర్ఎస్ కార్మిక విభాగంల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందనసభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలును గ్రామాల్లో, పట్టణాల్లో విజయవంతం చేసేలా కృషి చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఎదుర్కొం టున్న సమస్యలు తమ దృష్టికి తెచ్చినట్లైతే వాటిని తక్షణమే పరిష్కరిస్తామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లను కాపాడుకునే బాధ్యత తమపై ఉంటుందన్నారు. కార్మిక మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ పేద కార్మికులకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఎల్లప్పుడు అండగా ఉంటున్నారన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లను తిరిగి విధుల్లోకి తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం ప్రతినిధులు రాంబాబు యాదవ్, రూప్ సింగ్, మారయ్య, మేకల రవి, సిద్ధిరాజు, దయామణి తదితరులు పాల్గొన్నారు.



పట్టణ ఉపాధి పథకం ఫీల్డ్ అస్టెంట్‌లలో సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## నిమజ్జన కొలనుల వద్ద జలమండలి వాటర్ క్యాంపులు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** నగరంలో వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు తాగునీటిని అందించేందుకు జలమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు జలమండలి ఎండి దానకిషోర్ పేర్కొన్నారు. మంగళవారం ఖైరతాబాద్ జలమండలి ప్రధాన కార్యాలయంలో అధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ నగర వ్యాప్తంగా నిమజ్జనాల కోసం ఏర్పాటు చేసిన 74 బేబి పాండ్స్ (నీటి కొలనులు) వద్ద జలమండలి ఆధ్వర్యంలో వాటర్ క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. ఈ సారి మాత్రం3.5.7.9 రోజులలో మాత్రం వాటర్ క్యాంపులను నిర్వహించనున్నట్లు చెప్పారు. వాటర్ క్యాంపుల్లో నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు కూఏటి బృందాలు పరీక్షిం చాలని సూచించారు. వినాయక మండపాల వద్ద సైతం ఎలాంటి సివరేజి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రారంభించిన ముందస్తు నిర్వహణ చర్యలు దాదాపుగా పూర్తికావోచ్చాయని అన్నారు. అధికారులు వారి పరిధుల్లోని ప్రధాన మండపాలను, వాటి పరిసరాలను స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. కచ్చితంగా అన్ని మ్యాన్‌హోళ్లకు మూతలు ఉండాలని, లోతైన మ్యాన్‌హోళ్లకు సేఫ్టీ గ్రిల్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. అవసరమైన చోట వేగంగా మరమత్తులను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్ ప్రవీణ్‌కుమార్, ఓఅండ్ఎం డైరెక్టర్ అజ్మీరాకృష్ణ, సిజిఎం, జిఎంలు పాల్గొన్నారు.

## నూతన పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలి

### ఆలిండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఆర్గనైజేషన్స్




సమావేశంలో మాట్లాడుతున్న గద్దర్, రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌రాజ్ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** దేశరాజధాని ఢిల్లీలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పార్లమెంట్ హౌజ్‌గా పేరు పెట్టాలని ఆలిండియా కాన్ఫడరేషన్ ఆఫ్ ఎస్సీ,ఎస్టీ ఆర్గనైజేషన్ డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర అధ్యక్షులు మహేష్‌రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ప్రజా గాయకుడు గద్దర్, మాజీ ఎంపి వి.హనుమంతరావు, ఎంఐఎం ఎమ్మెల్సీ జాఫ్రీద్, కాంగ్రెస్ నేత మల్లురవి అంబేడ్కరిస్ట్ జె.బిరాజు, ఆల్‌ఇండియా ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అధ్యక్షులు పి.వి రమణ, లంబాడీ ఐక్య వేదిక అధ్యక్షులు రాజ్‌కుమార్ జాదవ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బిసిలంతా ఏకమైన పార్లమెంట్‌కు అబేడ్కర్ పేరు పెట్టేవిధంగా పోరాటం చేయాలన్నారు. అంబేడ్కర్ పేరు పెట్టాలని సాగుతన్న ఈ పోరాటం పొలిటికల్ ఎజెండాగా మారాలన్నారు. అందుకు పార్లమెంట్‌లోని ఆచరణాత్మక నాయకత్వం ముందుకు వచ్చేవిధంగా ప్రణాళికలు రూపొం దించాలన్నారు. అలాగే ఈ డిమాండ్‌ను దేశవ్యాప్తంగా బలోపేతం చేయడానికి హైదరా బాద్ నుంచి ఢిల్లీకి లాంగ్ మార్చ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఎస్సీ, ఎస్టీ, బిసి సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేరాల పెరుగుదలపై మీడియా వార్తలకు డిజిపి స్పష్టత

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో అనేక అంశాలలో నేరాలు పెరిగినట్లు జాతీయ నేర రికార్డుల బ్యూరో వెల్లడించినట్లు మీడియాలో వచ్చిన వార్తలు వాస్తవికతను ప్రతిబించే విధంగా లేదని డిజిపి మహేందర్ రెడ్డి మంగళవారం వివరణ ఇచ్చారు. సైబర్ నేరాలతో పాటు మనుషుల అక్రమ రవాణా కేసులు రాష్ట్రంలో ఎ క్కువగా నమోదైనట్లు ఎన్‌సిఆర్‌బి వెల్లడించిన దానిపై ఆయన వివరిస్తూ ఈ తరహా నేరాలను తెలంగాణ పోలీసు శాఖ అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొని, వాటిని ని వారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుందని తెలిపారు. సైబర్ నేరాల గురించి డిజిపి వివరిస్తూ డిజిటల్ యుగంలో ఈ తర హా నేరాలు అధికంగా వుంటున్నాయని, ఇందుకు ఝూర్కండ్, బిహార్, పశ్చిమ బెంగాల్ సహా ఇంకొన్ని ప్రాంతాలకు చెందిన సైబర్ నేరగాళ్ల కారణమని తెలిపారు. వీరంతా దేశ వ్యాప్తంగా అనేక మందిని లక్ష్య ంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. సైబర్ నేరాల నివారణకు తెలంగాణ పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని, ఇదే సమయ ంలో బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేస్తుండడం వల్ల కేసుల సంఖ్య పెరుగుతుందని ఆయన తెలిపారు. సైబర్ నేరగాళ్లను కట్టడి చేయడంలో పోలీసు ల కృషి వల్ల 26.60 కోట్ల రూపాయలను నేరగాళ్ల పరం కాకుండా ఆపగలిగా మని ఆయన వెల్లడించారు. దేశ వ్యాప్తంగా సైబర్ నేరగాళ్ల పరం కాకుండా 116 కోట్ల రూపాయలను ఆప గలిగితే ఇందులో ఒక్క తెలంగాణలోనే 26.60 కోట్ల రూపాయలుగా వుందని ఆయన వెల్లడించారు. ఇక ఫిర్యాదులను ఎఫ్ఐఆర్‌లుగా మార్చుతున్న ఉదంతం రాష్ట్రంలోనే ఎక్కుంగా 17.52 శాతం వుందని ఇతర రాష్ట్రాలలో ఇంతగా లేదని ఆయన తెలిపారు. ఇది 23 శాతమని ఆయన వెల్లడించారు. సైబర్ నేరా ల నివారణకు పోలీసు శాఖ చేబట్టిన చర్యలకు కేంద్ర హోం శాఖ మొదటి బహుమతిని ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో 80,697 ఫిర్యాదులు అందగా 14, 135 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇది అధికమని ఆయన పేర్కొన్నారు. మనుషుల అక్రమ ర వాణా నివారణ విషయం లోనూ పోలీసు శాఖ సమర్థవంతంగా పనిచేస్తోందని డిజిపి తెలిపారు. రాష్ట్రం లోని 31 జిల్లాలలో మనుషుల అక్రమ రవాణాను నిరోధించే విభాగాలు వున్నాయని, దీ ని కి సంబంధించిన కేసులను మహిళా భద్రత విభాగం అధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారని డిజిపి తెలిపారు. పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రజల ఆమోదం వుందని, ఇందులో భాగంగా ప్రజలకు సత్వర న్యాయం అందించా లనే లక్ష్యంతోనే పోలీసు శాఖ పనిచేస్తోందని ఆయన తెలిపారు.

## పర్యావరణానికి సింగరేణి ప్రాధాన్యత

### సంస్థ జిఎం సూర్యనారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** పర్యావరణ హిత చర్యలకు సింగరేణి కాలరీస్ అత్యంత ప్రాధాన్యతనిస్తోందని సంస్థ జనరల్ మేనేజర్ కె సూర్యనారాయణ అన్నారు. ఇందులో భాగంగా కొన్ని దశాబ్దాలుగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాల్లోనూ సంస్థ కార్మికులకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందచేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో వినాయక చవితి సందర్భంగా మంగళవారం ఆయన ఉద్యోగులు, కార్మికులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణ హిత మైనింగ్ చేపట్టడంతోపాటు, ఏరియాల్లో కోట్లాది మొక్కలు నాటడం, వాటిని వనాలుగా పెంచడం చేస్తోందన్నారు. గనుల్లో ఎఫ్లూయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, కాలనీలకు అనుబంధంగా సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు అనేకం నెలకొల్పిందని వివరించారు. ఓవర్ బర్డెన్ నుండి ఇసుక తయారీ వంటి అనేక ఖర్యవరణ చర్యల కొనసాగింపుగా మట్టి విగ్రహాలను కార్మికులకు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కు.ని ఆపరేషన్ల కేసులో నాలుగుకు చేరిన మృతులు

### ఆపరేషన్ చేసిన వైద్యులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్

### శస్త్రసచికిత్స చేయుంచుకున్న మహిళలకు వైద్య పరీక్షలు



సుష్మ (ఫైల్)



మమత (ఫైల్)



మౌనిక (ఫైల్)



లావణ్య (ఫైల్)

**ఇబ్రహీంపట్నం, మాడ్గుల, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మౌలికసదుపాయాల లేకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో అనేక మంది తల్లిపిల్లలకు తీరని కడుపు కోతను మిగుల్చుతోంది. పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ ఆస్పతిలో మెరుగైన వైద్యసేవలు పొందవచ్చని భావించి ఎంతో ఆశతో ఆస్పత్రులకు చేరుకుంటున్న గర్భిణులు, బాలింతలను మృత్యుపాశాలు వెంటాడుతూన్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రభుత్వాసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషను వికటించిన సంఘటలో నలుగురు మహిళలు మృతి చెందారు. సోమవారం ఇద్దరు మహిళలు మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం మరో ఇద్దరు మహిళలు మృతి చేందారు. దీంతో మృతుల సంఖ్య నలుగురికి చేరింది. మృతులు ఇబ్రహీంపట్నం మున్సిపలిటీ సీతరాంపేట్‌కు చెందిన ఆవుతాపురం లావణ్య(26), మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయితీ రాజీవ్‌తండాకు చెందిన మేరావత్ మౌనిక (23)లు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రులల్లో చికిత్స పోందుతూ మంగళవారం మృతి చెందారు. మృతులకు చిన్న పిల్లలు ఉండడంతో కుటంబ సభ్యులు, గ్రామస్తులు శోకసముద్రంలో మునిగారు.. కాగ ఈ నేల 25న ఇబ్రహీంపట్నం ప్రభుత్వ అసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చెయించుకున్న 30మంది మహిళలకు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ అసుపత్రిలో వైద్య పరిక్షలు నిర్వహించారు. వారిని హైదబాద లోని అపోలో అసుపత్రికి పదమూడు మందిని, నిమ్స్ ఆసుపత్రికి పన్నెండు మందిని, ఇబ్రహీంపట్నం ప్రభుత్వ అసుపత్రికి నలు గురిని తరలించి వైద్యం అందిస్తున్నారు. కాగ ఒకరు నల్లగొండ జిల్లాలో ఉండటంతో వారిని అక్కడే ఉన్న జిల్లాకి తరలించి వైద్య పరిక్షలు నిర్వహించి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం వీరి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యాధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు వైద్యాధికారులు సస్పెండ్ అయినట్లు సమాచారం. మంగళవవారం వైద్య విదాన్ కమీషనర్ అశోక్ కుమార్, రంగారెడ్డి డిఎం ఆండ్ హెచ్ఓ స్వరాజ్య లక్ష్మి, జిల్లాలోని అన్ని డివిజన్‌ల డిప్యూటి డిఎం ఆండ్ హెచ్ఒలు సందర్శించారు. ఈ ఘటనపై హెచ్ఆర్‌సి కూడ సీరియస్‌గా ఉందని సమాచారం.

**మౌనిక కుటుంబానికి అండగా ఉంటాం: భట్టు కిషన్‌రెడ్డి**

మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి గ్రామపంచాయితీ పరిదిలోని రాజీవ్‌నగర్ తాండకు చెందిన మేరవత్ మౌనిక కుటుంబనికి అండగా నిసస్తామని ఆమన్‌గల్లు మార్కెట్ కమిటి మాజీ చెర్మెన్, కొల్కులపల్లి ఎంపీటీసీ సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి భరోసనిచ్చారు.

**బాధిత కుటుంబాలను పూర్తిస్థాయిలో ఆదుకోవాలి**

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చిలుక మధుసూదన్‌రెడ్డి**

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటన చాల దురదృష్టకరమని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి బాధిత కులుంబాలను పూర్తి స్థాయిలో ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిలుక మదుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## జిఓ నం. 246 రద్దు చేయకుంటే దీక్ష చేస్తా

### ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కృష్ణా జలాల కేటాయింపుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జిఓ.నెంబరు.246 వ్యతిరేకిస్తూ భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ట్వీట్ చేశారు. ఎనిమిది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేస్తుందన్నారు. ఈనెల 18న జారీ చేసిన ఈ జిఓ నల్గొండ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాకు దక్కాల్సిన 45 టిఎంసిల నీటిని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేటాయిస్తూ తప్పుడు నిర్ణయం తీసుకుంటూ ద్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ- మహబూబ్‌నగర్ జిల్లాల కొట్లాట పెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రోజుకు 8 నుంచి 11టిఎంసిల మేర కృష్ణా జలాలను తోడుకుపోతున్న సిఎం కెసిఆర్ పట్టించుకోవడం లేదన్నారు. జిఓనెంబరు.246ని రద్దు చేయకపోతే తాను దీక్షకు సిద్ధమవుతానని కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. అందుబాటులో ఉన్న 90 టిఎంసిల నీటిలో 30 టిఎంసిలు ఎస్ఎల్‌బిసికి, 40 టిఎంసిలు పాలమూరు-రంగారెడ్డి, 20 టిఎంసిలు డింది ఎత్తిపోతల పథకానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నీటి కేటాయింపు విషయంలో అవసరమైతే సిఎం కెసిఆర్‌ను కలుస్తానన్నారు.

## ఇంబ్రహీంపట్నం బాధితుల్లో 22 మందికి నిమ్స్‌లో చికిత్స

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం కుటుంబ నియంత్రణ కేసులో మరికొంతమదికి సీనియస్‌గా ఉన్నట్లు తెలుస్తుంది. ఇబ్రహీంపట్నం హాస్పిటల్‌లో టెస్టులు చేసిన అనంతరం మెరుగైన చికిత్స కోసం 22మందిని నిమ్స్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. అందులో ఇద్దరు ఐసియూలో ఉన్నట్లు సమాచారం. అలాగే మరో 7 మందికి జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారు.

## మంత్రి కెటిఆర్‌కు కరోనా పాజిటివ్



**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణ ఐటి శాఖ మంత్రి కె.తారక రామారావు మరోసారి కరోనా బారినపడ్డారు. తనకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు ట్విట్టర్‌లో వెల్లడించారు. కరోనాకు సంబంధించిన కొన్ని లక్షణాలు కనబడటంతో పరీక్షలు చేయించు కున్నానని, కోవిడ్ పాజిటివ్‌గా తేలినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తాను హోం ఐసోలేషన్‌లోనే ఉన్నట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా తనను కలిసిన వారు పరీక్షలు చేయించుకోవాలని, ముందస్తు జాగ్రత్తలు పాటించలన్నారు. మంత్రి కెటిఆర్ ట్విట్టర్‌పై నెటిజన్లు స్పందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ట్వీట్లు పెడుతున్నారు.

## టిఎస్, ఎపిసహా 8 బ్యాంకులపై ఆర్‌బిఐ భారీ జరిమానా

### విశాఖపట్నం బ్యాంక్‌కు రూ.55 లక్షల ఫైన్

### హైదరాబాద్‌లోని దారుస్సలాంకు రూ.10 లక్షల జరిమానా

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని బ్యాం కులతో సహా 8 సహకార బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ కొరఢా ఝుళిపించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం, రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలను పాటించని ఈ 8 బ్యాంకులపై ఏక కాలంలో భారీ జరిమానాను విధించింది. దీనికి సంబంధించి ఒక ప్రకటనలో రిజర్వ్ బ్యాంక్ వీటి వివరాలను వెల్లడించింది. ఈ బ్యాంకులన్నీ నిబంధనలు అమలు చేయడంలో అలసత్వం, రిజర్వ్ బ్యాంక్ సూచనలను పెడ చెవిని పెట్టడం వంటి కార్యకలాపాలకు పాల్పడ్డాయని పేర్కొంది. ఈ జరిమానా విధించిన బ్యాంకుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ కూడా ఉంది. ఈ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంక్ భారీగా 55 లక్షల రూపాయల మేర జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకుంది. బ్యాంక్ ఆదాయ గుర్తింపు, ఆస్తుల వర్గీకరణ, ప్రొవిజనింగ్, హౌసింగ్ స్కీముల ఫైనాన్స్‌కు సంబంధించిన సూచనలను ఉల్లంఘించినట్లు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. అలాగే తెలంగాణలోని హైదరాబాద్ కేంద్రంగా ఉన్న దారుస్సలాం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకునకు 10 లక్షల రూపాయలు, తమిళనాడు తిరుచిరాపల్లికి చెందిన కైలాసపురంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ ఎంప్లాయిస్ కో ఆరేటివ్ బ్యాంక్‌పై 10 లక్షల రూపాయల జరిమానా విధించింది. ఒట్టపాలన్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, పాలక్కాడ్ జిల్లా కేరళ బ్యాంకులకు 5 లక్షల రూపాయల చొప్పున జరిమానా వేసింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్‌కు 10 లక్షల రూపాయలను విధించింది. ఇవి కాకుండా కేంద్రపారా అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ పై లక్ష రూపాయలు, ఉత్తరప్రదేశ్ ప్రతాప్‌గఢ్‌లోని నేషనల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌పై 5 లక్షల రూపాయల చొప్పన జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది.

## కుటుంబనియంత్రణ ఆపరేషన్లు ఫెయిల్ ఘటనపై స్పందించని ముఖ్యమంత్రి

### బిజెపి సీనియర్ నేత విజయశాంతి

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఈనెల 25న కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల ఘటనపై బిజెపి నేత విజయశాంతి స్పందించారు. ఆపరేషన్లు ఫెయిల్ నలుగురు మృతి చెందడం దారుణం అన్నారు. ఈ యేడాది యాదాద్రి భువనగిరి జిల్లా ఆసుపత్రుల్లో ఆపరేషన్ల కోసమని వచ్చిన 20 మంది మహిళలకు మత్తు మందు ఇచ్చి ఆపరేషన్లు చేయకుండానే డాక్టర్లు వెళ్లిపోయారన్నారు. ఈనెల 27న సూర్యాపేటలోని మదర్ అండ్ చైల్డ్ సెంటర్‌లో ఒకే రోజు వంద మందికి ఆపరేషన్లు చేశారన్నారు. ఆపరేషన్ తరువాత అబ్జర్వేషన్‌ల కోసం ఆసుపత్రిలో ఉంచేందుకు బెడ్లు చాలక, వారిని బయట నేల మీద పడుకోబెట్టారన్నారు. ఇలా గంపగుత్తగా ఆపరేషన్లు చేసి ఆ తరువాత జాగ్రత్తగా చూసుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల మహిళలు ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. సిఎం కెసిఆర్ ఈ విషయంపై స్పందించాలన్నారు.




# భారత్ పాక్ జట్లమధ్య
# మరోసారి కీలక మ్యాచ్!

**దుబాయి:** క్రికెట్ అభిమానులకు మరో పండగలాంటి వార్తను ఆసియాకౌన్సిల్ప్రకటించింది. ఆసియాకప్ 2022లోభాగంగా మళ్లీ పాకిస్తాన్జట్టుతో భారత్ తలపడుతోంది. వచ్చే ఆదివారం అంటే సెప్టెంబరు నాలుగున ఈ హై ఓల్టేజి మ్యాచ్జరుగుతుంది. ఎలాంటి అద్భుతాలు లేకుండానే ఈ మ్యాచ్జరుగుతుందని అంచనా. టోర్నీ షెడ్యూలుప్రకారం గ్రూప్ఎలో ఉన్న భారత్, పాకిస్థాన్ హాంకాంగ్ జట్లు ప్రత్యర్థి జట్లతో ఒక్కోమ్యాచ్ ఆడాలి. ఈగ్రూప్లో తొలిరెండుస్థానాల్లో నిలిచే జట్లు సెప్టెంబరు ఐదున సూపర్ఫోర్లో తలపడతాయి. గ్రూప్ఏవిభాగంలో ఉన్న టీమిండియా ఇప్పటికే పాక్ను ఓడించి టేబుల్టాపర్ ఏవన్గా నిలిచింది. గ్రూప్ తదుపరిమ్యాచ్ల్లో 31వ తేదీ టీమిండియా హాంకాంగ్జట్లు, రెండోతేదీన పాకిస్థాన్ హాంకాంగ్ జట్లు తలపడతాయి. పై రెండు మ్యాచ్ల్లో ఏదైనా అద్భుతం జరిగితే తప్ప హాంకాంగ్ గెలిచే అవకాశమే లేదు. ఈలెక్కన గ్రూప్ఎలో తొలిస్థానంలో భారత్ రెండోస్థానాన్ని పాకిస్థాన్ సాధించే ఛాన్స్ ఉందని అంచనా. ఇదే జరిగితే సెప్టెంబరు నాలుగున మరోసారి భారత్ వర్సెస్ పాక్మ్యాచ్ జరగాల్సి ఉంటుంది. అంతా సవ్యంగా జరిగితే సూపర్ ఫోర్దశలోనే కాకుండా టోర్నీ ఫైనల్లో కూడా ఇరుజట్ల తుపాకులు తూటాలు లేని యుద్ధం నిర్వహిస్తాయి. సూపర్ఫోర్కు చేరిన జట్లు తమ గ్రూప్లోని జట్టుతోపాటు ఇతరగ్రూప్లోని గ్రూప్బి తొలిరెండుస్థానాల్లో నిలిచే జట్లతో బివన్, బి2 ఒక్కో మ్యాచ్ ఆడతాయి. ఈ లెక్కన ఒక్కోజట్టు మూడు మ్యాచ్లు ఆడనున్నాయి. ఇక సూపర్ఫోర్ తొలిరెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెప్టెంబరు11న ఫైనల్లో తలపడతాయి. అన్ని జట్ల ప్రస్తుత ఫామ్ను పరిశీలిస్తే సూపర్ఫోర్లో భారత్ పాక్జట్లకే తొలిరెండుస్థానాల్లో నిలిచే ఛాన్స్ ఉందని అంచనా. ఇదేజరిగితే భారత్ పాక్లు ముచ్చటగా మూడోసారి ఫైనల్లో తలపడే అవకాశం ఉంది. వచ్చే రెండు ఆదివారాలు అంటే సెప్టెంబరునాలుగు, సెప్టెంబరు 11 తేదీలు భారత్ పాక్ అభిమానులకు సంబరాలేనని చెప్పాలి., ఈ మూడుమ్యాచ్ల్లోకనుక భారత్ గెలిస్తే ఆటగాల్లకు కొండంత ఆత్మవిశ్వాసం లభిస్తుంది. రోహిత్సేన వ్యూహాలపైనే ఇపుడు అందరి ఫోకస్ ఉంది.

# ఓటమి లక్ష్యంతోనే రెండుజట్లు పోటీపడ్డాయి!

**పాక్వర్సెస్భారత్ మ్యాచ్పై పాక్ మాజీపేసర్ సెటైర్లు**

**ఇస్లామాబాద్:** భారత పాకిస్థాన్ జట్లు ఆసియాకప్ 2022 మొదటిమ్యాచ్లో ఓడిపోవాలనే లక్ష్యంతోనే ఆడినట్లు పాక్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ సెటైర్లు వేసాడు. మొదట బ్యాటింగ్చేసిన పాకిస్థాన్ టీమ్ 19.5 ఓవర్లలో 147 పరుగులకే ఆలౌట్ అయింది. అఈనంతరం లక్ష్యఛేదనకు దిగిన భారత్ జట్టు 19.4 ఓవర్లలో 148/5తో విజయం సాధించింది. చివరివరకూ ఉత్కంఠగా సాగిన ఈమ్యాచ్ అభిమానులకు మజా ఇచ్చింది.

కానీ షోయబ్ అక్తర్ మాత్రం భిన్నంగా స్పందించాడు. పాకిస్థాన్ ఓపెనర్ రిజ్వాన్ 42 బంతుల్లో కేవలం 43పరుగులేచేసాడంటే ఏమనుకోవాలి. పాక్ టీమ్ బ్యాటింగ్చేస్తే పవర్ప్లేలో ఏకంగా 19 డాట్బాల్స్ ఉన్నాయి. ఇఫ్తికర్ని నాలుగోస్థానంలో బ్యాటింగ్కి పంపించి కించపరిచారు. ప్రొఫెషనల్ ఓపెనర్, భారత్పై మంచి రికార్డు ఉన్న ఫకార్జమాన్ని ఓపెనర్గా పంపమని చెప్పాను. కానీ వినలేదు. పవర్హిట్టర్ ఆసిఫ్ ఆలీని వెనక్కినెట్టి స్పిన్ ఆల్రౌండర్ షదాబ్ఖాన్ని బ్యాటింగ్లోముందుకు పంపించారు. ఇదిపాకిస్థాన్ టీమ్ ఓడిపోవడానికి చేసిన తప్పులు ఇక భారత్ జట్టు రిషబ్పంత్ని తప్పించింది. జడేజాని బ్యాటింగ్ ఆర్డర్లో ముందుకు పంపింది.

ఇలా రెండుజట్లు మ్యాచ్లో ఓడిపోవడానికి చాలానే ప్రయత్నించాయి. కాని చివరిలో పాండ్యా తన సిక్స్తోభారత్జట్టును గెలిపించాడని షోయబ్ ఛలోక్తులు విసిరాడు. ఆసియా కప్ 2022లో భారత్ తర్వాతమ్యాచ్ బుధవారం హాంకాంగ్తో తలపడుతోంది.

# బాలికల చదువుకోసం
# 'లెజెండ్స్'మ్యాచ్ రాబడులు!

**న్యూఢిల్లీ:** బాలికల చదువుకోసం లెజెండ్స్ లీగ్క్రికెట్ దిగ్గజ కెప్టెన్ కపిల్దేవ్కు చెందిన స్వచ్ఛంద సంస్థ ఖుషిఫౌండేషన్ చేతులుకలిపాయి. లెజెండ్స్ లీగ్ప్రారంభానికి ముందు ఈడెన్ గార్డెన్స్ వేదికగా వచ్చేనెల 16న ఇండియా మహారాజాస్, వరల్డ్జెయింట్స్ జట్లమధ్య మ్యాచ్ జరుగుతుంది. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయిన సందర్భంగా బిసిసిఐ ఇండియా మహారాజాస్, వరల్డ్జెయింట్స్ మ్యాచ్లు ఏర్పాటు చేసింది. ఈ మ్యాచ్లతో వచ్చే నిధులను బాలికల చదువు కోసం ఖర్చుచేయాలనినిర్ణయించారు. 2003లో మాజీ కెప్టెన్ కపిల్దేవ్ చేతులమీదుగా ప్రారంభించిన స్వచ్ఛంద సంస్థ ఖుషీఫౌండేషన్ దేశంలోని చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషిచేస్తోంది.

ముఖ్యంగా పేద పిల్లలను స్కూళ్లకు పంపించడంలో ఖుషిఫౌండేషన్ సక్సెస్ అయింది. ఈ 17 ఏళ్లలో సుమారు 15 లక్షల పిల్లల జీవితాలను మార్చింది. పేదరికంతో ఉన్నత చదువులు చదవలేని బాలికలు యువతులకు ఈ ఫౌండేషన్ అండగా నిలుస్తుంది. దేశవ్యాప్తంగా బాలికల విద్యకోసం పాటుపడుతోంది. ఖుషి ఫౌండేషన్కు లెజెండ్స్ లీగ్క్రికెట్ అండగా నిలవడంపై కపిల్ సంతోషం వ్యక్తంచేసాడు. మా ప్రయత్నాలకు దిగ్గజ ఆటగాళ్లు అండగా నిలిచారని వారికి ధన్యవాదాలు తెలిపాడు.

ఇప్పటివరకూ 12 రాష్ట్రాల్లోని 46 వేలమంది పిల్లలకు విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎంతో చేయాల్సింది ఉందని కపిల్ వెల్లడించాడు. కపిల్ లక్ష్యానికి సాయం అందించే అవకాశం రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు లెజెండ్స్ లీగ్ ఫౌండర్ వివేక్ ఖుషాల్నీ తెలిపారు.

ఖుషిలాంటి సంస్థకు ఆర్థికంగా అండగా నిలిచే అవకాశం రావడం, కపిల్దేవ్ వంటి దిగ్గజ ఆటగాళ్లతో కలిసి పనిచేయడం మాకు దక్కిన అరుదైన గౌరవమని వెల్లడించారు.






# మాలోనూ సత్తా ఉంది

**ఈసారి భారత్పై గెలిచి తీరుతాం**

**హాంకాంగ్ కెప్టెన్ నిజాఖత్ఖాన్**

**దుబాయి:** హాంకాంగ్ క్రికెట్జట్టు కెప్టెన్ నిజాఖత్ఖాన్ తాను విరాట్కోహ్లీకి అభిమానినని వెల్లడించాడు. బుధవారం ఇరుజట్లమధ్య మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే. అలాగే విరాట్కోహ్లీ తిరిగి ఫామ్లోకి రావాలని తాను కోరుకుంటున్నట్లు నిజాఖత్ వెల్లడించాడు. అంతర్జాతీయ క్రికెట్లో కోహ్లీ ఫామ్పై చర్చనడుస్తున్న సంగతి తెలిసిందే. గత ఆసియా కప్లో భారత్ వర్సెస్ హాంకాంగ్మధ్య జరిగిన మ్యాచ్ ఎంతో ఉత్కంఠగా సాగిందని, టి20 ఫార్మాట్లో ఏదైనా జరగవచ్చని, తమ జట్టు ఇండియాపై గెలుస్తామనే నమ్మకంతో ఉందని ఖాన్ చెప్పాడు. మేం పోయినసారి 2018 ఆసియా కప్లో భారత్తో తలపడినపుడు కేవలం 20 పరుగుల తేడాతో ఓడిపోయామన్నారు. టి20 గేమ్లో ఏదైనా జరగవచ్చని, ఒక బౌలర్ మంచి స్పెల్ ఇచ్చినా ఒక్క బ్యాటర్ రఫ్ ఆడించినా మ్యాచ్మొత్తంమారిపోతుందన్నాడు. ఆవలివైపు ఎంతపెద్దజట్టు ఉన్నా ఏంచేయలేరని, మేం అసోసియేట్జట్టు అయినా మాలో సత్తా ఉంది. గత మ్యాచ్లో కేవలం 20 పరుగుల తేడాతోనే ఓడిపోయామని ఈసారి అవకాశం ఇవ్వబోమని ధీమా ప్రకటించాడు.

# విరాట్ అన్న బయోపిక్లో నటించాలనుంది



## చిట్-చాట్లో విజయ్ దేవరకొండ

**దుబాయి:** ఆసియాకప్ 2022లో మళ్లీ భారత్ పాకిస్థాన్ జట్లు పోటీ పడిన సంగతి తెలిసిందే. ఈ హై ఓల్టేజి మ్యాచ్కు టాలివుడ్ హీరో విజయ్ దేవరకొండ కూడా వచ్చాడు. లైగర్ చిత్రం ప్రమోషన్స్కు వచ్చిన విజయ్ ఈమ్యాచ్కు హాజరై సందడిచేసాడు. స్టార్స్పోర్ట్స్ ప్రీమ్యాచ్షోలో పాల్గొని హుషారు తెచ్చాడు. ఇర్ఫాన్పఠాన్తో సరదాగా చిట్చాట్చేసాడు. విరాట్కోహ్లీ అంటే తనకు ఎంతో ఇష్టమని ఆతని వైఖరి అంటే పడిచస్తానని తెలిపాడు. రణ్వీర్ నటించిన కపిల్ బయోపక్83 మూవీలో కృష్ణమాచారి పాత్రకోసం తనను అడిగారని తనకు వీలుకాలేదని అన్నారు. విరాట్ అన్న బయోపిక్ చేయాలని ఉందన్నాడు. అయితే విజయ్ తన మనసులోని మాటను బైటపెట్టడం సోషల్మీడియా వేదికగా తీవ్ర చర్చకు దారితీసింది. అభిమానులు విజయ్ సరైనవాడని సంతోషం వ్యక్తంచేస్తే బాలివుడ్, కోహ్లీ ఫాన్స్ మాత్రం భిన్నంగా స్పందించారు. కోహ్లీ బయోపిక్లో నటించే సీన్ విజయ్కు లేదని వ్యాఖ్యలు పోస్టుచేసారు.

కోహ్లీ బయోపిక్లో అతనే నటిస్తాడని, ఆతని సతీమణి మంచి నటితోపాటు పెద్దప్రొడ్యూసర్ అనేసంగతి మర్చిపోవద్దంటూచురకలువేసారు. విజయ్కంటే కోహ్లీయే మంచి నటుడని, నటనలో ఆతనికే అనుభవం ఎక్కువని కొందరు వెల్లడించారు. లైగర్ పరాజయం నుంచితేరుకోవాలని కొందరు ఉచిత సలహాలిచ్చారు.

# ఏడ్చుకుంటూ గ్రౌండ్ వీడిన పాక్ యువపేసర్



**దుబాయ్:** భారత్పాకిస్థాన్ మధ్యజరిగిన దుబాయ్మ్యాచ్లో పాక్ పేసర్లు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. పేసర్లు నసీమ్షా, హ్యారిస్రవూఫ్లు ఎంతో బాధను నొక్కిపట్టి గేమ్లో తమ ప్రతిభను చూపించారు. యువపేసర్ నసీమ్షా చివరి ఓవర్లో విపరీతమైన నొప్పిని భరించాడు. 19 ఏళ్ల రైట్ ఆర్మ్పేసర్ తన తొలి ఓవర్లోనే భారత వైస్కెప్టెన్ రాహుల్ను గోల్డెన్డక్గా ఔట్చేసాడు. ఎస్కెయాదవ్వికెట్తీసాడు. నాలుగో ఓవర్లో నసీమ్ చాలా ఇబ్బందిపడ్డాడు. జడేజాకు బౌలింగ్ సమయంలో కాలుపట్టేయడంతో రెండుమూడుసార్లు కిందపడిపోయాడు. నాలుగో బంతి అయ్యాక ఆతని వల్లకాకపోవడంతో ఫిజియోలు వచ్చి చికిత్స చేసారు. జడేజాను ఎల్బీ డబ్ల్యుచేసాడు. రివ్యూలో మాత్రం నాటౌట్ అని తేలింది. ఇక బాధను భరించలేని నసీమ్ను ఫిజియోలు గ్రౌండ్నుంచి తీసుకెళ్లారు. గ్రౌండ్ వీడుతూ నసీమ్ గుక్కపట్టి ఏడ్చినట్లు తేలింది. చివరి ఓవర్లో వికెట్ తీయలేకపోయాను. పైగా సిక్స్ ఇచ్చానన్న బాధ ఆతడిని కృంగదీసింది. డ్రెస్సింగ్రూమ్లో సహచర క్రికెటర్లు, కోచ్లు ఆతడిని మెచ్చుకుంటూ గ్రీట్చేసారు. అలాగే తన తొలిటెస్టులో హ్యాట్రిక్తోసహా ఐదు వికెట్లు తీసిన నసీమ్ ఇండియాతో మ్యాచ్లఓ నాలుగు ఓవర్లలో 27 పరుగులుమాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లుతీసాడు. యువపేసర్కు తిమ్మిరితో కండరాలు పట్టేసాయి. సెట్ అవుతాడని చెప్పాడు.

# వరల్డ్ నంబర్ త్రీ బిలియనీర్ అదానీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** రోజుకో సంచలనాన్ని సృష్టిస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త అదానీ మళ్లీ వార్తల్లో నిలిచారు. ఈ సారి మరో రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకు ఆసియాలో ఏ కుబేరుడు సాధించని దానికి ఆయన సాధించారు. ప్రపంచ కుబేరుల జాబితాలో నాలుగో స్థానంలో ఉన్న ఆయన, తాజాగా మరో మెట్టు పైకెక్కి, మూడో స్థానంలో ఉన్న లూయిస్ విట్టన్ సహ వ్యవస్థాపకుడు బెర్నార్డ్ ఆర్నాల్ట్ను వెనక్కి నెట్టారు. ఆసియా నుంచి ఇలాంటి ఘటన సాధించిన తొలి వ్యక్తిగా నిలిచి ప్రపంచ వ్యాప్తంగా చర్యలకు కారణమయ్యారు. బ్లూమ్బెర్గ్ బిలియనీర్స్ తాజా డేటా ప్రకారం ప్రస్తుతం అదానీ సంపద 137 బిలియన్ డాలర్లుగా ఉంది. తొలి రెండు స్థానాల్లో ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్లు కొనసాగుతున్నారు. టెస్లా చీఫ్ ఎలాన్మస్క్ నికర విలువ 251 బిలియన్ డాలర్లుగా ఉండగా, అమెజాన్ వ్యవస్థాపకుడు, సిఇఒ జెఫ్ బెజోస్ సంపద 153 బిలియన్ డాలర్లుగా ఉంది. అయితే తాజాగా అదానీ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ను అధిగమించి రికార్డులను బద్దలుకొట్టారు. ప్రపంచంలోని మొదటి ముగ్గురు సంపన్న వ్యక్తుల జాబితాలో ఒక ఆసియా వ్యక్తి చోటు సంపాదించడం అదే తొలిసారని బ్లూమ్బెర్గ్ వెల్లడించింది. అయితే ఆసియాలోని భారతీయ వ్యాపారవేత్త ముకేష్ అంబానీ, చైనా వ్యాపారవేత్త అలీబాబా గ్రూప్ వ్యవస్థాపకుడు జాక్ మా వంటి వారు కూడా ఈ స్థానానికి చేరుకోలేకపోయారు. దేశంలో అతిపెద్ద పోర్ట్ ఆపరేటర్ అయిన అదానీ గ్రూప్కు గౌతమ్ అదానీ సహవ్యవస్థాపకుడు. ఈ గ్రూప్ దేశంలోనే అతిపెద్ద బొగ్గు వ్యాపారిగా గుర్తింపు పొందింది. మార్చి 31, 2021 వరకు అదానీ ఎంటర్ప్రైజెస్ ద్వారా 5.3 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని నివేదించింది. అయితే గత వారం దేశంలోని ప్రముఖ మీడియా ఎన్డిటివిలో అదానీ సంస్థలు 29శాతం వాటాల కొనుగోలు ఏకపక్షంగా జరిగిందనే దానిపై వివాదం కొనసాగుతోంది. ఈ డీల్ మార్కెట్ రెగ్యులేటర్ సెబి ఆమోదానికి లోబడి ఉంటుందని ఎన్డిటివి తెలిపింది. ప్రస్తుతం ఈ విషయం సెబి వద్దకు చేరుకుంది. ప్రపంచ వ్యాప్తంగా కొందరు వ్యాపారవేత్తలు, కుబేరులు తమ సంపదలో దాతృత్వ కార్యకలాపాలకు ఎక్కువ వెచ్చించడం కూడా అదానీకి కలిసొచ్చినట్లు తెలుస్తోంది. అలాగే ఫిచ్ గ్రూప్ యూనిట్ క్రెడిట్సైట్స్ ఇటీవల అదానీ గ్రూప్ తీవ్ర ఎక్కువ లెవరేజింగ్ వినియోగించుకుంటోందని, ఈ కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోవచ్చని పేర్కొంది.




# నోమురా షేర్లపై బయ్యర్ల జోష్

**ముంబై, ఆగస్టు 30:** సాధారణంగా పెట్టుబడి నిర్ణయం తీసుకోవడానికి అనేక సూచీలను పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని కంపెనీల్లో ప్రముఖులు లేదా ప్రముఖ సంస్థలు ఇన్వెస్ట్ చేయడంతో అవి మల్టీబ్యాగర్ రాబడులను అందిస్తుంటాయి. సింగపూర్ కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ నోమురా ఈ కంపెనీలలో భారీగా వాటాలను కొనుగోలు చేసింది. గత నెలలో నోమురా 12.5 లక్షల షేర్లను కొనుగోలు చేసింది. వీటి విలువ దాదాపు రూ.267.50 కోట్లుగా ఉంది. తాజాగా ఎన్ఎస్ఇ అందించిన బల్క్ డీల్ వివరాల ప్రకారం కంపెనీలో నోమురా రూ.253 కోట్ల విలువైన 11 లక్షల షేర్లను కొత్తగా కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. ఈ వివరాలు బహిర్గతం కావడంతో షేర్ విలువ అమాంతం 18శాతం మేర పెరిగింది. దీంతో స్టాక్ తన జీవితకాల గరిష్టాలకుచేరుకుంది. దాదాపు రూ.33 పెరిగి రూ.261.20 వద్ద ట్రేడయింది. యేడాది గరిష్ట ధర రూ.269.70 వద్ద ఉండగా, షేర్ యేడాది కనిష్ట ధర రూ.89.73గా ఉంది.

మంగళవారం ఇంట్రాడేలో స్టాక్ ఏకంగా 18శాతం పెరిగింది. ఒక్కరోజులోనే మల్టీబ్యాగర్ స్టాక్ తన ఇన్వెస్టర్లకు ఊహించని లాభాలను అందించింది. కంపెనీ టెక్నాలజీ ఆధారిత వీసా ప్రాసెసింగ్ సేవలను అందిస్తుంది. ఢిల్లీ కేంద్రంగా కంపెనీ తన వ్యాపారాలను నిర్వహిస్తోంది. కంపెనీ ప్రభుత్వాల కోసం వీసా, పాస్పోర్ట్, కాన్సులర్, ధృవీకరణ, పౌర సేవలను నిర్వహిస్తుంది. ప్రస్తుతం కంపెనీ ఆసియా, ఆఫ్రికా, యూరప్, దక్షిణ అమెరికా, ఉత్తర అమెరికా, మధ్యప్రాచ్యంలో దౌత్య కార్యలాపాలను నిర్వహిస్తోంది. కంపెనీ రాష్ట్ర, ప్రాంతీయ ప్రభుత్వాలకు కూడా పౌర సేవలను అందిస్తోంది.




# సెన్సెక్స్, నిఫ్టీలకు భారీ లాభాలు

**ముంబై, ఆగస్టు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిసాయి. ట్రేడింగ్ ప్రారంభంలో సాధారణ లాభాలతో మొదలైన సూచీలు, సమయం గడచినా కొద్దీ కొత్త గరిష్టాలకు చేరాయి. రోజంతా ఉత్సాహంగా ట్రేడింగ్ కొనసాగింది. దీంతో బిఎస్ఇలోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ మంగళవారం 5.65 లక్షల కోట్లు పెరిగి రూ.280.21 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ చివరి 1,564.45 పాయింట్లు పెరిగి 59,537.07 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 446.40 పాయింట్లు పెరిగి 17,759.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.42వద్ద నిలిచింది. మంగళవారం దాదాపు అన్ని రంగాల షేర్లు పుంజుకున్నాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఆర్థిక రంగంలో కొనుగోళ్ల వెల్లువెత్తాయి. హెచ్డిఎఫ్సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హెచ్డిఎఫ్సి, ఎస్బిఐ వంటి షేర్లు ఒక్కోటి మూడు శాతానికిపైగా లాభపడ్డాయి. వడ్డీరేట్ల పెంపు కొనసాగుతుందన్న ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ప్రకటన అమెరికా మార్కెట్లను సోమవారం కొంత కలవర పెటింది. దీంతో కనిష్టాల వద్ద కొనుగోళ్ల నేపథ్యంలో అమెరికా ఫ్యూచర్స్ మంగళవారం పాజిటివ్గా ట్రేడవుతున్నాయి.మరిన్ని రెట్ల పెంపు వల్ల ఆర్థిక మంద గమనానికి దారితీసే అవకాశం ఉందన్న వాదన వినిపిస్తోంది. ఫలితంగా చమురుకు గిరాకీ తగ్గొచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు ఇటీవలి గరిష్టాలనుంచి దిగొచ్చాయి. మంగళవారం ఉదయం బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 0.5శాతం తగ్గి 104 డాలర్ల వద్ద చలిస్తోంది. బజాజ్ ఫిన్సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, టాటా స్టీల్, హెచ్డిఎఫ్సి, హిందుస్థాన్యూనిలీవర్, హెచ్డిఎఫ్సి బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.



# చైనా అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ మార్కెట్ క్లోజ్

**చైనా, ఆగస్టు 30:** ప్రపంచంలోనే అతిపెద్దదైన చైనాలోని షెంజెన్ ఎలక్ట్రానిక్స్ మార్కెట్ మూతపడింది. ఇది ప్రపంచంలో అతిపెద్ద హోల్ సేల్ మార్కెట్. షెంజెన్ పట్టణంలో కొన్ని రోజులుగా కరోనా వైరస్ కేసులు పెరిగిపోవడంతో చైనా ప్రభుత్వం మార్కెట్ను మూసివేయాలని ఆదేశాలు జారీచేసింది. చైనా ప్రభుత్వం జీరో కోవిడ్ విధానాన్ని అమలు చేస్తుండడం విదితమే. ఇందులో భాగంగా ఒక్క కేసు వచ్చినా ఆయా ప్రాంతాలను పూర్తిగా కట్టడి చేస్తుంది. వచ్చే గురువారం వరకు వ్యాపారాలను మూసి వేయాలంటూ అధికారులు నోటీసులు జారీచేశారు. దీంతో ఈ మార్కెట్ మూతపడింది. అందరూ తమ ఇళ్లల్లోనే ఉండిపోవాలని, రోజువారీగా న్యూక్లియిక్ యాసిడ్ టెస్ట్ చేయించుకోవాలంటూ ఆదేశాలు జారీఅయ్యాయి. టెలికం ఎక్విప్మెంట్లో దిగ్గజ సంస్థ హువావే, చైనాకు చెందిన సెమీకండక్టర్ మ్యాన్ ఫ్యాక్టరింగ్ ఇంటర్నేషనల్ కార్ప్, ఆపిల్ సరఫరాదారు ఫ్యాక్ కాన్ టెక్నాలజీ ఇలా ప్రపంచ దిగ్గజ సంస్థలకు షెంజెన్ ప్రధాన కేంద్రంగా ఉంది.



## వెన్కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్గేట్ | (Farmgate) | 99 |
| డ్రెస్స్డ్ | (Dressed) | 121 |
| విత్ స్కిన్ | (with skin) | 175 |
| స్కిన్లెస్ | (Skinless) | 200 |

# వాణిజ్యం

# ఇకపై అందరికీ ఇపిఎఫ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) వేతన పరిమితి, ఉద్యోగుల సంఖ్య విషయంలో పరిమితులు ఎత్తివేయాలని చూస్తోంది. ప్రస్తుతం నిబంధనల ప్రకారం రూ.15వేలు వేతనం వరకు ఉన్నవారు ఇపిఎఫ్ఒ పరిధిలో చేరడం తప్పనిసరి. అంతకుమించి వేతనం ఉన్నవారు స్వచ్ఛందంగా చేరొచ్చు. ఇకపై వేతనంతో సంబంధం లేకుండా అందరినీ ఇందులో భాగం చేయాలన్నది ప్రతిపాదన. అలాగే ఇపిఎఫ్ఒ కిందకు రావాలంటే కనీసం 20 మంది, అంతకుమించి ఉద్యోగులు ఉన్న సంస్థలకే అనుమతి ఉంది. ఇక మీదట ఈ పరిమితి తొలగించాలనే ప్రతిపాదనను కూడా ఇపిఎఫ్ఒ తీసుకొచ్చింది. భాగస్వాములు, రాష్ట్రాలతో ఈ ప్రతిపాదనను ఇపిఎఫ్ఒ పంచుకుంది. ప్రస్తుతం ఇపిఫ్ఒ కింద 5.5 కోట్ల మంది సభ్యులుగా ఉన్నారు. పరిమితులు ఎత్తివేస్తే ఇపిఎఫ్ఒ పథకాన్ని సంఘటిత రంగంలో పనిచేసే అందరితోపాటు, స్వయం ఉపాధిలో ఉన్న వారికి కూడా ఆఫర్ చేయడానికి అవకాశం లభిస్తుందని ఓ సీనియర్ అధికారి అభిప్రాయపడ్డారు. రూ.15వేలు వరకు వేతనంపై ఉద్యోగి నుంచి 12శాతం, పని చేయించుకునే సంస్థ 12శాతం చందాగా చెల్లించే విధానం ప్రస్తుతం అమల్లో ఉంది. రూ.15వేలకుపైగా వేతనాలు ఉన్నవారు స్వచ్ఛందంగా చేరినా ఇదే పరిమితి మేరకు 12శాతం వాటాలను వసూలు చేస్తున్నారు. మరి ఒకవేళ ఈ పరిమితి ఎత్తివేస్తే అప్పుడు అధిక వేతనం పొందే ఉద్యోగులు మరింత వాటాను జమ చేసుకోవచ్చు. దీనికి సమాంతరంగా పనిచేయించుకునే సంస్థలు చందా జమ చేయక్కర్లేదు. అవి ఇప్పటి మాదిరే రూ.15వేలపై 12 శాతాన్ని జమ చేస్తే చాలన్నది ప్రతిపాదన.




# ప్రైవేటీకరణకు షిప్పింగ్ కార్పొరేషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ఈ ఆర్థిక సంవత్సరం పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా రూ.65వేల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా రంగం సిద్ధం చేసుకుంటోంది. ఇప్పటికే ఎల్ఐసి పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.24,400 కోట్లు ప్రభుత్వం సమకూర్చుకుంది. డిసెంబర్ త్రైమాసికంలో బిఇఎంఎల్లోనూ వాటాలను విక్రయించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. తాజాగా షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్సిఐ) ప్రైవేటీకరణకూ బిడ్లు ఆహ్వానించే యోచనలో ఉన్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఓ ఉన్నతాధికారి తెలిపారు. మార్చి త్రైమాసికంలో ఈ ప్రక్రియ ప్రారంభమవ్వొచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే షిప్పింగ్ కార్పొరేషన్ భూములు, అప్రధాన ఆస్తులను ఎస్సిఐ ల్యాండ్ అండ్ అసెట్స్ లిమిటెడ్కు బదలాయించే ప్రక్రియ తుదిదశలో ఉందని సదరు అధికారి వెల్లడించారు. దీనికి మరో మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందన్నారు. ఈ ప్రక్రియ పూర్తికాగానే ఎస్సిఐ వ్యూహాత్మక విక్రయ ప్రక్రియ ప్రారంభమవుతుందని, అప్పుడు ఆర్థిక బిడ్లు ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. 2022, మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరపు బ్యాలెన్స్ షీట్ ప్రకారం, అప్రధాన ఆస్తుల విలువ 2,392 కోట్ల రూపాయలు. మార్చి 2020లో ఎస్సిఐలో 63.75 శాతం వాటాల విక్రయానికి ప్రభుత్వం ప్రాథమిక బిడ్లను ఆహ్వానించిన విషయం విదితమే.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14